ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం  fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 6 పేజీలు: 14 వెల: 6.50


సంకెళ్లువేసి భారత్‌కు తేవడమా? ప్రియాంక

గాజా వ్యవహారంలో ట్రంప్‌కు నెతన్యాహు మద్దతు 5లో

## నామినేటెడ్ పోస్టులు
# బిసిలకు 34 శాతం

- ప్రజల నమ్మకానికి భంగం రాకుండా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న సిఎం చంద్రబాబు
- కేబినెట్ సమావేశంలో 21 కీలక అంశాలపై చర్చ, ఆమోదం
- బడులు తెరిచేనాటికి డిఎస్సీ పూర్తి, మధ్యాహ్న భోజనం పథకంలో సన్నబియ్యం
- మద్యం దుకాణాల యజమానులకు కమిసన్ పెంపు



**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల నమ్మకానికి ఏ మాత్రం భంగం కలిగించకుండా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం ఇచ్చేందుకు ఏపీ మంత్రి మండలి సమావేశం ఆమోదం తెలిపింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ప్రభుత్వం రూపొందించిన పాలసీకి మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. పారిశ్రామిక వేత్తలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో ఇవాళ భేటీ అయిన ఎపి కేబినెట్ మొత్తం 21 అంశాలకు ఆమోద ముద్ర వేసింది. విద్యుత్ సహా పలు విభాగాల్లో పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇవ్వనుంది. ఎంఎస్ఎంఇ పాలసీలో మార్పులతో పాటు ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్ 2025కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు సమాచారం. అదేవిధంగా పలు కీలక అంశాలపై కేబినెట్ సమావేశంలో ప్రతిపాదనలు వచ్చాయి.

**సిఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపుపై కేబినెట్**లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ల చట్ట సవరణపై చర్చించినట్లు సమాచారం. 2019లో తెచ్చిన చట్టం సవరించి కొత్త చట్టం తెచ్చే అంశంపై చర్చ జరిగింది. టిటిడి పోటులోని కార్మికులను సూపర్‌వైజర్లుగా అప్‌గ్రేడ్ చేసే అంశం, రిజిస్ట్రేషన్ల శాఖలో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రతిపాదనపై చర్చించారని తెలుస్తోంది. తిరుపతి జిల్లాలోని తమ్మినపట్నంతో పాటు కొత్తపట్నం సిబిఐసిలో భూములు కోల్పోయిన వారికి పరిహారం పెంపు అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. వారికి ఎకరాకు రూ.8 లక్షల చొప్పున పరిహారం ఇచ్చే ప్రతిపాదనపై చర్చ జరిగినట్లు సమాచారం. భారత్‌లో తయారైన విదేశీమద్యంపై రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ సవరణపై కూడా చర్చించారని తెలుస్తోంది. మరోవైపు రూ.44,776 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపే అంశంపై చర్చించింది.ఈ ప్రతిపాదనకు ఓకే చెప్పింది. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణ చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్‌లో ఆమోదం లభించింది. గతంలోనే అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి >>2



మంత్రి ఫరూక్



మంత్రి సుభాష్

## ఫస్ట్.. ఫరూక్ లాస్ట్.. సుభాష్

ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

### సిఎం చంద్రబాబు-6, లోకేష్-8, పవన్-10

మంత్రుల పనితీరు మెరుగుపడకపోతే ఊరుకోనన్న ముఖ్యమంత్రి

రెవెన్యూ, పోలీసు శాఖపై ఫిర్యాదులు ఎక్కువవుతున్నాయన్న సిఎం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రులు వారి,వారి పనితీరు మార్చుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు.ఇది వారి పట్ల ప్రజల్లో గట్టినమ్మకాన్ని కలిగిస్తోందన్నారు.ఆరునెలల ప్రభుత్వంలో మంత్రులు పనితీరు పర్వాలేదనిపించినా.ఇంకా మెరుగైన సితిలో ఉండాలన్నారు, కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో వేరుగా భేటీ అయిన ముఖ్యమంత్రి.. పలు కీలక అంశాలను పేర్కొన్నారు. అందరూ గేర్ మార్చాలని.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు సిఎం. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్ పై పెర్ఫార్మెన్స్‌ను సిఎం చదివి వినిపించారు. మొదటి 6 నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదన్న చంద్రబాబు ఇకపై ఎవరినీ ఉపేక్షించనని హెచ్చరించారు. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్‌సిబ్బందిని ఇక శాఖల వారిగా తీసుకోవచ్చని >>2

## రూ. 84,750 కోట్లతో జల్‌జీవన్ మిషన్ పునర్వ్యవస్థీకరణ

**విజయవాడ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** జలజీవన్ మిషన్ గడువు 2028 వరకు పొడిగించిన నేపథ్యంలో రూ.84750 కోట్లతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.కేంద్రం నుంచి అనుమతులు రాగానే టెండర్లు పిలిపి మూడేళ్లలో పనులు పూర్తి చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం బోర్లు ద్వారా నీరు సరఫరా చేసేలా రూపొందించిన ప్రణాళికలకు బదులుగా సమీప జలాశయాలు, నదులనుంచి నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. దీనివల్ల ప్రాజెక్టు వ్యయం రూ.84750 కోట్లకు పెరిగింది. కేంద్రాన్ని ఒప్పించి గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం వ్యయంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం చొప్పున నిధులు సమకూర్చనున్నాయి. వచ్చే 30 ఏళ్లలో గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాల మేరకు ఉమ్మడి 13 జిల్లాల్లో 55 ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేసింది. జలజీవన్ పథకానికి జలాశయాలను అనుసంధానించి 95.54 లక్షల ఇళ్లకు కుళాయిల ద్వారా రక్షిత నీరిందించేలా ప్రణాళికలు రూపొందించింది. వీటికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొంది పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటోంది.

## 'జమిలి' కోసం చూస్తున్న జనం



### ఆ ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీకే అధికారం : జగన్

**విజయవాడ.ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో దారుణమైన పాలన సాగుతుందని, 9 నెలల్లో ప్రజలకు అంతా అర్థమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు వస్తాయని మనకంటే ముందే ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇవే ఎన్నికలు వస్తే కూటమి ఓటమి ఖాయమంటూ.. జగన్ జోస్యం చెప్పారు. చంద్రబాబు చొక్కా పట్టుకొని ప్రజలు ప్రశ్నించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తాను పదేపదే చెప్పానని, ప్రజలు అబద్దాలనే నమ్మి కూటమికి పట్టం కట్టినట్లు జగన్‌తెలిపారు. రాజకీయాల్లో క్యారెక్టర్ ముఖ్యమని, లేనప్పుడు ప్రజలు క్షమించారు. క్యారెక్టర్ లేని వారు పార్టీనుంచి వెళ్ళినా పట్టించుకోనవసం లేదు, మనకు ప్రజాబలం ఉంది,. మనకు దేవుడి దయ, ఆశీస్సులు ఉన్నాయని క్యాడర్ భయపడాల్సిన అవసరం లేదని జగన్ భరోసానిచ్చారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత ముఖ్యమని అన్నారు. ప్రలోభాలకులొంగోలేక భయపడో వ్యక్తిత్వం తగ్గించు >>2

## క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

### రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు

**విజయవాడ, ఫిబ్రవరి6, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ >>2

# డిఎన్‌పి రోడ్డు విస్తరణకు ఆమోదం




### 56 కి.మీ. పనులకు రూ. 103.20 కోట్లు కేటాయించిన కేంద్రం

ఫలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి

నరసన్నపేట, టెక్కలి, పలాస ప్రజలకు ప్రయోజనకరం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** జిల్లాలో మరో కీలక రోడ్డు ప్రాజెక్టు రూపుద్దికుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కృషితో ఉద్దానం-సముద్ర తీర ప్రాంతం-జాతీయ రహదారి మధ్య బలమైన అనుసంధానం ఏర్పడనుంది. జిల్లాలోని కీలకమైన నరసన్నపేట-టెక్కలి-పలాస నియోజకవర్గాల మధ్య విస్తరించి ఉన్న డోలా-పోలాకి-నౌపడ రోడ్డును విస్తరించాలని ఆయన వివిధ సందర్భాల్లో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించిన విషయం తెల్సిందే. దీనిపై స్పందించిన అధికారులు డీఎన్పీ రోడ్డును 16వ నెంబర్ జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా నిధులు మంజూరు చేయడంతో పాటు 67 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులకు రూ.126.20 కోట్లు కేటాయించింది. జాతీయ రోడ్డు నిర్మాణ నిధుల నుంచి వీటిని మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తయిన 24 నెలల్లోగా పనులు పూర్తి చేయాలని నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఈ డిమాండ్ కార్యరూపం దాల్చడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌కు నిదర్శనం:**
జిల్లాలోని డోలా-పోలాకి-నౌపడ రోడ్డు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పందించారు. ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు ఇచ్చిన మరో ప్రధానమైన హామీ నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు. నిర్మాణాలు పూర్తయితే జిల్లాకు మరో మణిహారంగా నిలువనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూలపేట పోర్టు, సమీపంలోనే మరో ఎయిర్‌పోర్టు రానున్న నేపథ్యంలో ఈ రోడ్డు ఎంతో కీలకంగా మారనుందని తెలిపారు.

ఉద్దానం వాసులు, మత్స్యకారులకు రవాణా సదుపాయాలు మెరుగుపడటంతో పాటు వారి ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించి, ఆదాయ మార్గాలను మెరుగుపర్చవచ్చని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వ డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. దీనికి మద్ధతుగా నిలిచిన కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.


# తిరుమల మొదటి ఘాట్‌లో అదుపుతప్పితే.. ప్రమాదమే

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సుడులు తిరిగే మలుపులు....ఒళ్లు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం.....ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగం వెరసి ప్రతిరోజూ తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల ప్రమాదాలు జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను,రక్షణగోడలను ఢీకొని అదుపుతప్పి బోల్తాపడటం,కాల్వల్లోకి ఒరిగిపోవడం ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో తిరుమల-తిరుపతి మధ్య నడిచే ఆర్టీసి విద్యుత్ బస్సు మొదటిఘాట్‌లో 28వ మలుపువద్ద తిరుగుతూ అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని చిన్నపాటి లోయలోకి బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుమందికి స్వల్పగాయాలు కాగా మిగిలిన 23మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన కర్నాటకభక్తులు 13మంది టెంపోట్రావలర్ వ్యాన్‌లో తిరుపతికి దిగుతుండగా మొదటిఘాట్‌లో 6వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొనిఆగిపోయింది. ఈ సంఘటనలో ముందు వరుసలో కూర్చున్న ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు క్షతగాత్రులయ్యారు. సుమారు ఇరవైనిమిషాలు పైగా క్షతగాత్రులు రోడ్డుపైనే నిరీక్షించారు. 108 అంబులెన్స్‌వాహనంలో తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. వాహనాన్ని పక్కకు తీసి తిరుపతికి తరలించడంతో ఘాట్‌లో వాహనాలు ముందుకు కదిలాయి. టెంపోడ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడంతో ఘాట్‌లో అవగాహన లేక మలుపువద్ద వేగనియంత్రణ చేయలేక రైలింగ్‌ను ఢీ కొందని యాత్రికులు తెలిపారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ మొదటిఘాట్‌లో చోటుచేసుకుంటున్నాయి. తిరుమల ఘాట్‌లో ప్రమాదాల నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుం టున్నా, అవగాహన కల్పిస్తున్నా మొదటిఘాట్‌లోనే వాహనాల డ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనేనని పోలీసులు పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన శేషాచలంకొండల్లోని తిరుమలకు రెండు ఘాట్‌రోడ్లు ప్రధాన మార్గాలు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునేది రెండోఘాట్‌రోడ్డు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళేమార్గం మొదటిఘాట్. రెండోఘాట్‌రోడ్డుకంటే మొదటిఘాట్‌లోనే సుడులు తిరిగే భయంకరమైన మలుపులు...లోయలతో కూడుకుంది. తిరుపతికి దిగే ఘాట్ 18కిలోమీటర్లు. 14కిలోమీటర్లు వరకు ప్రమాదకరంగానే ప్రయాణం సాగుతుంది. ఈ నేపథ్యంలో తిరుపతికి దిగే వాహనచోదకులు 20-40 కిలోమీటర్లు వేగంమించి వాహనాలను నడుపరాదు. దిగే సమయం కూడా దాదాపు 40నిమిషాలు పాటు తిరుమల జిఎన్‌సి నుంచి అలిపిరి వరకు చేరుకోవాలి. అయితే చాలావరకు తిరుమలకు వస్తున్న యాత్రికుల వాహనాల డ్రైవర్లు సాధారణరోడ్లపై వాహనాలను నడిపే రీతిలోనే ఘాట్‌లోనూ వేగంగా నడుపుతుండటం కనిపిస్తుంది.




7-2pg2exHMNWJQE.qxd:7-2pg2exHMNWJQE.qxd 1/1/02 8:17 AM Page 1





యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ 79వ సమావేశం అధ్యక్షుడు ఫిలేమన్‌యంగ్ గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన దృశ్యం

# లాస్ట్.. సుభాష్

>> సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు వివరించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఫైల్స్ వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూక్ ఉంటే.. చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారన్నారు. ఇక మంత్రుల వరుస.. కందుల దుర్గేష్ (2), కొండపల్లి శ్రీనివాస్ (3), నాదెండ్ల మనోహర్ (4), డోలా బాల వీరాంజనేయులు (5), సీఎం చంద్రబాబు (6), సత్యకుమార్ (7), లోకేష్ (8), బీసీ జనార్దన్ రెడ్డి (9), పవన్ కల్యాణ్ (10), సవిత (11), కొల్లు రవీంద్ర (12), గొట్టిపాటి రవికుమార్ (13), నారాయణ (14), టీజీ భరత్ (15), ఆనం రాంనారాయణరెడ్డి (16), అచ్చెన్నాయుడు (17), రాంప్రసాద్ రెడ్డి (18), గుమ్మడి సంధ్యారాణి (19), వంగలపూడి అనిత (20), అనగాని సత్యప్రసాద్ (21), నిమ్మల రామానాయుడు (22), కొలుసు పార్థసారధి (23), పయ్యావుల కేశవ్ (24), చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.

తక్కువ ఫైల్స్ ఉండే వాళ్లు కూడా క్లియరెన్స్‌లో వెనకబడి ఉంటే ఎలా? అంటూ వెనుకబడిన మంత్రులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకానికి న్యాణ్యమైన బియ్యం ఇవ్వాలని మంత్రులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి.. వాటిని తగ్గించాల్సి ఉందన్నారు. రెవెన్యూపై ఫిర్యాదులను త్వరలో తగ్గిస్తామని ఈ సందర్భంగా ఆ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు జనుక, మధ్యలో ఫిర్యాదులపై వెంటనే సమీక్షించాలన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై వెంటనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటున్నారు. రెండు, మూడు నెలల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశించారు. శాఖల ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది. మార్చిలో మన బడ్జెట్ వస్తుంది.. ప్రతి శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి అని సూచించారు. సచివాలయాల సిబ్బందిలో ఐదుగురిని ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలి.. వీళ్లకు ఒక ప్రొఫెషనల్ ఉంటారు.. వీళ్లకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్ల జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు.

వాట్స్ అప్ గవర్నెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నాని.. అన్ని పథకాలకు ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామన్నారు.అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

యూఎస్ నుంచి తెలుగు వాళ్ల వెనక్కు పంపుతున్నారు కదా అని మంత్రులు ప్రశ్నించారు. అయితే భయం అక్కర్లేదని.. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని.. అందరికి వీసాలు ఉన్నాయని తెలిపారు. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా ఎవరికి వారు ఏజెన్సీల ద్వారా రిక్రూట్ చేసుకోమని సీఎం చెప్పారు. వైసీపీ అధికారంలోకి రాకముందు ఉన్న విధానాన్నే అనుసరించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## రాధాకిషన్ రావును అరెస్టు చేయొద్దని హైకోర్టు ఆదేశం
### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి6:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్‌రావుకు ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల 12వ తేదీ వరకు రాధాకిషన్‌రావును అరెస్టు చేయవద్దని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తన ఫోన్ ట్యాప్ చేశారన్న చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో రాధాకిషన్‌పై కేసు నమోదు అయ్యింది. దీంతో ఈ కేసును కొట్టివేయాలని రాధాకిషన్ రావు.. గతంలో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాడు. తాజాగా ఈ కేసులో దాఖలైన పిటిషన్ పై విచారించిన కోర్టు.. రాధాకిషన్ రావును అరెస్టు చేయొద్దని చెప్పింది.

# బిసిలకు 34 శాతం

>> సవరణ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు సంబంధించి మంత్రిమండలి ఆమోద ముద్ర పడింది. ఇక ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏప్రిల్ నెల నుంచే ఏపీలో మత్స్యకార భరోసా అమలు చేయాలని ఏపీ మంత్రి వర్గం నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయం చీసుకుంది. మరోవైపు.. అన్నదాత సుఖీభవ పథకం కోసం విధివిధానాలు రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

వచ్చే 3 నెలల పాటు జనంలోకి వెళ్లాలని.. మంత్రులకు సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని హితవు పలికారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యత మొత్తం మంత్రులే తీసుకోవాలని వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల మార్జిన్‌ను భారీగా పెంచుతూ ఎపి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 10.5 శాతం ఉన్న లిక్కర్ షాపుల మార్జిన్‌ను 14 శాతానికి పెంచేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

ఎమ్ఎస్ఎఇ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. బడ్డి ఇండస్ట్రీలిస్టులకు అనేక ప్రోత్సహకాలు ఇచ్చారు. అయితే ఈసారి దాంట్లో స్వల్ప మార్పులు చేస్తూ కేబినెట్ ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. పోలవరం నిర్వాసితులకు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వంలో, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రెండు సార్లు నగదును రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఓ వైపు పోలవరం నిర్మాణం జరుగుతుండగానే.. మరోవైపు పోలవరం నిర్వాసితులకు రిహాబిలిటేషన్ చేసే విధంగా కేబినెట్‌లో చర్చించారు. వచ్చే 3 నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులకు సిఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలక బాధ్యత తీసుకుని ప్రచారం నిర్వహించాలన్నారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు 3 విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. మద్యం దుకాణాల యజమానులకు వచ్చే కమిషన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచారు. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలు వచ్చే 3 నెలల్లో అమల్లోకి తీసుకొస్తున్నట్లు పునరుద్ఘాటించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లను కులాల వారీగా సర్దుబాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.ఎన్ని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలని సిఎం అన్నారు. పాఠశాలల పునప్రారంభంలోనే డిఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు.ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు.. స్వర్ణాంధ్ర విజన్2047లో భాగంగా అమలు చేయనున్న పీ4 విధానాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించారు.దీనిపై కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రంలో సవరించిన రిజిస్ట్రేషన్ విలువలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. అదేవిధంగా 22ఏ, ఫ్రీ హోల్డ్ భూముల అంశంపై మంత్రివర్గానికి స్టేటస్ నోట్‌ను ఆయా జిల్లాల ఇంఛార్జ్ మంత్రులకు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంది.వైఎస్సార్సీపీ హయాంలో మద్యం అక్రమాలపై సిట్ విచారణ, సూపర్ సిక్స్‌లో భాగంగా అమలు చేస్తామని ప్రకటించిన కొన్ని పథకాలపైనా చర్చించి ఓ నిర్ణయం తీసుకుంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నిర్మించే ఇళ్ల టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లు పిలిచే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించి.ఆ దిశలో నిర్ణయం తీసుకుంది..

2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం కేబినేట్‌నుంచి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికి నీరు చెట్టు కింద రూ.330 కోట్ల మేర పెండింగ్ బిల్లులు చెల్లించే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. పోలవరం ప్రాజెక్టులో పరిహారం పునరావాసం కల్పించే అంశపైనా చర్చించి నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణంతోపాటు ఆర్ అండ్ ఆర్ సమాంతరంగా చేపట్టేలా ప్రతిపాదనలను కేబినేట్ ఆమోదించింది. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలిని సూచించారు. ఈ బకాయిల కోసం పలువురు కార్యకర్తలు, నాయకులు మన చుట్టు తిరుగుతున్నారని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు, జిల్లాలకు వెళ్లినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఇకపై నాణ్యమైన పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజర పథకం అమలు చేయాలని మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరుపై కేబినేట్‌లో చర్చించారు.మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో విద్యామంత్రి నారా లోకేష్ వివరించారు. ప్రాంతాల వారిగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకుని వచ్చిన మార్పులను మంత్రి మండలి సమావేశంలో లోకేష్ ప్రస్తావించారు. బడులు తెరిచే నాటికి మెగా డీఎస్సీని పూర్తి చేయాలని మంత్రి మండలిలో నిర్ణయించారు. మద్యం దుకాణాల యజమానులకు కమిషన్ పెంపు చేయాలనని మంత్రి మండలి నిర్ణయించింది.ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు చేసేలా నిర్ణయించింది. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో డాక్యుమెంట్‌ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభించేలా ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు మరింత బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేసారు. మూడు నెలల పాటు ప్రజల్లోనే ఉండాలని నిర్దేశించారు.

ఎపి మంత్రివర్గ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు పైన కీలక చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఆర్దిక పరిస్థితి పైన మంత్రివర్గంలో వివరించారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ విద్యార్థికి అమలయ్యేలా రూ 15 వేల జమదిశగా తల్లికి వందనం పథకం అమలు చేయాలని నిర్ణయంతీసు కున్నారు. అన్నదాత సుఖీభవ గా అమలు చేయనున్న రైతు భరోసా పై మంత్రులకు చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు.



అమెరికానుండి వలసదారులను వెనక్కి పంపినందుకు నిరసనగా కాంగ్రెస్ గురువారం న్యూఢిల్లీలో జరిపిన ప్రదర్శనలో ఖర్గే, రాహుల్, ప్రియాంక తదితరులు

## వేసవిలో విద్యుత్తు కోతలు లేకుండా చర్యలు
### సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ.ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంధనశాఖ అధికారులను ఆదేశించారు. దీనికోసం సాంకేతికత ఆధారంగా కరెంట్ డిమాండ్ అంచనాలను పక్కాగా రూపొందించాలని స్పష్టంచేశారు. వేసవిలో విద్యుత్‌శాఖ సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు. వాతావరణ నివేదిక ఆధారంగా కృత్రిమ మేధను వినియోగించి డిమాండ్ అంచనాలను ఇంధనశాఖ రూపొందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇంకా కచ్చితత్వం కోసం భూమిలో తేమశాతం, భూగర్భ జలాల డేటాను కూడా ఏఐకి అనుసంధానించాలని చెప్పారు. దీనివల్ల వ్యవసాయానికి ఎంత విద్యుత్ అవసరమనే లెక్కలు వస్తాయన్నారు.

విద్యుత్ అంతరాయాలను సాధ్యమైనంత మేరకు తగ్గించాలని సిఎం సూచించారు. ఇందుకోసం ప్రాంతాలవారీగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. తరచూ కరెంట్ అంతరాయం తలెత్తే ప్రాంతాల్లో కారణాలను గుర్తించి పరిష్కరించాలని సూచనలు చేశారు. విద్యుత్ సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్న విధానంలోనే సిబ్బంది పనితీరుపైనా సర్వే చేయాలని వివరించారు. డిస్కంల సరఫరా నష్టాలను ఇంకా తగ్గించాలని చెప్పారు. దీనికోసం సబ్‌స్టేషన్, ఫీడర్ స్థాయిలో మీటర్లు ఏర్పాటుచేసి ఎనర్జీ ఆడిట్ చేయాలని తెలిపారు. వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు చేయొద్దని ఎక్కువ సరఫరా నష్టాలు వచ్చే ఫీడర్ల పరిధిలో అవసరమైతే డ్రోన్ల ద్వారా కారణాలు గుర్తించాలని పేర్కొన్నారు.జెన్‌కో, కోల్ ఇండియా భాగస్వామ్యంతో ఒడిశాలోని తాల్చేరులో థర్మల్ ప్లాంట్ ఏర్పాటుచేసే ప్రతిపాదనను పరిశీలించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, ఇతర ప్రాంతాల్లో ప్లాంట్ ఏర్పాటుచేస్తే బొగ్గు రవాణా వ్యయం భారంగా మారుతుందని చెప్పారు. ఇక మీదట బొగ్గు గనులకు సమీపంలో థర్మల్ కేంద్రాలనే ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే సౌరవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటును పరిశీలించాలని సూచనలు చేశారు. వాటి నుంచి వచ్చే కరెంట్ ను నిల్వ చేసేందుకు పీఎస్పీలు, బ్యాటరీ స్టోరేజి ప్లాంట్లకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం పేర్కొన్నారు. అన్ని జెన్‌కో యూనిట్లు పనిచేసేందుకు వీలుగా బొగ్గు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు గ్రిడ్ పీక్ డిమాండ్ రికార్డు స్థాయిలో 12,260 మెగావాట్లుగా రెండురోజుల కితం నమోదైంది. జనవరిలో 11,807 మెగావాట్లు గరిష్ఠ డిమాండ్‌గా నమోదైంది. జనవరిలో 6343 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదుకావడం ఇదే తొలిసారని ఇంధనశాఖ తెలిపింది. వివిధ పథకాల అమలుపై చేయిస్తున్న సర్వేల్లో సానుకూల స్పందన ఉందని సిఎం చెప్పారు. దావోస్ పర్యటన ఫలితం సానుకూలంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని ఆయన తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదని తెలిపారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

## సిఎస్ విజయానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన డిజిపి

**విజయవాడ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీశ్‌కుమార్ గుప్త బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గుప్త సిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు,తదితరంశాలపై ఇరువురు ఉన్నతాధికారులు చర్చించారు.పోలీసుపరంగా తీసుకుంటున్న పలు అంశాలను డిజిపి హరీశ్‌కుమార్ గుప్తా, సీఎస్ విజయానంద్‌కు వివరించారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

>> పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సిఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ ఛైర్మన్ రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతోపాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి.

# ప్రతీకారం తప్పక తీర్చుకుంటా!
## బంగ్లాలో తమ నివాసాల ధ్వంసంపై షేక్ హాసీనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** చరిత్రను బంగ్లాదేశ్ విధ్వంసకారులు మరువకూడదని, చరిత్రను విస్మరించలేరని, అలాగే చరిత్రను ధ్వంసంచేస్తేప్రతీకారం తీర్చుకుంటుందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హాసీనా హెచ్చరించారు. ఢాకాలో తన తండ్రి షేక్ ముజిబుర్‌రెహమాన్ ఇంటిని ధ్వంసంచేయడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశ రాజ్యాంగం, స్వాతంత్ర్యాన్ని విస్మరించిన దుండగులు నేడు జాతీయ పతాకాన్ని సైతం ధ్వంసంచేస్తారని ఆమె ఆరోపించారు. వేలాదిమంది అమరులైన తర్వాత ఎంతో అతికష్టంపై దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చామని ఈనాటి ప్రభుత్వం చరిత్రను విస్మరిస్తోందని ప్రస్తుత మహ్మద్ యూనస్ కేర్‌టేకర్‌ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఢాకాలోని 32ధన్‌మోండి నివాసంగా చెపుతున్న బంగ్లా జాతిపిత షేక్‌ముజిబుం రెహమాన్ ఇంటిని ఆందోళనకారులు ర్యాలీగా వెళ్లి ధ్వంసంచేసారు. అలాగే భవనంలో పలు భాగాలకు నిప్పుపెట్టారు. అలాగే పలువురు ఆవామీ లీగ్ నాయకుల ఇళ్లు, ఆవామీలీగ్‌కార్యాలయాలను కూడా ధ్వంసంచేసారు. షేక్ ముజిబుర్‌రెహమాన్ విగ్రహాలను కూడా ధ్వంసంచేసారు. హాసీనా భర్త వాజేద్‌మియాన్ నివాసం సుధా సదన్, ఆమె సోదరులు షేక్ హేలాల్‌ఉద్దీన్, షేక్ సలావుద్దీన్ జ్యూయెల్‌ల నివాసాలను కూడా ధ్వంసంచేసారు. ఈ విధ్వంసకాండపై తీవ్రంగా స్పందించిన హాసీనా చరిత్రను ధ్వంసంచేయలేరని, అలాగే అదే చరిత్రకు ప్రతీకారం తీర్చుకోడం కూడా తెలుసని వ్యాఖ్యలుచేసారు. హాసీనా వ్యాఖ్యలపై బంగ్లా విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. ఢాకాలోని తాత్కాలిక భారత్ రాయబారిని పిలిపించి బంగ్లాదేశ్ విదేశాంగ ప్రతినిధి తౌహిద్‌మహ్మద్ హాసీనా వ్యాఖ్యలపట్ల నిరసన, తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.

# 'జమిలి' కోసం చూస్తున్న జనం

>> కుంటే ఎలా అని ప్రశ్నించారు. సాయిరెడ్డి సహా వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందని అన్నారు. వైఎస్సార్సీపీకి ఈ రోజు ఉందంటే అది నాయకుల వల్ల అయితే కాదని జగన్ అన్నారు.

గురువారం ఉదయం 11గంటల ప్రాంతంలో వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని

ఎన్డీఏ కూటమిపైన,తమ పార్టీని వదిలివెళ్ళిన వారిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసారు.ఆయా అంశాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మీడియాకు చూపించారు. బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అన్నరీతిలో సాగుతుంది. ఎన్నికల ముందు, చంద్రబాబుగారి నోట మాట ఏమిటంటే.. బాబు ష్యూరిటీ. భవిష్యత్తు గ్యారెంటీ. కానీ, ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే.. బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అన్నట్లుగా మారిందంటూ ఏద్దేవా చేసారు.చంద్రబాబు సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ అన్నారు. మ్యానిఫెస్టోలో 143 హామీలు ఇచ్చి, ఇంటింటికీ ప్రచారం చేశారు. ఇంకా ఆ హామీలకు గ్యారెంటీ అంటూ బాండ్లు చూపారు. ఇంటింటికీ పంచారు. అమలు చేయలేకపోతే చొక్కా పట్టుకోమన్నారు. నిలదీయమన్నారు.అప్పుడు మీరిచ్చిన బాండ్లు ఏమయ్యాయి? మ్యానిఫెస్టో ఏమైంది? పంచిన పాంప్లెంట్లు ఏమయ్యాయి? ఎవరి చొక్కా పట్టుకోవాలన్నారు.గతంలో ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో అప్పులు చేసారన్నారు.మరోవైపు రాష్ట్ర అప్పులు ఈ 9 నెలల్లోనే రికార్డుల బద్దలు కొట్టాయి. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో అప్పులు చేయలేదు. 9 నెలల కాలంలోనే బడ్జెటరీ అప్పులే రూ.80,827 కోట్లు.

ఇంకా అమరావతి పేరు చెప్పి ఇప్పటికే తెచ్చిన అప్పులు. తేబోతున్న అప్పులు మరో రూ.52 వేల కోట్లు. ఇందులో ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.15 వేల కోట్లు. జర్మనీ కెఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు. హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు. సీఆర్‌డీఏ కమిట్ అయిన అప్పులు మరో రూ.21 వేల కోట్లు.ఇవికాక మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా మరో రూ.8 వేల కోట్లు, ఏపీ ఎండీసీ ద్వారా తేబోతున్న అప్పులు మరో రూ.5 వేల కోట్లు. అన్నీ కలిపితే ఇప్పటికే చేసిన, తెస్తున్న అప్పులు ఏకంగా రూ.1.45 లక్షల కోట్లకు పైగానే. ఇది నిజంగా రికార్డు. ఎవరూ బద్దలు కొట్టలేని రికార్డు. రాష్ట్ర సంపద అమ్మేస్తున్నారన్నారు.

**ఎవరి హయాంలో వాస్తవ అభివృద్ధి?:**

చంద్రబాబు హయాంలో 2014-19 మధ్య దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 4.47 శాతం కాగా.. వైయస్సార్‌సీపీ హయాంలో అది 4.80 శాతం. చంద్రబాబు దిగి పోయే నాటికి, 2018-19లో రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దేశంలో 18వ స్థానంలో ఉంటే.. అదే మేము దిగిపోయే నాటికి తలసరి ఆదాయంలో 15వ స్థానానికి ఎదిగాం.

2019-24 మధ్య మన ప్రభుత్వ హయాంలో దేశంతోనే పోటీ పడ్డాం. మన ప్రభుత్వం ఉన్న హయాంలో దేశ జీడీపీ పురోగతి 9.34 శాతం అయితే, రాష్ట్ర జీడీపీ 10.23 శాతం చొప్పున పెరిగింది.

పారిశ్రామిక రంగం జీవీఏ. అంటే పారిశ్రామిక రంగం ఉత్పత్తుల విలువ మొత్తం చూస్తే.. చంద్రబాబు దిగిపోయే నాటికి మన రాష్ట్రం 11వ స్థానంలో ఉంటే, మా హయాంలో 9వ స్థానానికి ఎదిగామన్నారు.ఇప్పటి పరిస్దితి ఏమీటో ఆలోచించాలన్నారు.చంద్రబాబు తప్పుడు ప్రచారాన్ని ఇక జనం నమ్మే పరిస్దితి లేదన్నారు.

## చైనా డీప్‌సీక్‌పై దక్షిణకొరియా నిషేధం!
### మరికొన్ని దేశాలు ఇదే బాటలో...

**సియోల్, ఫిబ్రవరి 6:** కృత్రిమమేధ రంగంలో తాజా సంచలనం చైనాకు చెందిన దీప్‌సీక్ ఒకవైపు దూసుకుపోతుంటే మరోవైపు ఈసంస్థపై అనుమానాలు కూడా ఎక్కువ వస్తున్నాయి. డీప్‌సీక్ వాడకంపై ఇప్పటికే పలు దేశాలు నిషేధం విదించగా తాజాగా దక్షిణకొరియా సైతం ఆ జాబితాలో చేరింది. ఆ దేశ రక్షణ వాణిజ్య కంప్యూటర్లలో డీప్‌సీక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. డీప్‌సీక్ వినియోగంపై పలుదేశాలనుంచి వస్తున్న ఆందోళనల నేపథ్యంలోనే దాన్ని నిషేధించాలని నిర్ణయించామని ఇంటెలిజెన్స్ అధికారులు వినియోగంలోజాగ్రత్తలు వహించాలని యూజర్లకు చెందిన వ్యక్తిగత సమాచార సేకరణ వ్యవస్థకు సంబంధించిన వివరాలు అస్పష్టంగా ఉన్నాయని రక్షణ వాణిజ్యమంత్రిత్వశాఖలు వెల్లడించాయి. దేశ పర్యావరణ మంత్రిత్వశాఖసైతం ఇదే హెచ్చరికలు జారీచేసింది. అమెరికాలో నిషేధం ఎదుర్కొన్న చైనా ప్రభుత్వరంగ టెలికాం కంపెనీతో డీప్‌సీక్‌కు సంబంధాలున్నాయని నిపుణులు చెపుతున్నారు. కంప్యూటర్ కోడ్ ద్వారా యూజర్లకు చెందిన లాగిన్‌సమాచారాన్ని ఆ టెలికాం సంస్థకు చేరవేస్తోందని చెపుతున్నారు. తొలుత కెనడాకు చెందినఫేరూట్ సెక్యూరిటీసంస్థ దీన్ని గుర్తించి అసోసియేట్‌ప్రెస్ వార్తా సంస్థతో పంచుకుంది. ఈ వివరాలను స్వతంత్ర కంప్యూటర్ నిపుణులు ధృవీకరించారు. అయితే డేటా బదిలీజరిగిందా లేదా అన్నది మాత్రం ఈ సంస్థలు గుర్తించలేదు. ఈ ఆరోపణలపై అటు డీప్‌సీక్‌గాని చైనా మొబైల్‌కానీ స్పందించలేదు. దీనితో డీప్ సీక్ సేవలపై ఆస్ట్రేలియా, ఇటలీ, తైవాన్‌దేశాలు ఇప్పటికే నిషేధంప్రకటించాయి. ప్రభుత్వ కంప్యూటర్లు,డివైజ్‌లలో వాడకంపై ఆస్ట్రేలియా నిషేధం ప్రకటించింది వ్యక్తిగత డివైజ్‌లపై మాత్రం నిషేధంలేదు. డీప్‌సీక్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలని పైరులకు అక్కడి ప్రభుత్వం సూచించింది.

## బేగంపేట విమానాశ్రయంలో ప్రమాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి6:** బేగంపేట విమానాశ్రయంలో ప్రమాదం చోటు చేసుకోవడం కలకలం రేపుతుంది. ఇందుకు సంబందించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ల్యాండ్ అవుతున్న క్రమంలో ఓ ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ అదుపుతప్పి రన్ వే నుంచి పక్కకు ఒరిగి పోయింది. ఎయిర్ క్రాఫ్ట్ ముందు చక్రం వంగిపోవడంతో రన్ వేను చీల్చుకుంటూ కొంత దూరం ముందుకు వెళ్లింది. దీంతో రన్ వే దెబ్బతిన్నది. ఈ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడినట్లు తెలిసింది.కాగా ఈ ఘటన జరిగిన వెంటనే ఎయిర్ పోర్టు సిబ్బంది స్పందించి అవసరమైన చర్యలు చేపట్టారు. పాడైన రన్ వే ను ప్రస్తుతం అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. దీంతో బేగంపేట విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ఆలస్యంగా సాగినట్లు సమాచారం. సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లే ముందు ఈ ప్రమాదం చోటు చేసుకోవడం కలకలం రేపింది.

## జనసేనకు తెలంగాణలో కూడా గాజు గ్లాస్ గుర్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** జనసేన పార్టీకి తెలంగాణ ఎలక్షన్ కమిషన్ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కామన్ సింబల్‌తో పోటీ చేసే వెసులుబాటు కల్పించింది. అయితే జనసేన తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో లేనట్టే కనిపిస్తోంది. ఎన్డీయే కూటమిలో భాగంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ తెలంగాణలో కొన్ని స్థానాల్లో పోటీ చేసింది.

పవన్ కళ్యాణ్ పోటీకి సుముఖంగా లేనప్పటికీ బీజేపీ ఒత్తిడితో ఆఖరి నిమిషంలో 8 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలబెట్టారు. పోటీ చేసిన అన్ని చోట్లా డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారు. అనంతరం పూర్తిగా ఏపీ ఎన్నికలపైనే దృష్టి పెట్టారు. అక్కడ పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఫోకస్ ఏపీ రాజకీయాలపైనే ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ స్థానిక ఎన్నికల్లో జనసేన పోటీ చేయకపోవచ్చునని అంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 7-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.9.26
రోహిణి సా.6.39
వర్జ్యం : రా.12.07-12.41
దు.ఉ.9.03-9.49 2) మ.12.52-1.38
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-5.50
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం :** సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహన సౌఖ్యం. బంధువుల కలయిక.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలు చేపడతారు. రుణాలు తీరుస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి. నూతన పరిచయాలు.

**కన్య :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పట్టుదల పెరుగుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించుకొంటారు. విలువైన వస్తువులు జాగ్రత్త.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. మిత్రుల నుండి వత్తిడులు పెరుగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. పెద్దల సలహాలు స్వీకరిస్తారు. ఇంటా బయట అనుకూలం.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధికమిస్తారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**కుంభం:** మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కొత్త విషయాలు తెలుసుకొంటారు.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖుల కలయిక. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో 5వేల మందికి షేడ్‌నెట్స్

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ ఫిబ్రవరి6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యానసాగును ప్రోత్సహించేందుకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో 5వేల మంది డ్వాక్రా మహిళలకు 50 శాతం రాయితీతో షేడ్‌నెట్స్‌ను అందిస్తామని సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ నేతృత్వంలో రాయితీపై షేడ్‌నెట్స్ అందజేతకు సంబంధించి నాబార్డు కేతీ సంస్థలతో సెర్ప్ అధికారులతో బుధవారం ఒప్పందం చేసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఒక్కో షేడ్ నెట్ వ్యయం రూ.3.22 లక్షలు. అందులో 50 శాతం రాయితీని ఉద్యానశాఖ ద్వారా అందిస్తాం. మిగతా మొత్తాన్ని ఉన్నతి స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రుణం ఇప్పిస్తాం. జాతీయ జీవనోపాధుల కార్యక్రమం కింద కేంద్రంనుంచి భారీగా నిధులు మంజూరుకుగాను రాష్ట్రవాటాఅందించేందుకు ప్రభుత్వం సమ్మతితెలిపింది. ఈ కార్యక్రమం కింద ఇప్పటి వరకు రూ.550 కోట్ల వరకే రాష్ట్రానికి దక్కుతుండగా దాన్ని రూ.1000 కోట్లకు పెంచనున్నాం. వైకాపా ప్రభుత్వంలో ఈ పథకానికి రాష్ట్రవాటా విడుదల చేయలేదు అని పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి 260 మందికి పంపిణీ చేసేందుకు వీలుగా చర్యలు చేపట్టామని, లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయిందని వెల్లడించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రైతుల ఆదాయం పెంచే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

## కోనేరు సత్యనారాయణకు హైకోర్టులో స్వల్ప ఊరట

### న్యాక్ బృందానికి లంచాల కేసు

**విజయవాడ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త ప్రతినిధి:** కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. కోనేరు సత్యనారాయణపై 2 వారాల పాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయానికి ఏ++ గుర్తింపు పొందేందుకు న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన ఆ సంస్థ యాజమాన్యంపైన, తీసుకున్న సభ్యులపైనా సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 14 మందిని నిందితులుగా చేర్చింది. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్, ఇతర ప్రతినిధులతోపాటు న్యాక్ తనిఖీ బృందంలోని మొత్తం 10 మంది సభ్యులను నిందితులుగా పేర్కొంది. 10 మందిని అరెస్టు చేసింది. కేఎల్‌యూ యాజమాన్య ప్రతినిధులతో పాటు దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లూ ఇందులో సంచలనం సృష్టించింది. ఏ++ రేటింగ్ కోసం యూనివర్సిటీ యాజమాన్యం నగదు. బంగారం, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ల రూపంలో న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చింది. దీనిపై సీబీఐకి ఫిర్యాదులు అందడంతో కేసు నమోదు చేసి, వెంటనే రంగంలోకి దిగింది. ఆఘమేఘాలపై దిల్లీ నుంచి వచ్చిన బృందాలు తనిఖీలు చేపట్టాయి. చెన్నై బెంగుళూరు , విజయవాడ, పాలము, సంబల్‌పూర్, బోపాల్ బిలాస్‌పూర్, గౌతమ్ బుద్ధనగర్ , న్యూదిల్లీలోని 20 చోట్ల న్యాక్ బృంద సభ్యుల నివాసాలు కార్యాలయాల్లోనూ సోదాలు చేశాయి. రూ. 37 లక్షల నగదు, 6 ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ 16 ప్రో స్వాధీనం చేసుకున్నాయి.

## గుంతకల్లు రైల్వే డివిజన్ మరోమారు కుదింపు..



గుంతకల్లు రైల్వే డివిజనల్ కార్యాలయం

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మరోమారు కుదింపుకు గురికానుంది. గతంలో 2003ఏప్రిల్ నుంచి అమలులోకి వచ్చిన నూతన రైల్వే విధానంలో నాడు బెజవాడ డివిజన్‌లోని దొనకొండ-నంద్యాల 136.9కి.మీల సెక్షన్‌ను కొత్తగా ఏర్పాటు చేసిన గుంటూరు రైల్వే డివిజన్‌లో విలీనం చేశారు. దీంతో నాడు దొనకొండ-నంద్యాల సెక్షన్‌ను గుంతకల్లు డివిజన్ కోల్పోయింది. అదే సమయంలో ఏర్పడిన నైరుతి రైల్వే జోన్‌లో అప్పటి వరకు గుంతకల్లు డివిజన్‌లో కొనసాగిన గుంతకల్లు-తోరణగల్లు-రంజిత్‌పుర-హొస్పేట 135.72కి.మీల సెక్షన్‌ను విడగొట్టి హొస్పేట్-తోరణగల్లు-రంజిత్ పుర-బళ్లారి 87కి.మీలను హుబ్లీ డివిజన్‌కు బదలాయించారు.

బళ్లారి-గుంతకల్లు మధ్య 48కి.మీలను మాత్రమే గుంతకల్లు డివిజన్‌లో ఉంచారు. దీంతో వాణిజ్యపరంగా కీలకమైన హొస్పేట-తోరణగల్లు-రంజిత్ పుర సెక్షన్‌ను కూడా నాడు గుంతకల్లు కోల్పోయింది. ప్రస్తుతం తాజాగా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి 108కి.మీల సెక్షన్‌ను సైతం గుంతకల్లు డివిజన్ కోల్పోనుంది. కొత్తగా ఏర్పడే రైల్వే జోన్‌లు,డివిజన్‌ల ప్రభావంతో గుంతకల్లు రైల్వే డివిజన్ మొత్తంగా 332.62కి.మీల మేర కోల్పోయినట్లే..

## 23న శ్రీశైలం, 25న శ్రీకాళహస్తిలో సిఎం పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలను అందించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు(ఫైల్ ఫోటో)

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ నెల 23న శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి 25న జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి మహాశివరాత్రి సందర్భంగా పట్టు వస్త్రాలను ప్రభుత్వం తరఫున అందించనున్నారు. ఈ మేరకు దేవాదాయశాఖ ఉత్తం ్వులు జారి చేసింది. ఏర్పాట్లుకు ఆదేశించింది శ్రీకాళహస్తీశ్వరునికి ప్రభుత్వం నుంచి మొట్టమొదటి సారి ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను అందించనున్నారు. ఇప్పటి వరకు ఆలయ చరిత్రలో లేని విధంగా ఈ ఏడాది ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వాయులింగేశ్వరునికి పట్టు వస్త్రాలు అందించనున్నారు. ఈ నెల 1న జరిగిన రెవెన్యూ, దేవాదాయశాఖ మంత్రుల శివరాత్రి ఏర్పాట్ల సమీక్షలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యమంత్రిని పట్టువస్త్రాలు అందించుటకు అభ్యర్థించామని ప్రకటించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అంగీకరించినట్లు సమాచారం. తిరుపతి జిల్లా లోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను జిల్లాకు చెందిన మంత్రి అందించే వారు. లేకుంటే జిల్లా ఇన్‌చార్జి మంత్రి అందించే వారు. అయితే ఈ ఏడాది జిల్లాలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నారు. మంత్రి ఎవ్వరూ లేదు. ఇన్‌చార్జిగా రెవెన్యూశాఖ మంత్రి ఉన్నారు. జిల్లాకు చెందిన చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కూడా అప్పటి శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పట్టు వస్త్రాలను అందించాలని అభ్యర్థించారు. గతంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఐదేళ్ళు కొనసాగినపుడు కూడా అభ్యర్థించారు.కానీ సాధ్యం కాలేదు. ఈ సారి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల తనయుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పట్టుబట్టారు. అంతేకాక జిల్లాకు మంత్రి లేదు కాబట్టి ముఖ్యమంత్రియే అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సారి 'నభూతో అన్నట్లు' ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటు శ్రీకాళహస్తి అటు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ లాంఛనాలతో అందించే పట్టు వస్త్రాలను ముఖ్యమంత్రి అందించుటకు అంగీకరించటంతో ఆ పార్టీ కార్యకర్తల్లోనే కాకుండా నాయకుల్లో కూడా ఉత్సాహం చోటు చేసుకుంది. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి భారీ ఎత్తున ఏర్పాట్లుకు సిద్ధమౌతున్నారు.

## తిరుమల సమాచారం

### వెంకన్న ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం సినీ దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ఏ పులివర్తినాని తది తరులు విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా శ్రీవేంకటే శ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కాపు, మున్నూరు కాపు, బలిజ, తూర్పు కాపు ప్రతినిధుల సమావేశం

### - జె ఎ సి - చందు జనార్దన్, మంగ బాబు

**విజయవాడ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కాపు, మున్నూరు కాపు, తూర్పు కాపు, బలిజ వర్గాల ప్రతినిధుల సమావేశం హైదరాబాద్‌లో ఫిబ్రవరి 22 న జరగనుందని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందు జనార్దన్ ,రంగిశెట్టి మంగబాబు తెలిపారు. కులం ఎదుర్కొంటున్న ప్రధాన మైన సమస్యలపై ఈ ప్రతినిధుల సమావేశంలో చర్చించున్నట్లు ఈ సమావేశంకు చెందిన బ్రోచర్ ఆవిష్కరణ మన పార్లమెంట్ సభ్యుల, నాయకుల చేతుల మీదగా ఢిల్లీలో జరిపినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ , డాక్టర్ కె. లక్ష్మణ్ ఎంపీ, పార్లమెంటరీ కమిటీ సభ్యులు బిజెపి, ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ బీఆర్ ఎస్ గాయత్రి గ్రానైట్స్ అధినేత, మచిలీపట్నం ఎంపి జనసేననేత వల్లభనేని బాలశౌరి, బిజెపి బెంగుళూర్ ఎంపీ పీ సి మోహన్.హోసూరు కాంగ్రెస్ ఎంపీ గోపి నాథ్ కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ టీడీపీ సాన ఎంపీ సతీష్ ,సుమన్ టీవీ ఛైర్మన్ సుమన్, సి హెచ్ విఠల్ మాజీ టి ఎస్ పి ఎస్ సి సభ్యులు, వుసా రఘు సీనియర్ న్యాయవాది మున్నూరు కాపు సంఘం క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ వేదుల వెంకటరమణ త్రిబుల్ ఐటీ మాజీ వీసీ, సుధీర్ ప్రముఖ వ్యాపారస్తులు సంఘ నాయకులు, చందు శ్రీనివాస్ మెగా పొలిటికల్ ఎనలిస్ట్ డాక్టర్ పీ ఎల్ ఎన్ పటేల్ పెన్ సంఘనాయకులు బేతి శ్రీదర్ ప్రముఖ వ్యాపారస్తులు పెన్ సంఘ నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్



ఈవెంట్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న భువనేశ్వరి,తమన్

**విజయవాడ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త ప్రతినిధి:** తలసేమియా బాధితులకు సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ ఈ నెల 15న విజయవాడలో నిర్వహిస్తున్నామని,ఆ ట్రస్టు చైర్మన్ భువనేశ్వరి చంద్రబాబు నాయుడు,ప్రముఖ చలనచిత్ర సంగీత దర్శకుడు తమన్ మీడియాకు వివరించారు. అత్యంత ఆహ్లాదకర వాతావరణలో జరగనున్న సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. తమన్ మాట్లాడుతూ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఈ షోను నేను చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.. నారా భువనేశ్వరి ఈ కార్యక్రమం చేయాలి అని అడిగారు. తలసేమియా బాధితులకు సహాయం కోసం అని చెప్పగానే నేను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పాను. భువనేశ్వరి నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం నా చేతిలో పెట్టారు. ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రం కోసి పగలు రాత్రి పని చేస్తున్నారు. టికెట్‌పై పెట్టే ప్రతి రూపాయి తలసేమియా బాదితులకు వెళ్తుంది. నారా భువనేశ్వరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం అనే సిద్దాంతంతో ఎన్టీఆర్ ట్రస్ట్ నడుస్తుంది. తలసేమియా బాధితుల కోసం ఈ నెల 15న మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసాము. ప్రతి టికెట్‌పై వచ్చే రూపాయి తలసేమియా బాధితులకు అందిస్తాం .బ్లడ్ డొనేట్ చేస్తే చాలా మంది జీవితాలు నిలబడతాయి. తమన్ కూడా ఒక్క నిమిషం ఆలోచించకుండా వెంటనే మ్యూజికల్ నైట్ కి వస్తా అన్నారు. తమన్ ఈ షో ఫ్రీ గా చేస్తా అని గొప్ప హృదయంతో చెప్పారు. ప్రతి ఒక్కరు తెలుగు తల్లికి రుణం తీర్చుకోవాలి సమాజ సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలి. మనం వెళ్ళేటప్పుడు మన వెంట డబ్బు రాదు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే అందరికి గుర్తు ఉంటుంది. ప్రతి ఒక్కరు కొనే టికెట్ సమాజ సేవకే ఉపయోగపడుతుంది. ఈ నిర్ణయం సీఎం చంద్రబాబు పీఏలకుగాని,మరెవ్వరికిగాని వర్తిస్తోందన్నారు.నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమ ఏర్పాట్లుకు సంబంధించిన అంశాలను నారా భువనేశ్వరి,తమన్ పరిశీలించారు.

## ప్రత్యేక హోదా తేవడంలో కేంద్ర మంత్రులు, ఎంపిలు విఫలం!

### - విభజన హామీల సాధన కమిటి నేతలు శ్రీనివాసులు, జెడి లక్ష్మీనారాయణ, సిపిఐ నేతల హెచ్చరికలు




**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఏపీకి ప్రత్యేక హోదా తీసుకుని రావడంలో కేంద్ర మంత్రులు, ఎంపీలు విఫలం అయ్యారని ఏపీ ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడారు. కేంద్రం నిన్న విడుదల చేసిన బడ్జెట్‌లో ఏపీని నయవంచన చేసిందని బాధపడ్డారు. ప్రధాని మోదీ గుజరాత్, ఇతర రాష్ట్రాలకు బడ్జెట్‌లో రూ. వేల కోట్ల నిధులు మంజూరు చేస్తుంటే, ఏపీ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో గ్రామం,జిల్లా హోదాలో పరిగణించి కేవలం రూ.278 కోట్లు రైల్వే బడ్జెట్‌కు కేటాయించడం దారుణమన్నారు. ఇదే తరహాలో ప్రతి బడ్జెట్‌లో జరుగుతుందని, ఇకనైనా కేంద్ర మంత్రులు, ఎంపీలు ఏపీకి ప్రత్యేక హోదా తేవడానికి ప్రయత్నించాలని సూచించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏపీ అభివృద్ధికి నిరంతరం సైనికునిలా పనిచేస్తున్నాడని, అయితే అమరావతికి రూ.17వేల కోట్లు అప్పుల రూపంలో కేటాయించి కూటమి సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. పార్టీలకు అతీతంగా ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేడీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఏపీ, తెలంగాణ విభజన తర్వాత ఇప్పటి వరకు కూడా కేంద్రం విభజన హామీలు ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్ల నీటి మట్టానికి తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. దీని వలన అధిక విద్యుత్ రాబడికి, తాగునీరు,సాగునీటికి ప్రజలు భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని స్పష్టం చేశారు. దీనివలన పోలవరం ప్రాజెక్టు రిజర్వాయర్ ప్రాజెక్టుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర మంత్రులు, ఎంపీలు ఒఅడుగు ముందుకు వేసి ఏపీకి ప్రత్యేక హోదా సాధించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, లేని పక్షంలో భవిష్యత్‌లో ఏపీ అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. అనంతరం సీపీఐ నేతలు మురళీ మాట్లాడుతూ కేంద్రం నిన్న విడుదల చేసిన బడ్జెట్‌లో ఏపీకి విడుదల చేసిన నిధులు జీరో అన్నారు.

## రూ.44లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణ

### - దాతపేరున స్వయంగా వడ్డించే అవకాశం

**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు తిరుమల,తిరుపతిలో కలపి రోజుకు సరాసరి 2.50లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులకు రుచిగా,శుచిగా నాణ్యతతో కూడిన పదార్థాలతో అన్నప్రసాదాలను తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. భక్తుల రద్దీ,అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరగడంతో అవసరమైన మేరకు దాతలైన భక్తుల కోరిక మేరకు అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే. ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. అంతేగాక పుట్టినరోజు, వివాహవార్షికోత్సవం, ఇతరత్రా ప్రాధాన్యత రోజుల్లో దాతలైన భక్తులు తమ పేరున భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం కల్పించారు. ఇందుకు ఒకరోజు పూర్తిగా 44లక్షలు రూపాయలు విరాళం అందించాల్సి ఉంటుంది. ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించిన దాత పేరును మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు వారే స్వయంగా ఒకరోజు ఇక్కడ అన్నప్రసాద వితరణ చేయొచ్చు. తిరుమలకొండకు వచ్చిన భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రధాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ, అన్నం, కూర,సాంబారు,రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసం వసతిసముదాయం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు ,రుయా ఆస్పత్రి, స్విమ్స్, ప్రసూతి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీయూ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

## దేశం అభివృద్ధి చెందాలంటే కొన్ని సామాజిక విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి

### - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ దేశం అయిన అభివృద్ధి చెందాలి అంటే కొన్ని సామాజిక విషయాలు పరిగణలోకి తీసుకోవాలి జయప్రకాష్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్ అన్నారు.దేశీయ వ్యవస్థలో పేదరికం లేని పరిస్థితులు కల్పించాలన్నారు.ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి వివరాలను అందరు పరిశీలించాలన్నారు. అందులో ప్రధానంగా వ్యవసాయం, చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. అందుకు అనుగుణంగానే బడ్జెట్ ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్ కేవలం, మోడీతో సాధ్యం, అందుకు అనుగుణంగా నిర్మలా సీతారమన్ బడ్జెట్ వుంది. దేశంలో వున్న ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి కూడా బడ్జెట్ లో ప్రాముఖ్యత ఉంది. దేశం అభివృద్ధి చెందాలి అంటే దేశం యొక్క తలసరి ఆదాయం పెరగాలి. భారత్ తలసరి ఆదాయం పెరగాలి అంటే 7.6 శాతం పెరిగితే దాన్ని అభివృద్ధి చెందిన దేశంగా పరిగణిస్తారు. దీనితో పాటు మధ్యతరగతి కుటుంబంలో 12 లక్షల ఆదాయం వున్న వారికి ఆదాయ పన్ను సడలింపు చేశారు. ఎంఎస్ఎమ్ఇ లకు 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మంచి చదువులు చదువుకున్న యువతకు ఎంఎస్ఎంఇ రుణాలు పెంచుతూ ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. బడ్జెట్ లో మహిళలకు గతంలో కంటే రుణాలు ఎక్కువ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు.దేశ వ్యాప్తంగా వున్న విద్య సంస్థలకు మన రాష్ట్రానికి బడ్జెట్‌లో ప్రాముఖ్యత కల్పించారు. అమరావతి, పోలవరంకి ప్రత్యేక నిధులు కేటాయించారు. గతంలోనే అమరావతిని స్మార్ట్ సిటీ గా ప్రకటించారు. పోలవరంకి మరొక 5వేల కోట్లు కేటాయించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి పునర్జీవం కల్పించే దిశగా అడుగులు దశల వారికి స్టీల్ ప్లాంట్‌కి నిధులు కేటాయించారు. రైల్వే బడ్జెట్ ఆంధ్రకు ప్రత్యేక కేటాయింపులు చేశారు. విశాఖ పోర్టుకి 730 కోట్లు కేటాయింపు. గత 5 ఏళ్లలో రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో జగన ప్రభుత్వం విఫలం అయ్యింది. కానీ నేడు చంద్రబాబు ఎన్డీఏ నాయకత్వములో రాష్ట్రానికి నిధులు అధికంగా వస్తున్నాయి. ఎన్డీఏ భాగస్వామ్యంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నాయన్నారు.

## సీమ మీదుగా మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ (అలహాబాద్)లో జరుగుతున్న మహాకుంభమేళకు రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-దానాపూర్-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 07117ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14వ తేదీ రాత్రి 11-45గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి,రెండోరోజున రాత్రి 11-55గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07118ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 3-15గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి రెండవరోజు మధ్యాహ్నం 1-55గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రేణిగుంట,కోడూరు, రాజంపేట,కడప,ఎర్రగుంట్ల,తాడిపత్రి,గుత్తి, డోన్, కర్నూలు, గద్వాల, వనపర్తి, మహబూబ్ నగర్,జడ్చర్ల, షాద్‌నగర్, ఉందానగర్, కాచిగూడ, మల్కాజిగిరి,చర్లపల్లి, కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి,సిర్పూర్ కాగల్‌నగర్, బల్హార్షా, చంద్రాపూర్, సేవగ్రామ్,నాగపూర్,ఇటార్సీ, పిపారియా, జాబల్‌పూర్,కత్ని,సత్నా, మాణిక ్పూర్, ప్రయాగరాజ్(అలహాబాద్), మిర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ (మొగల్ సరాయ్),బక్సర్,అరా స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే తిరుపతి నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 07119మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ రాత్రి 11-45గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి రెండవరోజు రాత్రి 11-55గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుండి తిరుపతి వెళ్లే నెంబర్ 07120ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21న మధ్యాహ్నం 3-15గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి రెండవరోజు మధ్యాహ్నం 1-45గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు రేణిగుంట, కోడూరు, రాజంపేట,కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి,గుత్తి, గుంతకల్లు,ఆదోని, మంత్రాలయం , రాయచూరు, క్రిష్ణా,యాద్గిర్, సూలేహళ్ళి, సేడం,తాండూరు, వికారాబాద్, లింగంపల్లి, బేగంపేట, సికింద్రాబాద్,చర్లపల్లి, కాజీపేట, పెద్దపల్లి,రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా, చంద్రాపూర్, సేవ గ్రామ్, నాగపూర్, ఇటార్సీ,పిపారియా, జాబల్ పూర్, కత్ని,సత్నా, మాణిక్‌పూర్, ప్రయాగ రాజ్(అలహాబాద్), మిర్జాపూర్,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ(మొగల్ సరాయ్),బక్సర్, అరా స్టేషన్లలో నిలుస్తాయి.


pnb Housing Finance Limited

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ప్రకటన, ఇ-వేలం బహిరంగ విక్రయం**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం: ప్లాట్ నం.39-3, 2వ అంతస్తు, ఎం.జి. రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010, ఆంధ్రప్రదేశ్

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నది అక్కడ ఏది ఉందో అది అలా" [illegible] 2002 [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేదీ (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడినఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%)(F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/0422/984451 అలమండ వీర సత్యనారాయణ / అలమండ పార్వతి & వెంకటేశ్వర ఆయిల్ & ఫ్లోర్ మిల్, B.O:విజయవాడ | రూ. 35,96,920 & 05.06.2024 | భౌతికం | ఆంధ్రప్రదేశ్-534001, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు, ఏలూరు, ఇ.నం.6-20 దగ్గర, LP నం. 2/2006, వెంకటాపురం, వినాయక నగర్, బ్లాక్ నం.2, RS నం.822, ప్లాట్ నం.70 పార్ట్. | రూ. 33,61,000 | రూ. 3,36,100 | 10.03.2025 | రూ. 10,000 | 18.02.2025 ఉ.10.00 గం.-సా.5.00 గం. | 11.03.2025 మ.02.00 గం.-మ.3.00 గం. | *నిల్ తెలియదు |

*దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొ।।నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. [illegible] 1) [illegible] PNBHFL/PNBHFL [illegible] 2) [illegible] PNBHFL [illegible] 3) [illegible] 2002 [illegible] 9(3) [illegible] 25% [illegible] 9(2) [illegible] 25% [illegible] 75% [illegible] 15 [illegible] 4) [illegible] 122003 [illegible] M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [illegible] www.bankeauction.com [illegible] PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. [illegible] 9703801419/7428193765/9948562888 ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 05.02.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

న-సాలస్ట్

# ఎన్ని పని గంటలు అవసరం?

ఒకప్పటి బానిసత్వాన్ని వదిలించుకుని ఇప్పుడే స్వేచ్ఛాయుత వాతావరణంలో కార్మికులు పనిచేసుకుంటున్నారు. ఎన్నో ఉద్యమాలు,పోరాటాల పర్యవసానంగా కనీసం 8గంటల పనికాలాన్ని సాధించుకున్న కార్మికులు పని గంటల పెంపు చర్చతో కొత్త ఉచ్చులోకి పడే పరిస్థితులున్నాయి. చెప్పాలంటే పని గంటలు పెంపు అనేది సాధారణ కార్మికులకు కాదు. అవన్నీ కేవలం సాఫ్ట్వేర్ ఉద్యోగులకు కదా! అని కొట్టిపారేసే వారున్నారు. నిజానికి మేధివర్గాలుగా చెప్పబడే ఐటీఉద్యోగుల సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలన్న కార్పొరేట్ల ఆలోచనా ధోరణిని ఇక్కడ వ్యతిరేకించే పని లేదు. ఇటీవల కొందరు కార్పొరేట్లు పనిగంటల పెంపు విషయంలో కొత్తకొత్త వాదనలు తెస్తున్నారు. ఆ వ్యాఖ్యలు ఈ విధానాన్ని అవహేళన చేసేలా ఉన్నాయి. ఉద్యోగులను మేధో వర్గాలుగా భావిస్తున్నారా లేక పని యంత్రాలను కుంటున్నారా! అన్న సందేహం తలెత్తుతుంది. కనీసం వారానికోసారి ఇచ్చే వీక్లీ ఆఫ్, సెలవులన్నవి లేకుండా ఇంటిని, ఇల్లాలిని పక్కన పెట్టిపని చేయాలన్న సూత్రీకరణ అంతా గౌరవప్రదంగా లేదు.పనిని దైవంగాను, పని చేసే ప్రదేశాన్ని దేవాలయంగాను భావించే భారతీయులకు ప్రస్తుతం వినిపిస్తున్న ప్రతిపాదనలు ఎందుకోగానీ ఎబ్బెట్టుగా అనిపిస్తున్నాయి. ఇలాంటి ఆలోచనలను ఆదిలోనే తుంచివేయడం అవసరమని కొందరు భావిస్తుండగా, సాఫ్ట్వేర్ ఉద్యోగాలలో జీతాన్ని బట్టి పని గంటలు, పని గంటలను బట్టిజీతాలు ఉంటాయి కనుక అది వారి ష్టం అని ఎంత మాత్రమూ కొట్టిపారేయలేం. పని గంటలను 80నుంచి 90కి పెంచే ఆలోచనఏదీ తమకులేదని, కేంద్ర మంత్రి శోభ కరంద్లాజె స్పష్టం చేసారు. అయినా ఉద్యోగుల్లో గుబులు ఉండనే ఉంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న తరుణంలో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాల్సిన బాధ్యత విపక్షాలపై వుంది. ప్రభుత్వ ఆలోచనలపై ఇంకా స్పష్టత తీసుకురావాల్సి ఉంది.పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో , ఎప్పుడు వదిలిపెట్టాల్సి వస్తుందో తెలియని పరిస్థితి వస్తోంది. ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలను నిర్దేశించేలా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం కల్పిస్తే చాలు. అలా ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు వారంతటవారేమంచిగా విధి నిర్వహణ చేసుకుంటారు.అలాంటిపని చేసే పరిస్థితులు కల్పించడం ముఖ్యం. అంతేతప్ప పని గంటల విషయంలో జరిగే చర్చను పొడిగించేలా కొనసాగించడం అంత మంచిదికాదేమో ఆలోచించాలి. బ్యాంకులు, స్థానిక ప్రభుత్వాలు సైతం తమ సిబ్బందికి పని గంటలు తగ్గించడమో,ఆదివారం తప్పనిసరి సెలవు దినంగానూ,రెండో,నాలుగో శనివారాలు సెలవు ప్రకటించడమో చేస్తున్న వేళ తాజా ప్రతిపాదనలను అంగీకరించడం కష్టమే కావచ్చు. ఇక అసలు విషయానికి వస్తే వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ఎన్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సరికావనే అభిప్రాయాలు మంచి చర్చకే దారితీశాయి. ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోవడాన్ని కూడా ఆయన విమర్శించడం ఐటి ఉద్యోగుల్లో కలకలం రేకెత్తింది. కొన్నాళ్లుగా ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా పనిగంటలు,వర్క్ ఫ్రం హోం విషయంలో నిర్దిష్ట అభిప్రాయాలను వెల్లడిస్తూనే ఉన్నారు. వారానికి 70 గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి వారానికి 90 గంటలు పనిచేసి తీరాలనడం లేదా ఆవిధంగా ప్రతిపాదించడం మళ్లీ ఉద్యోగ లోకాన్ని గందరగోళ పరచడమే! అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నది ఆయన ఆలోచన.దానిని కాదనలేం. కానీ ఈ వ్యాఖ్యలపై కార్మిక లోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు, కార్మిక చట్టాలు ఇవన్నీ పటిష్ఠంగా అమలులో ఉండగా కొత్త కొత్త ఆలోచనలు ఎక్కడికి దారితీస్తాయో చెప్పలేం. వారు ఉద్యోగులు పనియంత్రాలుకాదు కనుక వారిపై ప్రయోగించే ఏ అస్త్రమైనా విఫలయత్నం కాగలదు. అందుకే వారి మీద ఈ రకపు ప్రతిపాదనలు, ప్రస్తావనలు ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు,రియల్ ఎస్టేట్ల వంటి సంస్థలలో వెట్టిచాకిరీ చేస్తున్న విషయం లోకవిదితమే.కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పుపట్టారు.కేంద్రం పనిగంటల విషయమై తన వైఖరిని పార్లమెంట్లోనే స్పష్టం చేయడం అవసరం. అప్పుడు కానీ ఇలాంటి పరిస్థితుల్లో ఈఅంశంపై చర్చ ఆగదు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పని గంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఎక్కువ గంటలు పని చేయాలన్న కార్పొరేట్ కంపెనీల ఆలోచనను ప్రభుత్వాలు వత్తాసు పలికితే కార్మిక సంఘర్షణ,తద్వారా సంక్షోభం ఏర్పడే పరిస్థితి కనుచూపు మేరలోనే ఉందని గ్రహించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. అప్పుడు మానవునికి పని గంటలు లాగే, విశ్రాంతి సమయాలు కూడా అవసరం అన్న విషయం ద్యోతకమౌతుంది .

నీ బాధకు ఏదైనా కారణం కావచ్చు! కాని ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.



బుద్ధుడు

చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే కష్టాల్లోనే సత్యాలు గోచరమవుతాయి.



శంకరాచార్యులు

# ప్రజావాక్కు



### పారదర్శక పాలన అవసరం

కేసుల గురించి మాట్లాడేటప్పుడు రాజకీయ నాయకులు తప్పించుకునే పదం ఏమంటే చట్టం తనపని తాను చేసుకుంటూపోతుందని. నిజంగా అలా జరుగుతోందా అని ప్రశ్నిస్తే ద్వందసమాధానాలు వస్తున్నాయి. ఉదహరణకు ఏనేరం నిరూపించకుండావట్టినే చంద్రబాబు నాయుడు గారిని 53రోజులు కారాగారం పాలు చేసారు. అదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మీద అనేక అవినీతి కేసులున్నా, పదిసంవత్సరాల పైగా బైయిల్ మీద ఉన్నా,వేలమీద కోర్టులలో వాయిదాలుపడుతున్నా కేసుల పరిష్కారానికితీవ్రజాప్యం జరుగుతుండడాన్ని ఏమనాలి? చట్టం దాని పని అది చేసుకుపో తోందనాలా? కోట్లకొలది కేసులు దేశంలోని అన్నికోర్టులలోనూ దశాబ్దాల తరబడి పరిష్కారంకాకుండా పేరుకుపోయిన్నాయంటే ఏమనాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పత్రికల్లో వస్తేనే విచారణలా?

ఇటీవలకాలంలో పలువురు వైకాపా పెద్దలు అధికారంలో ఉండగా అటవీ భూములను, అసైన్డ్ భూములను అక్రమంగా కైంకర్యం చేసిన ఉదంతాలు పూర్తి ఆధారాలతో పత్రికల్లో వస్తున్నాయి.ఆపైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విచారణకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇదే సందర్భంలో కొంత మంది మంత్రులు అసలు పత్రికల్లో వస్తున్నది గోరంతే, వైకాపా పెద్దలు వందల ఎకరాలు దోచుకున్నారు అనిప్రకటించారు.ఎవరినీ వదలం, తిన్నది కక్కిస్తాంఅన్నారు.అటవీ భూములను కైంకర్యంచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి! ఆ మేరకు నివేదికలు ఇచ్చినా నమోదు చేయడం లేదు! చట్టబద్ధ పాలనలో చట్టాలు పని చేయని దుస్థితి నెలకొంది.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మద్దతు ధర కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులు పండించిన కందులు, వేరుశనగ మార్కెట్ యార్డ్లకు తీసుకు రావడం జరిగింది.రైతులుమార్కెట్యార్డులలో మద్దతుధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నారు. కానీ సరైన ధర లేదని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ప్రమాదాలకు కళ్లెం వేయాలి

అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ఇలా ఎన్నో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. సీసీటీవీ కెమెరాలు, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటి ప్రమాదాలకు సంబంధించిన ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో వేదికగా వైరల్ అవుతున్నాయి.అయినా ప్రజలలో మార్పు రావడం లేదు. ఈ మధ్య కాలంలో యువత బైక్లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖవారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమ మోటార్ బైక్లను నడుపుతూ పలు ప్రమాదాలకుకారణమవుతున్నారు. ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను,వాహనాలపైప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలనుకూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండటం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### భారత విద్యార్థులకు భరోసా ఇవ్వాలి

అమెరికా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్ నిర్ణయాలతో భారతవిద్యార్థులు ఉలిక్కి పడుతున్నారు. అక్కడ పార్ట్ టైమ్ జాబ్స్ చేస్తే వేటు వేస్తున్న నిబంధనతో ఉక్కిరిబిక్కిరి అవుతూ వున్నారు. మన దేశం నుండి ప్రతీ ఏటా లక్షల విద్యార్థులు అమెరికావెళ్లి ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు చేసి జీవిస్తారు. భారత్ ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడుతో సన్నిహిత సంబంధాలు ఉన్నందున భారత్ విద్యార్థులకు ఉద్యోగాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసి మన విద్యార్థులకు పూర్తి భరోసా ఇవ్వాలని అందరి కోరిక.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### సర్వే ఫలితాలు నిరాశాజనకం

ఇటీవల రాష్ట్రంలో వివిధ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షచేసే సర్వేజరిగింది. ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి. విద్యార్థులు ఏకాగ్రత, ఉత్సాహంగా పాఠాన్ని, ఇంటి చదువునీ పట్టించక వృధా నష్టంకలిగించే వాటిలో నిమగ్నమవుతున్నారు. ఈ స్థితిలో అవగాహన సేవా భావంతో పిల్లలను ప్రశాంత వాతావరణంలో వారి టెక్స్టుక్లను చదివిస్తున్నారు.ఆ సమయం వారు పర్యవేక్షి స్తున్నారు. ఇది మహత్తరమైన పరిష్కారం. కొందరు సేకరించిన సామాన్య పుస్తకాలను వారికి ఇచ్చి ఇంటి వద్ద చదివి వాటి సారాంశాన్ని అడుగుచున్నారు.

-బొల్లోజు మేఘానాథం విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చట్టసభలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి

*ప్రపంచ దేశాలలో మహిళలు జనాభాలో సగభాగం ఉండి శాస్త్ర సాంకేతిక రంగంలో పురుషులతో సమానంగా పోటీపడుతూ ఉన్నప్పటికీ చట్టసభల్లో సభ్యులుగా 20 నుంచి30శాతం పార్లమెంటుకు ఎన్నిక కాని దుస్థితి దాపురించింది. భారతదేశంలో యువతకు అధికారంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని అభివృద్ధిలో వారిని సంపూర్ణ భాగంగా చేయాలన్న వాదనలు రోజు రోజుకు బలపడుతున్నాయి.ఎలాంటి రాజకీయ అనుభవం లేని లక్షమంది యువకులు క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని అప్పుడు మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుంది.*



నేదునూరి కనకయ్య

బ్రిటిష్ వారి పాలన అంతమైన తర్వాత స్వపరిపాలన కొరకు దేశ పరిస్థితులకనుకూలంగా జాతీయ నాయకులు అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యానికి బదులుగా పార్లమెంటరీ ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థను ఎంపిక చేసుకొని ప్రజాపాలనకు శ్రీకారం చుట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్రమైన చర్చలు జరగాలని ప్రశ్నలు సరైన జవాబులతో కార్య నిర్వహక వర్గాన్నిప్రభుత్వ యంత్రాంగాన్ని చట్టసభలకు జవాబుదారీ తనం చెయ్యాలనే ఉద్దేశంతో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది. రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరాలంటే పార్లమెంట్ రాష్ట్రాల చట్టసభలు(అసెంబ్లీలు) ఎక్కువ కాలం సమావేశం కావాలి. ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చూయించే శ్రద్ధచట్టసభల సమావేశాలు నిర్వహించడంలో చిత్తశుద్ధి కొరవడింది. దేశంలోచట్టసభల సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. దేశంలో నెలకొన్న సమకాలీన రాజకీయ ఆర్థిక పరిస్థితులు రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్నాయి. అధికార పక్షం ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా సమస్యలను పక్కదారి పట్టించే డైవర్షన్ రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నాయి.ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. చట్ట సభలు తరచుగా సమావేశాలు కావాలన్న నిబంధనలు పాటించకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయనితాజాగా అఖిల భారత స్పీకర్ల సదస్సులో లోక్సభాపతి ఓం బిర్లా ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు సమావేశమయ్యేరోజులు తగ్గిపోతున్నాయి. చట్టసభల్లో సభామర్యాదలు తగ్గాయి. వ్యక్తిగత విమర్శల్లో అధికార పక్షం ప్రతిపక్ష సభ్యుల మధ్య పోటీ నెలకొంది. నిర్మాణాత్మక చర్చలు జరగడం లేదు.నిర్మాణాత్మక విమర్శల స్థానంలో పరస్పర ఆరోపణలు వ్యంగ్యాస్త్రాలు రాజకీయ ప్రసంగాలు చోటు చేసుకుంటున్నాయి. సభా సాంప్రదాయాలు ప్రజాస్వామిక విలువలు తగ్గిపోతున్నాయి. అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య స్వాగతించదగిన చర్చలు ఆచరణకు నోచుకోవడం లేదు. జాతీయ ప్రయోజనాల కొరకు అధికార పక్షం ప్రవేశపెట్టిన బిల్లులపై సమగ్రమైన చర్చ జరుగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి. రాజ్యాధికారంలో అందరికి సమాన అవకాశాలు కల్పించే ప్రజాస్వామ్య వ్యవస్థ పురుడు పోసుకుంది. దేశ ప్రజల సంక్షేమానికి ఉజ్వల భవిష్యత్తు కోసం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాం. మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేయడం గమనార్హం. మానవ వనరుల సంక్షేమానికి దోహదపడే చట్టాలను రూపొందించడంలో చట్టసభల్లో ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానాలను అనుసరిస్తున్నాం. వనరుల సేకరణ వనరుల వినియోగం, పెట్టుబడుల సమీకరణ, విదేశీ వాణిజ్యం, ఉత్పత్తి విధానాలు వ్యవసాయ పారిశ్రామిక సేవారంగాల్లో శీఘ్రతర అభివృద్ధికి ప్రణాళికలను అమలు చేస్తున్నాం. పార్లమెంటరీ పాలన వ్యవస్థలో ప్రజలందరికీ సమాన అవకాశాల కల్పన లింగ సమానత్వం ప్రాంతీయ సమానత్వం మైనార్టీ రక్షణ మానవ హక్కుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. యువజన మహిళా సాధికారిత పాలనలో యువతకు భాగస్వామ్యం కల్పించడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమం, పాలనలో జవాబుదారీతనం, సుపరిపాలన పాలనలో పారదర్శకత జవాబుదారీతనానికి పెద్దపీట వేయడం జరిగింది.సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటరీ విధానం ద్వారా ఎంపికైన ప్రభుత్వాలు పార్లమెంటరీ విలువలకు తిలోదకాలివ్వడం.ఎన్నికైన ప్రభుత్వాలు అహంకారం, నియంతృత్వం,అవినీతి, అరాచక ఏకపక్ష పాలనా విధానాలకు పెద్దపీట వేయడం ద్వారా ప్రజాస్వామ్యం ఆశించిన స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం ఎండమావిగానే మారిపోయింది. ప్రజలు ఎదుర్కొనే మౌలిక సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కొరకు



వ్యక్తిగత రాగద్వేషాలకు తిట్లకు చట్టసభలు వేదికలు కావడం శోచనీయం. చట్ట సభలు అప్రజాస్వామిక పద ప్రయోగ శాలలుగా మారిపోయినాయి.ప్రజా ప్రయోజనాలు కాకుండా జనస్వామ్యం స్థానంలో ప్రమాదకర నేత స్వామ్యంగామారే పరిస్థితులు దాపురించే అవకాశం వుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలు తరుచుగా భేటీ కావాలి. రాజ్యాంగ విలువలే గీటురాళ్లుగా ప్రభుత్వాల పనితీరును నిష్పాక్షికంగా సమీక్షించాలి. పాలకుల తప్పులను తూర్పారపడుతూ పౌరసేవల్లో నాణ్యత పెంచడానికి మెరుగైన సూచనలు అందించాలి. అందుకు విరుద్ధంగా సమావేశాలు మొక్కుబడి తంతులవుతున్నాయి. సమకాలీన భారతంలో ఈ ఆదర్శాలు చెల్లని కాసులైనాయి. అఖిలభారత స్పీకర్ల సదస్సులో లోక్సభాపతి ఆవేదనవ్యక్తం చేస్తూ చట్టసభల సమావేశాలు తగ్గిపోతున్నాయి.సభా కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కల్పించే పెడపోకడలు పెరిగిపోతున్నాయి. వీటన్నింటి మూలంగా మన చట్టసభల గౌరవ మర్యాదలు మంట కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీకి నాయకులకు కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సామాన్యుల సాధికారిత నినాదంగానే మిగిలిపోయింది. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే ఒంటెద్దు పోకడలు ఆధిపత్యం అహంభావ ధోరణులు ప్రభుత్వాల్లో నెలకొన్నాయి. ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ సూచించినట్లు ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పన పట్ల చట్టసభల్లో ఆశించిన మేరకు పనిచేయని స్థితిలో వున్నాయి. ఆర్థికశక్తి కేంద్రీకరణ జరిగి ఆర్థిక అసమానతలు ఏర్పడ్డాయి. కార్పొరేట్ ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను కొనసాగించడం వల్ల దేశంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే కేంద్రీకృతమై మిగతా ప్రాంతాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి పోయి దారిద్రం తాండవిస్తోంది. అనేక ప్రాంతాలు వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల్లో వెనుకబడిపోయినాయి. ప్రజలు తీవ్ర ఆర్థిక అసమానతలతో అల్ప జీవన ప్రమాణాలతో కూడు,గూడు గుడ్డ లేని గడ్డు పరిస్థితిలో పేదరికంలోకి వెళ్లే విచిత్ర పరిస్థితులు నెలకొనడం విచారకరం. పార్లమెంట్లో జాతీయ సమస్యల మీద ప్రతిపక్షం అధికారపక్షం సమగ్రంగా చర్చించకపోవడం వల్ల రూపొందించే చట్టాలు అమలులో అనేక సవాళ్లు ఎదురౌతున్నాయి. ఆధునిక సాంకేతిక యుగంలో సంభవించిన మార్పులు పేదలకు అండగా నిలువడంలేదు. ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో ఆశించిన మేరకు పనిచేయడం లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం అధికారంలో ఉన్నపార్టీలను చీల్చడం రాజకీయ చదరంగంలో ప్రజలను పావులుగా వాడుకునే సంస్కృతికి అలవాటుపడిన రాజకీయ పార్టీలకు ఇటీవల దేశంలో జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పిప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటడం స్వాగతించదగిన పరిణామం. అధికార పార్టీ స్వార్థపర రాజకీయాలు మానుకోవాలి. ప్రజల హక్కులకు రక్షణ,భద్రత కరువైంది. ఉపాధి కల్పన ఊసే లేదు. మహిళా సాధికారిత, యువజన సాధికారిక గ్రామీణ అభివృద్ధి చేతివృత్తుల రక్షణ స్వదేశీ పరిశ్రమల స్థాపన, ఖాదీ గ్రామీణ పరిశ్రమల నిర్లక్ష్యం కొనసాగుతూనే వుంది.మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుచేయడానికి పాలన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు మాటలకే పరిమితమైనాయి. మెజారిటీ ప్రజలకు రాజ్యాధికారంలో వాటా లభిస్తే ప్రజాస్వామ్యం పరిపుష్ట మౌతుంది. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు బీసీలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టి వేయబడి రెండవ తరగతి పౌరులుగా పరిగణించబడుతున్నారు.పార్లమెంటరీ ఎన్నికల్లో ఎంపీలుగా చట్టసభల్లో మహిళలు 15 శాతం మించి ఎన్నిక కాని దుస్థితి కనబడుతుంది. చట్టసభల్లో బలహీన వర్గాలకు మహిళలకు సముచిత ప్రాతినిధ్యం లేదు. బలహీన వర్గాల మహిళలసమస్యలపై గొంతుకలు పార్లమెంటులోలేకపోవడం విచారకరం. ప్రపంచజనాభాలో 40ఏళ్ల వయసున్నయువత 40శాతంలోపు యువత ఉన్నప్పటికీ పార్లమెంటరీ వ్యవస్థలో చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం 15శాతం మాత్రమే వుంది. ప్రపంచ దేశాల్లోని 33శాతం పార్లమెంట్లో 30లోపు వయసు వున్న యువతకు ప్రాతినిధ్యం లేదు. ప్రపంచ దేశాలలో మహిళలు జనాభాలో సగభాగంఉండి శాస్త్ర సాంకేతిక రంగంలో పురుషులతో సమానంగా పోటీపడుతూ ఉన్నప్పటికీ చట్టసభల్లో సభ్యులుగా 20 నుంచి30శాతం పార్లమెంటుకు ఎన్నిక కాని దుస్థితి దాపురించింది. భారతదేశంలో యువతకు అధికారంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని అభివృద్ధిలో వారిని సంపూర్ణ భాగంగా చేయాలన్న వాదనలు రోజు రోజుకు బలపడుతున్నాయి.ఎలాంటి రాజకీయ అనుభవం లేని లక్షమంది యువకులు క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని అప్పుడుమాత్రమే వికసిత్ భారత్లక్ష్యం నెరవేరుతుంది అన్నదేశప్రధాని పిలుపు యువతకు మేలుకొలుపు కావాలి. ●

# ప్రజారోగ్య సమస్యలను అధిగమించలేమా?

డా :చిట్యాల రవీందర్

ప్రజారోగ్యం అనేది సమాజంలోని వ్యక్తుల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును పరిరక్షించడం మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక బహుముఖ రంగం. ఇది వ్యాధులను నివారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను నిర్ధారించడం వంటి అనేక అంశాలను కలిగి ఉంటుంది. ప్రజా ఆరోగ్యం అనేక కారణాల వల్ల చాలా ముఖ్యమైనది. టీకాలు, స్క్రీనింగ్ కార్యక్రమాలు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా, ప్రజా ఆరోగ్యం అనేక వ్యాధుల వ్యాప్తిని తీవ్రతను తగ్గించగలదు. వ్యాధులను నివారించడం,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా, ప్రజాఆరోగ్యం ప్రజల జీవిత కాలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. వ్యాధులను నివారించడం ద్వారా, ప్రజా ఆరోగ్యం ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించగలదు. ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను నిర్ధారించడం ద్వారా, ప్రజారోగ్యం సమాజంలో సమానత్వాన్ని ప్రోత్సహించగలదు. ప్రజారోగ్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. కోవిడ్19 వంటి అంటు వ్యాధులు ప్రజా ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణానికి ప్రధాన కారణాలలో ఒకటి. పర్యావరణ కాలుష్యం ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. పేదరికం అసమానత ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ప్రజా ఆరోగ్యసవాళ్లను పరిష్కరించడానికి అనేక పరిష్కారాలు ఉన్నాయి. ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను కలిగి ఉండాలి. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రజల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ప్రజారోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వం, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ప్రజలు కలిసి పనిచేయడం ద్వారానే మనం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. కొవిడ్ 19, వంటి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు సంసిద్ధతను కలిగి ఉండటం చాలా ముఖ్యం.వ్యాధుల వ్యాప్తిని ముందుగా గుర్తించడానికి వేగంగా స్పందించడానికి బలమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం చాలా అవసరం. దీనిలో వ్యాధి కేసులను గుర్తించడం,నివేదించడం విశ్లేషించడం వంటివి ఉంటాయి. వ్యాధులను నిర్ధారించడానికి వాటి వ్యాప్తిని ట్రాక్ చేయడానికి తగినంత పరీక్షా సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడానికి ఆసుపత్రులు ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో తగినంత సామర్థ్యం ఉండాలి. వ్యాధులను నివారించడానికి టీకాలు ఇతర నివారణ చర్యలను అభివృద్ధి చేయాలి. ప్రజలకు వ్యాధుల గురించివాటిని ఎలా నివారించాలనే దాని గురించి అవగాహన కల్పించాలి. ప్రజలకు ఆరోగ్య సంరక్షణ నిపుణులకు సమాచారం అందించడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వివిధ ప్రభుత్వశాఖలు సంస్థలు కలిసి పనిచేయడానికి సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ●

# పిల్లలపై వార్షిక పరీక్షల ప్రభావం

బి. మధుపాళి

మార్చి, ఫిబ్రవరి మాసాలు భారత్లో వార్షిక పరీక్షల సీజన్గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాంకుల వేటలో తమతమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచి ఫలితాలు సాధించాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారుఅవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచిస్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగెటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తిడిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహత్తుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తారస్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకులకన్న కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణయోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తి సామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలు పడడంతోపాటు గతం కన్న తక్కువస్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారి తీస్తాయి. ముఖ్యంగా తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురి కావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరుగుతుంది.పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతులు, జీర్ణ సంబంధ సమస్యలు, గుండె వేగం పెరగడం, శ్వాస మందగించడం, తల నొప్పి, కోపం పెరగడం, అధిక బిపీ, ప్రతికూల ఆలోచనలు వెంటాడడం, భయ దాడి (పానిక్అటాక్) లాంటి అవలక్షణాలు కనుపిస్తాయి. భావోద్వేగ ఆందోళన వల్ల అభద్రతా భావం, తన శక్తి నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదో తెలియని లోపం వెంటాడడం, ప్రతికూల స్వయం భావనలు, అనవ సర ఆలోచనలు వెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొన డం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయట పడతా యి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచల త్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరు లతో అనవసరంగా పోల్చుకోవడం, నిద్ర లేమి సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణంగా కనిపిస్తుంది. రాబోయే



పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. పరీక్షా ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి.సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిపినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి. మనం చదివే చదువుపై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తి పలకాలి. నా శక్తివంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధింగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగుపరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి. దినచర్యను నిర్ణయించుకొని, మధ్య మధ్య పాలు లేదా టీ లాంటివని తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. చదువుతున్న పాఠంలోనిముఖ్య అంశాలను అండర్లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్లు,లెక్కలు, డయాగ్రామ్స్, సూత్రాలు,సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. కఠినమైన అంశాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతి రోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి. అవసరమని భావించినపుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి. చక్కెరలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. పరీక్ష రోజున కనీసం 15 -30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్ననట్స్, గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకోండి. అవసరమనించినప్పుడు కొద్దిపాటి నీరుతాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి.ఒక్క నిమిషం ఆసలస్యం అయినా పరీక్ష హాల్లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్షహాల్లో ఒత్తిడి పెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండునిమిషాలు కళ్లు మూసుకొని,నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలు తీసుకొని వదలడం చేసిన తర్వాతమళ్లీ రాయడం మొదలుపెట్టండి.పరీక్షలో సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. మార్కులను బట్టిఏప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించుకోండి. కనీసం 10-15 నిమిషాల ముందు రాయడం పూర్తి చేసి, ఏం రాసామో, ఎలా రాసామో పేపర్ను తిరగేసి పరిశీలించండి. పరీక్షలే జీవితం కాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోయాలి. ●

# సంకెళ్లు వేసి భారత్‌కు తేవడమా?




## మోడీ, ట్రంప్ మంచి మిత్రులైనా ఇలా ఎందుకు జరిగింది?

## నిరసన ప్రదర్శనలో ధ్వజమెత్తిన ఎంపి ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అమెరికాలో సరైన పత్రాలులేకుండా నివసిస్తున్నారన్న కారణంతో వందమందిని నిర్బంధంగా భారత్‌కు పంపించి వేసిన సంఘటనకు సంబంధించి కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ప్రధానిమోడీకి మధ్య ఉన్న సంబంధాలవల్లనే ఇలా జరిగిందని లేనిపక్షంలో ఇలా ఎందుకు జరిగిందోప్రధానిమోడీ వివరణ ఇవ్వాలని ఆమె డిమాండ్‌చేసారు. పిఎం మోడీ, అద్యక్షుడు ట్రంప్ మంచి స్నేహితులని అనేక సంఘటనలు రుజువుచేసాయని, అలాంటప్పుడు ఈసంఘటన ఎలా జరిగిందని నిర్బంధంగా వారిని భారత్‌కు తీసుకురావడంపైనా ఆమె తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. అవసరమయితే భారత్ తమ వారిని తీసుకురావడానికి సొంత విమానాన్ని పంపించాలే కానీ అమెరికన్ల విమానంలో నిర్బంధించి తీసుకురావడం ఏమిటని ఆమె నిలదీసారు. మనం మన సొంత విమానం వారి కోసం పంపించలేమా అమెరికా సిబ్బంది మన భారతీయులను మనుషులుగా చూసారా బేడీలు వేసి కాళ్లను కట్టివేసి భారత్‌కు తెచ్చారని విదేశాంగమంత్రి, ప్రధానిమోడీలు తక్షణమే వివరణ ఇవ్వాలని ప్రియాంక డిమాండ్‌చేసారు. ఇందుకు సంబంధించి పార్లమెంటులో చర్చించాలంటూ విపక్ష ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు. అమృత్‌సర్ కాంగ్రెస్ ఎంపి గురుజీత్‌సింగ్ ఔజ్లా కూడా ఈ నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఆయన చేతులకు బేడీలు వేసుకుని మరీ ఈ నిరసనలో పాల్గొన్నారు.

మన భారతీయులను తీసుకువచ్చిన విధానం మంచి సాంప్రదాయం కాదని అన్నారు. వారిని ఎంతో హింసించారని అన్నారు. వారి చేతులు కాళ్లకు గొలుసులు వేసారని వారిని దేశానికి అప్పగిస్తున్నట్లు మన ప్రభుత్వానికి తెలిసినా కూడా సకాలంలో ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ఇలా పంపిస్తారని తెలిసినపుడు మన భారత విమానాన్ని ఎందుకు పంపించలేదని మనమే వారిని తెచ్చుకునేవారం కదా అని ఆయన నిలదీసారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్ర యాదవ్ మరికొందరు నాయకులు కూడా ఈ నిరసనలో చేతులకు బేడీలు వేసుకుని మరీ పాల్గొన్నారు. పార్లమెంటుప్రధాన ద్వారం వద్దనే ఈ ప్రదర్శననిర్వహించి భారత పౌరులను అమెరికా ఏవిధంగా వేధింపులకు గురిచేసిందోచూడాలంటూ నినాదాలుచేసారు. వారంతా మానవులని ఖైదీలు కాదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబంధించి వాయిదా తీర్మా నాన్ని కూడా ప్రవేశపెట్టింది. వెంటనే ఈ సంఘటనపైచర్చలుజరగాలని డిమాండ్‌చేసింది. విపక్ష సభ్యుల నిరసనలతో లోక్‌సభను మధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదా వేసారు. మళ్లీప్రారంభం అయినా అదే నిరసన కొనసాగడంతో మరుసటి రోజుకు వాయిదా వేసారు.



## గాజా వ్యవహారంలో ట్రంప్‌కు

# నెతన్యాహు మద్దతు

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 6:**పాలస్తీనీయుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనపై అంతర్జాతీయంగా విమర్శలు తలెత్తాయి. దీనిపై తాజాగా స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. ట్రంప్‌నకు మద్దతు పలికారు. ఆయన చేసిన ప్రతిపాదనలో తప్పేమీ లేదున్నారు.

ఇజ్రాయెల్ భీకర దాడుల కారణంగా గాజా శిథిలాల కుప్పగా మారింది. అయినవారిని కోల్పోయి ఎంతోమంది పౌరులు నిరాశ్రయులుగా మారారు. అయితే... ఈ అంశంపై ఇటీవల ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తాము గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. పాలస్తీనీయులను తరలించి ఆ ప్రాంతాన్ని తాము హస్తగతం చేసుకోవాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. ధ్వంసమైన భవనాలను పునరుద్ధరించి.. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు, ఇళ్లు నిర్మించవచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

అయితే.. గాజాను స్వాధీపం చేసుకోవాలనే ప్రతిపాదనపై అంతర్జాతీయ విమర్శలు గుప్పుమన్నాయి.

దీనిపై నెతన్యాహు మాట్లాడుతు.. 'ట్రంప్ ఆలోచనలో తప్పేమీలేదు. ఒకవేళ గాజా వాసులు ఆ ప్రాంతాన్ని విడిచివెళ్లిపోవాలని నిర్ణయించుకుంటే అలాగే చేయవచ్చు. లేదా అక్కడే ఉండాలని అనుకుంటే ఉండొచ్చు. ఏదేమైనా గాజాను పునర్మించాలి' అని ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.

'హమాస్‌కు వ్యతిరేకంగా పోరాడేందుకు అమెరికా దళాలను గాజాకు పంపడం, ఆ ప్రాంత పునరుద్ధరణకు క సహాయం చేస్తానని చెప్పడాన్ని నేను నమ్మలేకపోయా' అని నెతన్యాహు అన్నారు. ఇదిలా ఉండగా.. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి.



## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఎనిమిది మందిమృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**జైపూర్, ఫిబ్రవరి 7:** రాష్ట్రంలోని దుదురీజియన్‌లో జైపూర్ అజ్మేర్ హైవేపై జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఒక బస్సు అదుపు తప్పి కారును ఢీకొట్టడంతో భారీ సంఖ్యలోప్రాణనష్టం వాటిల్లింది. రాజస్థాన్‌లోని దుదు రీజియన్‌లో జైపూర్ అజ్మేర్ హైవేపై మౌఖంపూరాకు అతిసమీపంలోనే ఈప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ముందు టైరు పేలిపోవడంతో అదికాస్తా అదుపు తప్పిందని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో బస్సును డ్రైవర్ కంట్రోల్ చేయలేకపోయారని అందువల్లనే ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టినట్లు చెప్పారు. కారులో ఉన్న పలువురుప్రాణాలు కోల్పోగా కొందరు తీవ్రగాయాలపాలయ్యారు. గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తుచేపట్టారు.

## బిల్లులపై నిర్ణయానికి యేళ్లతరబడి మౌనమా?

### తమిళనాడు గవర్నర్ వైఖరికి సుప్రీం తీవ్ర అసంతృప్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** తమిళనాడు రాష్ట్రప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై తన నిర్ణయాన్ని ప్రకటించకుండా ఏళ్లతరబడి మౌనం వహిస్తారా అంటూ తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతోప్రశ్నలువేసింది. గవర్నర్ అనుసరిస్తున్న వైఖరి రాజ్యాంగంలోని 200వ అధికరణానికి విరుద్ధంగా ఉన్నాయని తమిళనాడుప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. యూనివర్సిటీలకు ఉపకులపతుల నియామకాల్లో యుజిసి ఛైర్మన్‌ను కూడా చేర్చాలని గవర్నర్‌కోరడం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని హరించడమేనని వాదించింది. ఈ బిల్లుతోపాటే మరికొన్ని కీలక బిల్లులపై తన ఆమోదం తెలపకుండామౌనం వహించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఇలాంటి చర్యలు ప్రజలకు నష్టం కలిగించడమే కాకుండా రాజకీయ కార్యకలాపాలకు అడ్డుకట్టవేసినట్లవుతుందన్నారు. గవర్నర్ ఎంతకాలమైనా బిల్లులపై తన వైఖరి చెప్పకుండా అలా మౌనంగా ఉండవచ్చా అని సుప్రీం బెంచ్‌ప్రశ్నించింది. అంతకుముందు విచారణలో సుప్రీంకోర్టు గవర్నర్ రవికి స్పష్టమైన ఆదేశాలిస్తూ తమిళనాడు ప్రభుత్వంతో చర్చలుజరిపి 24 గంటల్లోనే నిర్ణయానికి రావాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన నిర్ణయానికి ఉన్న ఆధారాలు తెలియజేయాలని గవర్నర్‌ను కోరింది. తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ ఆర్‌ఎన్‌రవిలమధ్య సుదీర్ఘకాలంగా వివాదాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపించిన అనేక బిల్లులను గవర్నర్ తన వద్దనే ఉంచుకున్నారు. రెండోసారి ఆమోదించి పంపించిన బిల్లులను నేరుగా రాష్ట్రపతికి పంపించారు. అవికూడా ఇప్పటికీ క్లియర్‌కాలేదని డిఎంకె ప్రభుత్వం విమర్శిస్తోంది. గవర్నర్ రాజ్యాంగ పరంగా తనకు ఉన్న అధికారాలనుకూడా అతిక్రమిస్తున్నారంటూ డిఎంకెప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. దీనివల్లనే రాష్ట్రప్రభుత్వం, గవర్నర్ మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయని వాదించింది. గవర్నర్ చర్యలు ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు ముప్పుతెచ్చేవిగా ఉన్నాయని ఆరోపిస్తుంటే తాను మాత్రం చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నట్లు చెపుతున్నారు.

## అమెరికాలో వలసదారులకు

# సంకెళ్లు వేసి పంపిస్తున్నారు



### సభలో ప్రకటించిన కేంద్ర మంత్రి!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించండంపై ఈ మేరకు కేంద్ర మంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిసున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా 2019లో 2 వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత అని జైశంకర్ వివరించారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లలో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకు ఇది వర్తిస్తుంది.

ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే మహిళలు, చిన్నారులను నిర్బంధిం చలేదని ఐసిఇ అధికారులు మాకు సమాచారం ఇచ్చారు అని జైశంకర్ పేర్కొన్నారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి.

అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించిందన్నారు. కేంద్ర ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.

## దాడిచేసిన నిందితుడిని గుర్తించిన

# సైఫ్ ఇంటి సిబ్బంది!

**ముంబయి,ఫిబ్రవరి 6:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికేసులో బంగ్లాదేశీ నిందితుడిని ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది ఇద్దరు గుర్తించారు. షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్‌మహ్మద్ రోహిల్లా అమిన్‌ఫకీర్(30) అలియాస్ విజయ్‌దాస్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడు. ముంబయి పోలీసులు నిందితుడితో సైఫ్ ఇంటి మనుషులవద్ద గుర్తింపుపెరేడ్‌నిర్వహించారు. సైఫ్ ఇంట్లో పనిచేస్తున్న ఎలియమ్మ ఫిలిప్(56) ఏళ్ల మహిళ షరీఫుల్‌ను గుర్తించింది. తహసీల్దారు, మరో ఐదుగురు పంచానామాచేసే సిబ్బంది సమక్షంలోజరిగిందని పోలీసులు తెలిపారు. ఫిలిప్ తొట్టతొలిసారిగా నిందితుడిని ఆరోజు చూసిందని, ఆమెపైనా నిందితుడు దాడికి దిగాడని ఆమె చెప్పింది. గతనెలలోనే ముఖగుర్తింపు టెక్నాలజీ సాయంతో నిందితుడేనని ఖరారుచేసారు. సిసిటివిఫుటేజితో నిందితుడి ముఖం సరిపోల్చారు. సత్‌గురు షారన్ భవనంలో ఉన్న సిసికెమేరాల్లో రికార్డయిన నిందితుడు ఇతడు ఒక్కడేనని తేల్చారు. సైఫ్ కుటుంబం నివసిస్తున్న 12వ అంతస్తులోకి చాకచర్యంగా ప్రవేశించాడని, సిబ్బంది అరుపులు కేకలతో అక్కడికి వచ్చిన సైఫ్‌ను ఆరుసార్లు పొడిచి అక్కడినుంచి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. ముంబయిలోని థాణె నగరంలో మూడురోజుల తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# విద్యారంగంలో ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిళ్లు



### యుజిసి ముసాయిదా నిబంధనలపై రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** యూనివర్సిటీలు, కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలకు సంబంధించి యుజిసి విడుదలచేసిన ముసాయిదా నిబంధనలు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని విద్యారంగంలోకి జొప్పించాలన్న కుట్ర కనిపిస్తోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీ ఆరోపిం చారు. యుసిసి రూపొందించిన ముసాయిదా నిబంధనలకు నిరసనగా డిఎంకె నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లా డారు. అన్ని చారిత్రక అంశాలు, సంస్కృతి సాంప్రదాయాలను తొలగించి కేవలం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని మాత్రమే ఉంచేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ యోచన అంతా ఒకే చరిత్ర ఒకే సాంప్రదాయం, ఒకేభాష ఒకే సంస్కృతి ఉండాలన్న తపన కొనసాగుతోందని కాంగ్రెస్ చీఫ్ ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్ తన అజెండాను రాష్ట్రాల్లో అమలుచేసేందుకే ఈ నిబంధనలు రూపొందించారన్నారు. ప్రతిరాష్ట్రా నికి వేరువేరు సాంప్రదాయాలు, చరిత్ర, భాషా సంస్కృతి వంటివి ఉన్నాయని, రాజ్యాంగంలో కూడా ఈవ్యవస్థను యూనియన్ ఆఫ్ స్టేట్స్ అని పొందుపరిచారని గుర్తుచేసారు. అన్ని భాషలను మనం గౌరవించుకోవాలని, అన్ని సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అవి ఎక్కడి నుంచి మనకు వర్తించాయో తెలుసుకోవాల్సిన చారిత్రిక మూలాలను ఇపుడు ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిడితో ఈయుజిసి కాలరాస్తోందని ఆరోపించారు.

తమిళప్రజలకు సొంత చరిత్ర, భాష సాంప్రదాయాలున్నాయని ఆయన అన్నారు. ఈ చర్యలు తమిళప్రజలను కించపరచడం మాత్రమేనని ఇతర రాష్ట్రాల్లోకూడా ఇదే వర్తింపచేయాలని చూస్తున్నారని, ఆర్‌ఎస్‌ఎస్ తన ఆధిపత్యం చాటిచెప్పాలనిచూస్తోందని ఆరోపించారు.

సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్‌మాట్లాడుతూ బిజెపిఆర్‌ఎస్‌ఎస్‌లు తమ భావజాలాన్ని విద్యారంగంలోకిక కూడా చొప్పించే కుట్రలుచేస్తున్నాయని, అంతేకాకుండా రాష్ట్రాల అధికారాలను కైవసంచేసుకోవాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తలకు నౌకర్లుగా చేయాలనిచూస్తోందని, కొత్త విద్యావిధానాన్ని ఎప్పటికీ ఆమోదించబోమని ఆయన అన్నారు. తనవరకూ తాను నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకమని బిజెపికి తాను వ్యతిరేకమని అఖిలేష్ అన్నారు.

బోధనబోధనేతర సిబ్బంది నియామకాలకు సంబంధించి రూపొందించిన మార్గదర్శకాలు అత్యంత ప్రమాదకరమైనవని రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రకటించి, వెంటనే వాటిని నిలిపివేయాలనికూడా డిమాండ్‌చేసింది. ఈ ముసాయిదా నిబంధనలపైనే చర్చించేందుకు విద్యాశాఖమంత్రులతో కర్ణాటక విద్యామంత్రి ఎంసి సుధాకర్ సమావేశం నిర్వహించారని, కర్ణాటక, కేరళ, తెలంగాణ, తమిలనాడు, హిమాచల్‌ప్రదేశ్; జార్ఖండ్ రాష్ట్రాల విద్యామంత్రులు హాజరయ్యారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేస్ వెల్లడించారు. యుజిసి ప్రమాదకర ముసాయిదాకు వ్యతిరేకంగా 15 అంశాలతోకూడిన తీర్మానంచేసారని జైరామ్ రమేష్ అన్నారు.

## యాంటీ ర్యాగింగ్ చర్యలు తీసుకోనందుకు

# 18 కళాశాలలకు యుజిసి నోటీసులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ దేశంలోని 18 మెడికల్ కళాశాలలకు సంజాయిషీనోటీసులు జారీచేసింది యాంటి ర్యాగింగ్ నిబంధనలు అమలుచేయనందుకు గాను యుజిసి ఈ నోటీసులు జారీచేసినట్లు ప్రకటించింది. ఢిల్లీ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరిల్లో రెండేసి, ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో మూడుచొప్పున వైద్యకళాశాలలున్నాయి. మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ లలో ఒక్కోకళాశాల ఉందని యుజిసి వెల్లడించింది. 2009లో జారీచేసిన యాంటి రాగింగ్ నిబంధనలకకు అనుగుణంగా చర్యలు తీసుకోలేదని కళాశాలల్లో రాగింగ్ నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని 2009లోనే ఆదేశాలు జారీచేసామనియుజిసి తెలిపింది. విద్యార్థులనుంచి యాంటీర్యాగింగ్ అండర్ టేకింగ్స్ తీసుకోవడంలో ఈసంస్థలు విఫలం అయ్యాయని అందువల్లనే వాటికి నోటీసులు జారీచేసినట్లుయుజిసి కార్యదర్శిమనిష్ జోషి వెల్లడించారు. ఈ నిబంధనలప్రకారం ప్రతి విద్యార్థి, వారి తల్లితండ్రులు, సంరక్షకులు విధిగా యాంటి ర్యాగింగ్ అండర్‌టేకింగ్ ప్రవేశం సమయంలోనే ఇవ్వాల్సి ఉంటుంది. వీటివల్ల కళాశాలల్లో ర్యాగింగ్‌ను అరికట్టగలుగుతామని యుజిసి భావిస్తోంది. కళాశాలలు ఇలా తీసుకోకపోవడంవల్ల జూనియర్లుగా వచ్చే కొత్త విద్యార్థులకు అక్కడ మనుగడ రిస్క్ అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందువల్లనే ఖచ్చితంగా ఈ నిబంధనలు పాటించాలనిసూచించినట్లు యుజిసి వెల్లడించింది. వెంటనే ఈ నిబంధనలు అమలుచేయాలని కూడా కోరుతూ ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయలేదో, చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలియజేయాలంటూ నోటీసుల్లో పేర్కొంది. జరిమానాలతోపాటు ఇతర కఠిన చర్యలు కూడా తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లోవివరించింది.

## సొంత సభ్యులపైనా హమాస్ హింస



**గాజాసిటీ, ఫిబ్రవరి 6:** పౌరులను బందీలు చేసుకుని ఇజ్రాయిల్‌పై సుదీర్ఘకాలంగా హమాస్ పోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. తమ చెరలో ఉన్నవారిపై హమాస్ మిలిటెంట్లు పాల్పడిన దారుణాలపై కథకథలుగా అనేకం వెలుగులోకి వచ్చాయి. చివరకు తన సొంత సభ్యులను కూడా హమాస్ హింసకు గురిచేసి మరణదండన విదించినట్లు తెలుస్తోంది. అదికూడా బందీలపై అకృత్యాలకు పాల్పడ్డారన్న కారణం వల్లనేనని చెపుతున్నారు. ఇజ్రాయెల్ పురుషులపై లైంగిక దాడికి పాల్పడినట్లు గుర్తించిన కొందరు మిలిటెంట్లపై హమాస్ కఠిన చర్యలు తీసుకుంది. ఆగ్రూప్‌నుంచి బయటకు వచ్చిన రహస్య డాక్యుమెంట్లు ఈ అకృత్యాలు బైటపెట్టాయి. హమాస్ 94 మంది ఫైటర్లు ఈనేరాలకు పాల్పడినట్లు తేలింది. వారిపై హోమో సెక్సువాలిటీకి సంబందించిన సంభాషణలు పరాయి మహిళలతోసన్నిహితంగా ఉండటం, చిన్నారులపై అత్యాచారం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఆరోపణలు వచ్చాయి. గాజాలో హోమోసెక్సువాలిటీ అనేది హమాస్ నిబంధనలకు విరుద్ధం. అలాంటి చర్యలకు పాల్పడినవారికి జైలు లేక మరణశిక్ష విధిస్తారు. 2023 అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ మారణహోమం సృష్టించింది. తర్వాత పలువురిని బందీలుగా తెచ్చింది. దాడిసమయంలోను బందీలుగా తీసుకువచ్చిన ఇజ్రాయెల్ పురుషులపై హమాస్ ఫైటర్లు కొందరు ఈనేరాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. స్వలింగ సంబంధాలతో ఉన్నాడని హమాస్ కమాండర్ మహ్మద్ ఇష్తివికి 2016లో మరణదండన విదించారు. ఆతడి గుండెల్లో మూడు బుల్లెట్లు దింపి చంపేసారు. దానికిముందు ఆతడికి జైలుశిక్ష విదించి చిత్రహింసలకు గురిచేసారు.

## అమెరికా నౌకల ఉచిత ప్రయాణానికి

# రాయితీలు ఇవ్వలేదు




### పనామా అథారిటీ ప్రకటన

**పనామాసిటీ, ఫిబ్రవరి 6:** పనామా కాల్వలో నుంచి అమెరికా ప్రభుత్వ నౌకలు ప్రయాణించే సమయంలో వాటినుంచి ఎటువంటి ఫీజు వసూలు చేయమని పనామాచెప్పినట్లు అమెరికా ప్రకటించింది. ఆ దేశ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని పోస్టు చేసింది. కానీ, పనామా మాత్రం అబ్బే అలా రాయితీలేమీ ఇవ్వలేదంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందిస్తూ.. 'టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం.. మార్పులు వంటివి మా పరిధిలోకి వస్తాయి. ఇప్పటివరక ఎటువంటి సవరణలు చేయలేదు' అని ప్రకటించింది.

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈ వారం లాటిన్ అమెరికా దేశాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకురావాలని ఆయన గట్టిగా ఒత్తిడి చేయనున్నారు. ఆ దేశం చర్యలు తీసుకోకపోతే మాత్రం తాము ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు. ఆయన తాజాగా పనామా అధ్యక్షుడు జాస్ రౌల్‌తో భేటీ అయ్యారు.

దాదాపు 51 మైళ్ల పొడవున్న పనామా కెనాల్ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నవంబరులో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నాటి నుంచి ట్రంప్ పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకొంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందుకోసం సైనిక శక్తిని కూడా వాడే అవకాశం ఉందని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ చిన్న దేశంలో ఆందోళన మొదలైంది. వాస్తవానికి ఈకాల్వను అమెరికా నిర్మించి.. ఉదారంగా పనామాకు ఇచ్చేందని ట్రంప్ పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.

7 - 02 Pg6exHMNWJQE.qxd:7 - 02 Pg6exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



# వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతపురం ఎస్పీ

## - సైబర్ నేరాలపై సోషల్ మీడియాలో ప్రజలకు అవగాహన


ఎస్పీజగదీష్ (ఫైల్ ఫోటో )

**అనంతపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త బ్యూరో** సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తో జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. సృజనాత్మకతతో... సమాజ హితానికి దోహదపడే రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడే రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కోరారు. సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు భాగస్వామ్యులు కావాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కు జిల్లా ఎస్పీ గారు పిలువునిచ్చారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్‌తో జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సైబర్ నేరాలు... కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న రోడ్డు ప్రమాదాలు... జీవితాలు నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల అనర్థాలపై ప్రజల్లో చైతన్య తేవడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ మూడు అంశాలపై పోలీసు పరంగా అలుపెరగని కృషి చేస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన తీసుకొస్తే బాగుంటుందని సంకల్పించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని ప్రభావితం చేయడంలో సోషల్ మీడియా పాత్ర కీలకంగా మారిందన్నారు. సామాజిక మాధ్యమం అరచేతిలో ప్రపంచం. సేవలు విశ్వవ్యాప్తం. వినియోగం ఓ ఆనందం. భావాల వ్యక్తీకరణకు దోహదం. మధురానుభూతుల సంగమం. ఇలా ఒక్కటా రెండా మానవ జీవితంలో సామాజిక మాధ్యమాలది కీలక పాత్ర. ప్రస్తుతం అంతా సోషల్ మీడియా యుగం. కొందరు తమ టాలెంట్‌తో సోషల్ మీడియాలో క్రేజ్ సంపాదించుకుంటున్నారు. కొత్త తరహా వీడియోలు, కంటెంట్‌తో ఫ్యాన్స్ సంపాదించుకుంటున్నారు. ఇలాంటి యూట్యూబర్స్ సామాజిక బాధ్యతగా భావించి సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలుపై రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలు చేయాలని కోరారు. ముఖ్యంగా...రోడ్డు ప్రమాదాల కట్టడి, ప్రమాదాలు జరిగినప్పుడు ఆ గోల్డెన్ హావర్ లో క్షతగాత్రులను సమీప ఆసుపత్రుల్లో చేర్పించి కాపాడటం, రోడ్డు సేఫ్టీ నిబంధనలపై ప్రజల్లో అవగాహన చేయడం... గంజాయి, తదితర మత్తు పదార్థాల అనర్థాలు, వాటి జోలికెళితే జీవితాలు ఎలా నాశనం అవుతాయి... తదితర కోణాలలో ప్రజల్నీ అప్రమత్తం చేసేలా రీల్స్, పోస్టులు, కథనాలు, స్టేటస్ వీడియోలు తీయాలన్నారు. ప్రధానంగా యువతకు చేరేలా సోషల్ మీడియా ద్వారా సహకరించాలని ఎస్పీ కోరారు. సైబర్ నేరాలపై గత రెండు మూడేళ్లుగా జిల్లాలో జరిగిన చోరీలు, సైబర్ క్రైం ను విశ్లేషిస్తే దొంగతనాలలో పోగొట్టుకున్న సొత్తు కంటే అనేక రెట్లు అధికంగా సైబర్ నేరాలలో ప్రజలు మోసపోయారన్నారు. అత్యాశ, అమాయకత్వం తో పాటు ప్రజల్లో అవగాహన లేకపోవడమే. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగుతాయి, వాటిని నిరోధించాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / టాస్క్ / స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / జాబ్ ఫ్రాడ్ ... ఏ.పి . కె / లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఏ.ఈ .పి.ఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై వివరించారు. సైబర్ క్రైం జరిగిన వెంటనే 1930 కు సమాచారం అందించాలని సూచించారు.

# బిసిలు అత్యున్నత స్థాయిలో ఉండాలి

## ఇదే సిఎం చంద్రబాబు లక్ష్యం : బిసి సంక్షేమ మంత్రి సవిత



**విజయవాడ,ఫిబ్రవరి6, ప్రభాత వార్తప్రతి నిధి విజయవాడ :** సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం నెరవేరేలా బీసీ బిడ్డలు సివిల్ సర్వీసెస్ లో ఉత్తీర్ణులై అత్యున్నత కొలువులు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకాంక్షించారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించారు. అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మంత్రి సవిత మాట్లాడారు. మౌలిక వసతులు, భోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల హాజరు, అధ్యాకుల బోధన గురించి కూడా ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు విద్యాబోధన కూడా బాగుందని అభ్యర్థులు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ కు ధీటుగా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లోనూ, ఉన్నత కొలువుల్లోనూ నిలవాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారించామన్నారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలంటూ తన ఫోన్ నెంబర్ ను అభ్యర్థులకు అందజేశారు. గతంలో బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎంతోమంది సివిల్ సర్వీసెస్ లో విజయం సాధించారన్నారు. అదే స్ఫూర్తితో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

# మృతదేహం వద్ద పేలిన టపాకాయలు

## 10మందికి తీవ్రగాయాలు

**గంగవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మృతదేహాన్ని దహన క్రియలు కోసం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు టపాకాయల మూటపై పడడంతో పది మంది తీవ్రగాయాలపాలైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం దండపల్లె గ్రామానికి చెందిన మునెమ్మ(80) అనే వృద్ధురాలు గ్రామంలో మృతి చెందడంతో సాయంత్రం అంత్యక్రియలకు సిద్ధం చేస్తుండగా పక్కనే అంత్యక్రియల కోసం తీసుకువచ్చిన టపాకాయల మూటపై ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు పడడంతో టపాకాయల మూట ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలోగ్రామనికి చెందిన గురవయ్య(60), కుమార్‌నాయుడు (34), వెంకటరమణ(50), బాబు(50)లతో పాటు అంత్యక్రియలకు హాజరైన వికోట, బంగారు పాళ్యం, యాదమరి, చిత్తూరుకు చెందిన మృతురాలు బందువులు, తదితరులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డవారిని స్థానికులు 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం :మంత్రి పార్థసారధి

## - రూ.6,78,345 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి 34 ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు



**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతుందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద కార్పొరేట్ దిగ్గజాలు రాష్ట్రానికి వచ్చి పలు ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుందన్నారు ఇప్పటి వరకూ రూ.6,78,345 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబందించి 34 ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారురజ. తద్వారా 4,28,705 మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని వివరించారు. గురువారం సాయంత్రం మాచార శాఖ సమావేశ ప్రాంగణంలో ఆయన మీడియాతో ఆయన అంశాలపై మాట్లాడుతూ పరిశ్రమలు , వాణిజ్యం 202429 ఐదేళ్ల కాలానికి సంబందించి రూపొందించిన పలు విధానాలైన ఎంఎస్ఎఇ విధానం., ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పాలసీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ , ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ టెక్స్‌టైల్, అపెరల్ గార్మెంట్స్ (గితిబి) పాలసీల సవరణల కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్ర కార్యచరణను రూపొందించారన్నారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ప్రభుత్వ నిర్దేశిత బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతులు మహిళా ఎంటర్ప్రెన్యూర్స్ ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, విభిన్న ప్రతిభావంతులు. మహిళా ఎంటర్ప్రెన్యూర్స్ ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పలు ప్రోత్సాహాలను పెంచడం జరిగింది. 35 పెట్టుబడి రాయితీని 45 శాతానికి పెంచడం జరిగింది. ఇప్పటి వరకూ మేన్యూఫ్యాక్చరింగ్ ఆక్టివిటీస్ కు ఈ పెట్టుబడి రాయితీ అందజేయడం జరుగుతుంటే, ఇకపై రవాణా, లాజిస్టిక్స్ ఆక్టివిటీస్ కు కూడా 45శాతం రాయితీని గరిష్టంగా రూ. 75 లక్షల వరకూ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కొత్తగా పెట్టుబడులు పెట్టే వారికే ఈ పెట్టుబడి రాయితీలు వర్తిస్తాయి. ఇంతకు ముందు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు భూమి విలువపై 50 శాతం రాయితీని గరిష్టంగా రూ.2.00 లక్షలు ఇవ్వడం జరిగేది. కానీ నేడు తీసుకున్న నిర్ణయం ప్రకారం 75 శాతం రాయితీని గరిష్టంగా రూ.25 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ఇంతకు ముందున్న 4.0 పాలసీ లో మహిళలు, బి.సి. మరియు విభిన్న ప్రతిభావంతులకు ఆరు సంవత్సరాల పాటు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1/ ఇవ్వడం జరిగేది. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1.50 లు ఐదు సంవత్సరాల పాటు ఇవ్వడం జరిగేది. ఇప్పుడు అన్ని వర్గాలకు అంటే మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ మరియు విభిన్న ప్రతిభావంతులకు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1.50 లు ఐదు సంవత్సరాల పాటు ఇవ్వడం జరుగుతుంది. రీయింబర్స్ మెంట్ ప్రోత్సాహన్ని ఐదు సంవత్సరాల పాటు అన్ని వర్గాల వారికి ఇవ్వడం జరుగుతుంది.

# ఉరి వేసుకొని టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం

**బాలానగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ మండల కేంద్రంలోని జనరల్ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఉదయం జరిగింది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆరాధ్య (15) విద్యా ర్థులందరూ ప్రార్థన కొరకు సిద్ధమవుతున్న సందర్భంలో, ఎవరు లేని సమయం చూసి ఏడవ తరగతిలో చీరతో ఉరి వేసుకోగా, తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు విద్యార్థిని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం షాద్ నగర్ తరలించగా.. అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. బాలిక స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, రజిత కూతురు. ఈ సం ఘటన తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు బాలిక ఆత్మహత్యకు పాఠశాల ఉపాధ్యాయులే కారణమని పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. పోలీసులు పాఠశాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేం దిర బోయి పాఠశాలను సందర్శించి, విద్యార్థి మృతికి గల కారణాలు పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. బాలిక కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాన్ని కల్పిస్తామని, ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా.. రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.



# రాష్ట్ర మహిళా పోలీసులకు ఒకే జాబ్ చార్జ్ ఇవ్వాలి

## - డిజిపికి విమెన్ పోలీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మదులత దుర్గం వినతి

**విజయవాడ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త ప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీశ్ కుమార్ గుప్తాని మహిళా పోలీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మదులత దుర్గం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా పోలీసుల యొక్క ప్రధాన సమస్యలను రాష్ట్రం మొత్తం మహిళా పోలీసులకు ఒకే జాబ్ చార్జ్ ఇవ్వవలసిందిగా డిజిపికి వినతి పత్రం అందించడమైనది. డిజిపి వినతిపత్రం స్వీకరించి, పరిశీలించి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో మహిళా పోలీస్ యొక్క సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపివిడబ్ల్యూఎస్ఎంపిఇడబ్ల్యూఎ రాష్ట్ర ట్రెజరర్ డి. నళిని, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.రాధిక, వి.నందిని బాయ్, టి. స్వాతి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పర్యాటక రంగంలో గుర్తింపు సాధించాలి

## రాష్ట్ర టూరిజం అథారిటీ అధికారులతో మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి చేసి తమదైన ముద్రవేయాలని పర్యాటక శాఖ అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ దిశా నిర్దేశం చేశారు. గురువారం ఏపీఐఐసీ బిల్డింగ్ 11వ ఫ్లోర్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ శాఖల అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రానున్న ఐదేళ్లలో పర్యాటక రంగంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి దుర్గేష్ అధికారులకు మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి అద్భుతమైన ట్యాగ్ లైన్ సిద్ధం చేసి తీసుకురావాలని, ఈనెలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో జరిగే సమావేశంలో అనుమతి తీసుకొని విస్తృత ప్రచారం కల్పించేందుకు పాటుపడాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక అభివృద్ధిపై మంత్రి దుర్గేష్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన ప్రాంతాలకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని రమ్మని అధికారులకు మంత్రి దుర్గేష్ సూచించారు. స్థానికంగా ఏ తరహా పర్యాటక అభివృద్ధి చేస్తే బాగుంటుందో చెప్పాలన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా అటవీ, దేవాదాయ శాఖల అనుమతులు అవసరం వస్తే తాను సంబంధిత కేబినెట్ సబ్ కమిటీలో మెంబర్ గా ఉన్నానని, తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల మంత్రులు పవన్ కళ్యాణ్, ఆనం రాం నారాయణ రెడ్డి లతో చర్చించి పరిష్కారానికి పాటుపడతానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులకు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో అమితమైన విశ్వాసము ఉందని, ఆసక్తితో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సరైన వివరాల అందించి పీపీపీ విధానంలో పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు మంత్రి దుర్గేష్ సూచించారు. సీఎస్సార్ నిధులు రాబట్టడం పై దృష్టి పెట్టి తద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ సందర్భంగా టూరిజం, కల్చర్ ఈవెంట్ క్యాలెండరు సిద్ధం చేయాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అనుమతితో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ఈవెంట్లు చేద్దామన్నారు. తిరుపతి లాంటి ఆధ్యాత్మిక ప్రాంతాల్లో హోం స్టే లు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. తిరుపతి తరహాలో శ్రీశైలం క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో శాఖాపరంగా తలెత్తిన సిబ్బంది సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. సూర్యలంక మైపాడు బీచ్ లను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విభిన్న తరహా టూరిజం లను అభివృద్ధి చేయాలని సంకల్పించామని టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి అన్నారు. ఫ్రీ వెడ్డింగ్ షూట్స్, అడ్వెంచరస్ స్పోర్ట్స్, చిల్డ్రన్స్ గేమ్స్, ఫిషింగ్ విత్ ఫిషర్ మెన్ వంటివి పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశపెడతామని అన్నారు.

# దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2కోట్ల 28లక్షలు


మ్యూజిక్‌డైరెక్టర్ తమన్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారిని దర్శించుకున్న భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రు.2కోట్ల 28లక్షల 81వేల 128లు లభించినట్లు ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. బంగారం 328 గ్రాములు, వెండి 3 కెజిల 480 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 158 డాలర్లు, సౌదీ 5 రియాల్స్, యుఎఇ 130 దిర్హామ్స్, కెనడా 115 డాలర్లు, సింగపూర్ 55 డాలర్లు, ఇంగ్లాండ్ 65 పౌండ్లు, ఖతర్ 1 రియాల్, ఒమన్ 2000 బైంసా మరియు 1 రియాల్, కువైట్ 30.5 దినార్లు లభించాయని ఇఓ తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, ఏఇఓలు, ఆలయ అధికారులు, సిబ్బంది, ఎస్పీఎఫ్, పోలీస్ లు, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మవారి సేవలో అజయ్‌జైన్ :** దుర్గమ్మవారిని గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ దంపతులు దర్శించుకున్నారు. అలాగే ప్రముఖ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- మాఘమాసంలో లోకకళ్యాణార్థం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఇఓ తెలిపారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్దశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీల ఆసక్తి

## - అమెరికాకు చెందిన మాక్సీ హోటల్స్ గ్రూప్ ఇన్వెస్టర్స్‌మంత్రి దుర్గేష్‌తో భేటీ

విజయవాడ.ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:అమెరికాకు చెందిన మాక్సీ హోటల్స్ గ్రూప్ ఇన్వెస్టర్స్ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌తో బేటీ అయ్యారు. సరైన ప్రతిపాదనలు, ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్‌తెలిపారు. పీపీపీ తమ విధానమని తెలిపిన మంత్రి దుర్గేష్.. పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న రాయితీలపై మంత్రి దుర్గేష్ వివరణకు ముగ్ధులైన పెట్టుబడిదారులురాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిని కలిసార. మంత్రి ఛాంబర్ లో అమెరికాకు చెందిన మ్యాక్సీ హోటల్స్ కు సంబంధించిన పెట్టుబడిదారులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగంలో ప్రధానంగా అతిథ్య(హాస్పిటాలిటీ) రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వారు మంత్రితో అన్నారు. మాక్సీ హోటల్స్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని, పర్యాటకులకు విలాసవంతమైన సౌకర్యాలు కల్పించడం తమ ధ్యేయమన్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా తమ హోటల్స్ విస్తరించి ఉన్నాయని వారు వివరించారు. అనంతరం పర్యాటక రంగ అభివృద్ధిలో పీపీపీ విధానంలో ముందుకు వెళ్తున్నామని, పర్యాటక రంగానికి రాష్ట్రంలో పరిశ్రమ హోదా ఉందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. అదే విధంగా నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న రాయితీలను మంత్రి దుర్గేష్ వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ వివరణతో పెట్టుబడి దారులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా పెట్టబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్స్ ఆసక్తి కనబరచగా అందుకు మంత్రి దుర్గేష్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సరైన డీపీఆర్, ప్రణాళి కలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు. ఇటీవల పర్యాటక రంగంలో రూ.1200కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు.

# డాక్టర్ మారు ఇక లేరు



**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి,:** నాస్తిక ఉద్యమ నాయకురాలు, ప్రముఖ సామాజిక సంఘం సేవకురాలు, పలువురికి స్వచ్ఛంద వైద్యసేవలందిస్తూ డాక్టర్ మారు గురువారం రాత్రి మరణించారు. ఆమె ప్రముఖ నాసికయోధులు గోరా, సరస్వతి గోరాల కుమార్తె ఆమె వాసవ్యమహిళా మండలి కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. కొద్ది సేపటి కితమే ఆమె మరణించినట్లు ఆమె సోదరుడు నాస్తిక కేంద్ర నిర్వాహకులు డాక్టర్ సమరం గోపరాజు వెల్లడించారు. డాక్టర్ మారుది ఉద్దాతమైన జీవన విధానం. ఎందరికో దాదాపు ఉచిత వైద్యసేవలు అందించారు. గ్రహణ మొర్రీ వంటి దూరాచారాలను ఖండిస్తూ, శాస్త్రీయ అవగాహన కల్పించే వారు, హెచ్ఐవి బాధితులకు సేవలందించారు. సామాజిక దగాబడ్డ ఎందరో అభాగ్యునిలకు అండగా నిలిచారు. డాక్టర్ మారు మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.

# తెలంగాణలో ప్రశాంతంగా సాగుతోన్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

## సిసి కెమెరాలతో పర్యవేక్షణ.. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయి. సీసీ కెమెరాల మధ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్ బోర్డు అధ్వర్యంలో మొదటిసారిగా ప్రాక్టికల్ పరీక్షలను సీసీ కెమెరాల మధ్య నిర్వహిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన కమాండ్ కంట్రోల్‌ను బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల తీరును.. పరీక్షల నిర్వహణ గురించి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సీవోఈ) జయప్రదబాయి ఇంటర్ బోర్డు అధికారులు భీంసింగ్, మోహన్, జ్యోత్స్న, వసుంధరతో కలిసి బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గురువారం మీడియాకి వివరాలను తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఏవరైనా విద్యార్థులు అనారోగ్యంతోపాటు ఇతర ఏదైనా కారణాలతో హాజరుకాలేకపోతే వారు సరైన కారణాలను చూపుతూ తమకు అవకాశం ఇవ్వాలని జిల్లా పరీక్షల కమిటీ(డీఈసీ)లను సంప్రదిస్తే.. కారణాలను పరిశీలించి ఆయా విద్యార్థులకు తిరిగి ప్రాక్టికల్ పరీక్షలను తదుపరి స్పెల్‌లో నిర్వహించడంపై డీఈసీలు నిర్ణయం తీసుకుం టాయన్నారు.

పరీక్షలను నాలుగు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రాక్టికల్ పరీక్షలకు ఉపయోగిస్తున్న సీసీ కెమెరాలను భవిష్యత్‌లో జరగబోయే థియరీ పరీక్షలకు కూడా కొనసాగించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల నామినల్ రోల్స్‌లో తప్పుల సవరణకు గురు, శుక్రవారాల్లో అవకాశం కల్పించి నట్టు తెలిపారు. సోమవారం(ఈనెల 3) నుంచి ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు నాలుగు స్పెల్స్‌లో కొనసాగుతూ 22 వరకు కొనసాగను న్నాయి. మొదటి స్పెల్ నేటి(ఫిబ్రవరి 7)తో ముగియనుంది.

సెకండ్ స్పెల్ ఈ నెల 8 నుంచి 12 వరకు, మూడో స్పెల్ 13 నుంచి 17 వరకు.. చివరగా నాలుగో స్పెల్ ఈ నెల 18 నుంచి 22 వరకు కొన సాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలకు 4,29,052 మంది హాజరు కానున్నారు.



# డాక్టర్ కృష్ణ శ్రీవాత్సవ్‌కు ధన్వంతరి గోల్డ్ మెడల్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
ప్రముఖ కీళ్ల వైద్య నిపుణుడు, విమ్స్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ తాడికొండ భవానీ ప్రసాద్ కుమారుడు డాక్టర్ కృష్ణ శ్రీవాత్సవ్ ధన్వంతరి గోల్డ్ మెడల్కు ఎంపికయ్యారు. ఇటీవల సిరిపు రంలోని వీఎంఆర్డీఏలో నిర్వహించిన ఆర్థోపెడిక్ స్టేట్ కాన్ఫరెన్స్లో నిర్వాహకులు ఈ మెడల్ను ప్రకటించారు. కృష్ణ శ్రీవాత్సవ్ పీజీ విద్యార్థిగా జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ విభాగం లో డాక్టర్ ధీరజ్ మణికంఠ కన్సల్టెంట్ స్పైన్ సర్జన్ స్వతంత్ర హాస్పిటల్, విభాగాధిపతి డాక్టర్ వి.నాగే సందర్శకులకు కొద్ది రోజుల్లో అందుబాటీసుకువస్తామని అధికారులు తెలిపారు. శ్వరరావు ఆధ్వర్యంలో శాస్త్ర పరిశోధన చేసి, వెయ్యి మందికి పైగా ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొన్న సదస్సులో సమర్పించారు. ఈ ధన్వంతరి మెడల్ను డాక్టర్ కృష్ణ శ్రీమ వచ్చే ఏడాది కర్నూల్ లో జరగనున్న ఆం సదస్సులో ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవను అభినందించారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 07 ఫిబ్రవరి 2025




# రూ.4 కోట్ల విలువ గల భూమిపై.. కన్ను..

- కబ్జా చేసే క్రమంలో దుకాణాల ధ్వంసం
- ఫిర్యాదు చేసినా స్పందించని పోలీసులు



**మాడుగుల (అనకాపల్లి), ఫిబ్రవరి 6, ప్రభాత వార్త :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొందరు ఘరానా వ్యక్తులు రెచ్చిపోతున్నారు. ఎంతలా అంటే బయట నుంచి గుర్తు తెలియని వ్యక్తులను తీసుకువచ్చి విధ్వంసం సృష్టిస్తున్నారు. వివరాల్లోకి వెళితే...

మాడుగుల నియోజకవర్గం, కె కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం దుకాణాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. గత రెండు నెలలుగా మాడుగుల టీడీపీ నాయకుడు వియ్యంకుడు తమ్ముడు దుకాణాలను అక్కడి నుండి తొలగించాలంటూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నారు. సదరు దుకాణదారులు తాము గత 40 ఏళ్లుగా మేము ఆ దుకాణాల ద్వారా అక్కడే బ్రతుకు తెరువు సాగిస్తూ నివశిస్తున్నాం అని పోలీసులను వేడుకున్నారు. గ్రామ ప్రజలు కూడా అది ప్రధాన రహదారికి అనుకుని ఉన్న స్థలం వాళ్ళను కాళీ చేయించే హక్కు ఎవరికీ లేదని

తరువాయి 8లో..

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి

**త్వరలో సిటీ అనుబంధ కమిటీలు**
**పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు పాటించాలి**
**జనసేన పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
జనసేన సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ సీతం పేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈరోజు పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులతో జరిగిన సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు , సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడారు . జనసేన పార్టీ బలోపేతానికి నగర కమిటీలతో పాటు, వార్డు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయాలని

తరువాయి 8లో..






# ఉపాధ్యాయుడు కాదు వీడు కీచకుడు

విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ ను చితకొట్టిన గ్రామస్థులు

వివరాలు 8లో..






# మన్యం వాసులకు కల్పతరువుగా మారిన చింతూరు సిహెచ్ సి.

**హృద్రోగ బాధితుల కోసం అందుబాటులో స్టెమి.**

**చింతూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.**
చింతూరు ఏజెన్సీలోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం కోసం, రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన అప్పటి టిడిపి ప్రభుత్వం చింతూరు, కూనవరం కేంద్రంగా రెండు ప్రధాన ఆస్పత్రులను ఏర్పాటు చేసింది. నేడు ఆసుపత్రులు ఏజెన్సీకి వన్నె తేవడంతో పాటు ఇక్కడి ప్రజలకు కల్పతరువుగా

- మిగతా 8లో..

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధి నిర్ణయించిన కేంద్రం



'కూటమి' విజ్ఞప్తిని పరిగణనలో తీసుకున్న కేంద్రానికి ధన్యవాదాలు ఎంపీ శ్రీ భరత్ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పాల శ్రీనివాసరావు వెల్లడి

- వార్త 8లో..

# ఆర్.ఐ.ఎన్.ఎల్ పెన్షనర్లకు తీపి కబురు!

**15 నెలలుగా కొనసాగుతున్న పెన్షన్ సమస్య**
**ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో పరిష్కారం**





మిగతా 8లో..



# మంత్రి రామానాయుడును కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

వివరాలు 8లో..



# పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడిగా కర్రి సాయికృష్ణ

- వార్త 8లో..



# విశాఖ నుంచి విహారానికి విలాస నౌక

**విశాఖపట్నం ,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
ఏపీలో పర్యాటకుల అభిరుచి మేరకు 'క్రూజ్ పర్యటన'పై నిర్వాహకులు దృష్టిసారించారు. ఇప్పటికే పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక కసరత్తు పూర్తయింది. విశాఖ నుంచి విలాసనౌక (లగ్జరీ యాచ్) నడిపేందుకు వీలుగా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థతో డాల్ఫిన్ ఓషన్ క్రూజెస్ సంస్థ ఇటీవల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఫిషింగ్ హార్బర్ వద్ద పర్యాటక విలాసనౌకలో పర్యాటకులను ఎక్కించుకొని సముద్రంలోనే 4 గంటలు విహరింపజేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

# పయనీర్ కంపెనీకి చుక్కలు చూపిన ప్రజలు

**అధికలోడ్ వాహనాలను నిలిపివేసిన వైనం**
**కంపెనీ ప్రయోజనాల కంటే ప్రజలే నాకు ముఖ్యమన్న అయ్యన్న**
**జిల్లా ఎస్పీ హామీ ఇస్తే వాహనాలను వదిలేస్తాం**

**నర్సీపట్నం (అనకాపల్లి), ఫిబ్రవరి 6, ప్రభాత వార్త :**
ప్రజా సమస్యలు గాలికి వదిలి వ్యాపారమే పరమావధిగా ఉన్న పయనీర్ కంపెనీ కి ఆ రెండు గ్రామాల ప్రజలు చుక్కలు






చూపించారు. అధిక లోడ్ తో రాకపోకలు సాగిస్తున్న లారీలను నిలుపుచేసి నిరశన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శెట్టిపాలెం, భీమ బోయిన పాలెం గ్రామ సర్పంచ్ లు అల్లు రామునాయుడు, నంద కిషోర్

తరువాయి 8లో..



# మేట్‌ల్యాబ్‌పై గీతంలో అవగాహన సదస్సు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
శాస్త్ర పరిశోధనలకు, పరిశ్రమలలో సమాచార విశ్లేషనకు, నూతన సాంకేతిక నమూనాలను అభివృద్ధి చేయడంలో ఉపకరించే మేట్‌ల్యాబ్‌ను

తరువాయి 8లో..

# జిసిసి కాఫీ ధరలు పెంపు

**అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.450/-**
**అరెబికా చెర్రీ రకానికి రూ.330/- ధర పెంపు:**
**జి సి సి మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి వెల్లడి..**



వివరాలు 8లో..

# నిందితుడు తప్పించుకోవడానికి వీలు లేదు..

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**
నేరం చేసిన వ్యక్తి తప్పించుకోవడానికి ఏమాత్రం వీలులేదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. గురువారం నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు

తరువాయి 8లో..



# రన్వేలను తలపిస్తున్న నేషనల్ హైవేలు..

- 6 గంటల వ్యవధిలో రాష్ట్రాలను దాటేయొచ్చు
- ఉత్తరాంధ్ర- రాయపూర్ మధ్య అత్యాధునిక హైవే
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో పనులు మరింత వేగవంతం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
సింగిల్ లైన్ రోడ్లు, అడుగడుగునా గతుకులు, ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాములతో రోడ్డు ప్రయాణం దుర్భర పరిస్థితుల నుంచి నుంచి, రన్వేలను తలపించే హైవేలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించడంతో రోడ్డు రవాణా వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా

తరువాయి 8లో..

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

**భీమిలి డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
: ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భీమిలి

తరువాయి 8లో..

# జిసిసి కాఫీ ధరలు పెంపు

## అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.450/-
## అరెబికా చెర్రీ రకానికి రూ.330/- ధర పెంపు:
## జి సి సి మేనేజింగ్ డైరెక్టర్
## కల్పన కుమారి వెల్లడి:

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాత వార్త:

2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రస్తుతం అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.350/- కిలో కు, అరెబికా చెర్రీ రకానికి రూ.230/- కిలో కు మరియు రోబస్టా చెర్రీ కాఫీ రకానికి రూ.160/- కిలో కు చొప్పున ఇప్పటికే ప్రకటించగా, పెరిగిన అంతర్జాతీయ కాఫీ ధరలు మరియు గిరిజన కాఫీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాఫీ కొనుగోలు ధరలను సవరిస్తూ అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.400/- కిలో కు, అరెబికా చెర్రీ రకానికి రూ. 250/- కిలో కు చొప్పున మళ్ళీ పెంచడం జరిగిందనీ విశాఖపట్నం. గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి వెల్లడించారు.జి,సి,సి, ఇప్పటికే చింతపల్లి, జి.కే, వీధి మండలాలలో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2258.55 హెక్టార్లలో కాఫీ మరియు మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేసామన్నారు. చింతపల్లి మండలంలో సేంద్రీయ ధృవీకరణ నిర్ధారణ పొందిన గొందిపాకలు, లంబసింగి, కప్పాలు క్లస్టర్లు, జి.కే.వీధి మండలంలో పెదవలస, జి.కే.వీధి, ఎర్రచెరువులు క్లస్టర్ల పరిధిలో గల గ్రామాలలో కాఫీ కొనుగోలు ధరలను అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.450/- కిలో కు, అరెబికా చెర్రీ రకానికి రూ.330/- కిలో కు చొప్పున ప్రోత్సాహకంగా పెంచడం జరిగిందనీ ఎండి కల్పన కుమారి తెలిపారు. **కాఫీ రకం:-** అరెబికా పార్చ్ మెంట్, అరెబికా చెర్రీ,రోబస్టా చెర్రీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ లేని గ్రామాలలో కాఫీ ధరలు ఈ విధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ధర కిలో(రూ.) 350/- నుంచి 400,ప్రస్తుతం రూ/-400 నుంచి 450 రూపాయలు పెంచటం జరిగిందనీ అరెబిక చెర్రీ 230 రూపాయల నుంచి 250 రూపాయలు పెంచడం జరిగిందనీ అయితే ఈ ధరను 330 రూపాయలకు పెంచడం జరిగిందనీ,అలాగే రోబస్టా చెర్రీ 160 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామన్నారు. చింతపల్లి మరియు జి.కే., వీధి మండలాలలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ కలిగిన గ్రామాల నుండి కొనుగోలు చేసిన కాఫీ ధరలను అధికముగా పెంచడం జరిగిందనీ రైతులు పెంచిన ధరలను గమనించాలన్నారు. పెంచిన కాఫీ ధరలను గురించి పాడేరు ఏజెన్సీ లోని గిరిజన కాఫీ రైతులందరికి విస్తృత అవగాహన కల్పించాలని జి.సి.సి, సిబ్బందిని ఆమె ఆదేశించారు. అలాగే ప్రకటించిన కాఫీ ధరల కంటే తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని కాఫీ రైతులకు ఎండి కల్పన కుమారి విజ్ఞప్తి చేశారు. కాఫీ సేకరణకు సంబంధించి ఏజెన్సీ లోని మారుమూల పల్లె ప్రాంతాలకు కుడా జి.సి.సి, సిబ్బంది వెళ్లి రైతు ఇంటి ముంగిటనే ఎలక్ట్రానిక్ కాటా ద్వారా ఖచ్చితమైన తూకంతో సేకరించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అలాగే కాఫీ సేకరణకు సంబంధించిన నగదును రైతు బ్యాంకు ఖాతాలోకి నేరుగా 24 గంటలలోగా జమ చేయడం జరుగుతుందని జి సి సి ఎం డి స్పష్టం చేసారు. అంతే కాకుండా 2024-25 కాఫీ సీజన్ కి సంబంధించి ఇప్పటివరకు రైతుల నుండి సేకరించిన కాఫీకి సవరించిన ధరలకు అనుగుణంగా మిగిలిన మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతా లకు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే కాఫీ కొనుగోలుకు సంబందించిన ఫిర్యాదుల కొరకు విశాఖ జి.సి.సి, కేంద్ర కార్యాలయంలో వ 7013070990 నెంబరును ఏర్పాటుచేయడం జరిగినదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి ఐ ఎ ఎస్ కోరారు.

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధి నిర్ణయించిన కేంద్రం

**'కూటమి' విజ్ఞప్తిని పరిగణనలో తీసుకున్న కేంద్రానికి ధన్యవాదాలు**
**ఎంపీ శ్రీ భరత్ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పాల శ్రీనివాసరావు వెల్లడి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి వాల్తేర్ డివిజన్‌ను విశాఖ డివిజన్‌గా పేరు మార్చి, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తాం అని చెప్పారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్‌ను పూర్తిగా తొలగించడం సరికాదంటూ కూటమి ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది అని, ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది అని తెలియజేశారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కీలక ముందడుగు అని తెలిపారు. ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం సాధించిన మరో ఘన విజయం గా, విశాఖ రైల్వే అభివృద్ధిలో చారిత్రాత్మకమైన ముందడుగుగా నిలిచిపోతుంది. పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన రైలు సేవలు అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఇది మరింత ఊతమిస్తుంది అని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు రైల్వే కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం లభించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుంది తెలియజేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సాధించారు అని ఇప్పటికే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు కేంద్రం నుంచి సాధించడంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో క్యాపిటల్ షేర్ కింద మరో రూ.3,295 కోట్లు కేటయించారు ఆయన తెలిపారు. దేశ ప్రధానే విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్లు విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు అని తెలిపారు . విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని. రైల్వే జోన్ సాధించడం లో ఎంపీ ఎం. శ్రీభరత్, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా చాలా కృషి చేసారని కొనియాడారు. రాష్ట్రం మరింత ప్రగతి సాధించడానికి టీడీపీ కృషి కొనసాగిస్తుందని కేంద్రంతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉంటాం అని వివరించారు.

# మన్యం వాసులకు కల్పతరువుగా మారిన చింతూరు

**సిహెచ్‌సి హృద్రోగ బాధితుల కోసం అందుబాటులో స్టెమి.**

(7వ పేజీ నుంచి తరువాయి)

మారాయి. మన్యం ప్రాంతంలో కూడా హృద్రోగంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిని పసిగట్టిన ఏపీ ప్రభుత్వం, అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే స్టెమి ఇంజక్షన్లను ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొని వచ్చింది. ఎడమవైపు ఛాతిలో నొప్పి, ఎడమ చేయి లాగడం, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే తక్షణం ఆసుపత్రిలో చేరి సంబంధిత పరీక్షలు ఈసీజీ చేయించుకొని, అత్యవసర వైద్య సహాయాన్ని పొంది ప్రాణాలు కాపాడుకోవచ్చు.గురువారం కొత్తపల్లి గ్రామానికి చెందిన చంటి అనే వ్యక్తి గ్యాస్ట్రిక్ అనుకొని తీవ్రమైన కడుపు నొప్పితో పి హెచ్ సి తులసిపాక వెళ్లగా అనుమానం వచ్చిన డాక్టర్ చింతూరు సిహెచ్ సీకి రిఫర్ చేశారు. అతనికి ఈ సి జి తీసి గుండెనొప్పిగా నిర్ధారించి ఖరీదైన రూ :45,000 ఇంజక్షన్ వేశారు. ప్రాణాలతో బయటపడ్డా ఆ వ్యక్తి కి మెరుగైన వైద్యం కోసం గుండె సంబంధిత డాక్టర్ వద్ద %++ం% కాకినాడ 108 అంబులెన్స్ ద్వారా తరలించారు.దీనిపై ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఉప్పెనలా వచ్చే గుండె నొప్పికి తక్షణ వైద్య సాయం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హృద్రోగుల ప్రాణాలు కాపాడాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్షణ ప్రాథమిక చికిత్స కోసం స్టెమి (ఎస్ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్షన్) పేరిట అత్యవసర వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది, చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సీ)లో ఈ వైద్యం ద్వారా 2 ప్రాణాలు కాపాడినట్లు ఆయన తెలిపారు. హృద్రోగుల పాలిట ప్రాణదాత..స్టెమి అని,గోల్డెన్ అవర్ కీలకం.అని గుండెనొప్పి వచ్చిన వారికి తొలి గంట (గోల్డెన్ అవర్) ఎంతో కీలకమని డాక్టర్ సాయి కిషోర్ (ఫిజీషియన్) పేర్కొన్నారు. ఛాతి నొప్పి, ఎడమ వైపు భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కని పిస్తే తక్షణం చింతూరు సీహెచ్‌సీకి రావాలని సూచించారు. ఈ తరహా బాధితులకు ఇక్కడ గుండె నొప్పిగా నిర్ధారణ అయితే ప్రభుత్వం సరఫరా చేస్తున్న రూ. 45వేల విలువ చేసే 'టెనెక్టప్లేస్' ఇంజక్షన్ ఉచితంగా వేస్తామన్నారు. ఇది రక్తం గడ్డ కట్టకుండా చేస్తుందని, దీనివల్ల రోగికి మెరుగైన వైద్యం అందించ డానికి తగిన వ్యవధి లభిస్తుందన్నారు. స్టెమి గుండెకు భరోసా అని, చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అందుబాటులో అత్యవసర వైద్యం ఉంది అని,గుండెపోటు లక్షణాలు: ఛాతి నొప్పి మరియు ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం మరియు గుండె దడ స్పృహ కోల్పోవడం.మొదటి గంటలోపు తీసుకోవాల్సిన చికిత్స108 కి ఫోన్ చేసి వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం/ఏరియా ఆసుపత్రి/జిల్లా ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలని, ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, మొదటి గంటలోనే రూ 45,000 విలువైన టెనెక్టేప్లేస్ ఇంజక్షన్ ను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడుతారని, అన్ని సర్వ జన ఆసుపత్రుల్లో లేదా ఎన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో) ఆంజియోప్లాస్టీ మరియు బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని, మొదటి గంట అత్యంత కీలకం - వెంటనే చర్య తీసుకుని, ప్రాణాలను కాపాడుకోవాలి అని డాక్టర్ కోటిరెడ్డి కోరారు.

# ఉపాధ్యాయుడు కాదు వీడు కీచకుడు

**విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ ను చితకొట్టిన గ్రామస్థులు**

అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాత వార్త

ఆశీర్వదించాల్సిన చేతులు అసభ్యంగా తాకాయి. ఉపాధ్యాయుడు కీచకుని గా మారడంతో ఆగ్రహించిన ప్రజలు బుద్ధి చెప్పారు. విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసిన ఘటన గురువారం బుచ్చయ్య పేట మండలం , వడ్డాదిలో చోటుచేసుకుంది. స్థానిక ప్రైవేట్ స్కూల్లో నేషనల్ టాలెంట్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల మ్యాథ్స్ టీచర్ గంగా ప్రసాద్ బుధవారం సాయంత్రం ట్యూషన్ టైంలో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు గురువారం స్కూలుకు వచ్చి అందరి సమక్షంలో ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కాగా ఈ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# రూ.4 కోట్ల విలువ గల భూమిపై కన్ను



(7వ పేజీ నుంచి తరువాయి)

మద్దతు తెలుపడంతో విషయం అంతటితో సద్దుమణిగింది. విషయం తెలుసుకున్న మాడుగుల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పైలా ప్రసాద రావు ఈ విషయమై స్పందించి వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వచ్చి పరామర్శించిన మరుసటి రోజే ఈ ఘటన జరగడం విశేషం. ఆయనకు మంచి పేరు రాకూడదనే ఇలా చేసారు అని కొంత మంది చర్చించుకుంటున్నారు. ఈ దుకాణాలను ఆనుకొని 4 కోట్ల విలువ గల స్థలాన్ని కబ్జా చేయడానికి గత 5 ఏళ్లుగా సన్నాహాలు జరుగుతున్నా గత ప్రభుత్వ హయంలో గ్రామ ప్రజలు వారి ఆగడాలను తిప్పికొట్టారు. ప్రభుత్వం మారిన క్రమంలోనే మరోసారి కబ్జా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా దుఖానాలను దౌర్జన్యంగా తొలగించారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. దుకాణాలను కాళీ చేయించడం కుదరక పోవడంతో రాత్రికి రాత్రే దుకాణాలను తగలపెట్టాలని విజయనగరం నుంచి కొంతమంది కిరాయి రౌడీలను రప్పించినట్లు ప్రజలు అనుకుంటున్నారు. ఆ ముందు రోజు రాత్రి కొంతమంది బొలెరో వాహనంలో వచ్చి ముందు పరిసరాలను పరిశీలించినట్లు తెలుస్తుంది. గుర్తు తెలియని దుండగులు బోలేరు వాహనంలో వచ్చి దుకాణంపై ఉన్న రేకుల ను తొలగించి ధ్వంసం చేస్తుండగా, సమీపంలోని వ్యక్తులు శబ్దాలను గ్రహించి బయటికి వచ్చి చూడడంతో దుండగులు అక్కడికక్కడే వదిలేసి పారిపోయినట్లు తెలుస్తుంది. ఇప్పుడు దుకాణాలను ఇలా చేయలను కున్నారు. రేపు ఇళ్లపై వీళ్ళు అరాచకాలు చేయరని నమ్మకం ఏంటని గ్రామ ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడం అనుమానాలకు దారి తీస్తుంది. దీనిలో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు , కొంతమంది పోలీసు అధికారుల హస్తం ఉన్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# ఆర్.ఐ.ఎన్.ఎల్ పెన్షనర్లకు తీపి కబురు!

## 15 నెలలుగా కొనసాగుతున్న పెన్షన్ సమస్య
## ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో పరిష్కారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభతవార్త:

వైజాగ్ స్టీల్ ( ఆర్.ఐ.ఎన్.ఎల్ ) పెన్షనర్ల పెండింగ్ సమస్యకు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు చొరవతో పరిష్కారం లభించింది. గత 15 నెలలుగా పెన్షన్ పెండింగ్ లో ఉండటంతో వేలాది పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే, ఈ సమస్యను కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకునేలా నిరంతరంగా కృషి చేసిన ఎంపీ శ్రీభరత్ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎంపీ శ్రీభరత్ కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మనసుఖ్ మండావియాని పలుమార్లు కలిసి పెన్షన్ల విడుదల అంశాన్ని ప్రాధాన్యతతో ప్రస్తావించారు. పెన్షన్ల మంజూరులో ఆలస్యానికి గల కారణాలను అడిగి, ఈపీఎఫ్ఓ కేంద్ర కార్యాలయంతో చర్చలు జరిపి, సమస్య తక్షణమే పరిష్కారమవ్వాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అలాగే ఈ అంశంపై విశాఖ స్టీల్ ప్లాంట్ రీజినల్ ఆఫీస్ లో అధికారులతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు తరచూ సమీక్షలు నిర్వహిస్తూ సమస్య పరిష్కారానికి మార్గం చూపారు. ఈపీఎఫ్ఓ వైజాగ్ ఫీల్డ్ ఆఫీస్ జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారం పెన్షనర్లు రూ. 410 కోట్లకు పైగా మొత్తాన్ని డిపాజిట్ చేసినప్పటికీ, పెన్షన్ మంజూరు ఆలస్యమవ్వడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎంపీ శ్రీభరత్ కృషి ఫలితంగా కేంద్ర కార్యాలయం పెన్షన్ల విడుదలకు అంగీకారం తెలిపింది. పెన్షన్ల మంజూరుకు ఉన్న అడ్డంకులను తొలగించి, పెన్షనర్లు ఎదురు చూస్తున్న పెండింగ్ సమస్యకు తీర్మానాన్ని తీసుకువచ్చారు. ఈ నిర్ణయంతో దాదాపు 5,000 మంది పెన్షనర్లకు పెద్ద ఊరట లభించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని విశాఖ స్టీల్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున, రిటైర్డ్ ఉద్యోగులు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి రామానాయుడును కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, ఫిబ్రవరి 06 ,ప్రభాతవార్త:

ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు విజయవాడలోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గంలోని ఇరిగేషన్ పనుల్లో భాగంగా ఏడు ముళ్ళ డ్యాం ఇరిగేషన్ పనులకు సంబంధించిన నిధులను మంజూరు చేయవలసిందిగా కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడిగా కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

ఉభయ గోదావరిలో జిల్లాలలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ప్రత్యేక పరిశీలకులను నియమించింది. ఈ క్రమంలో పెద్దాపురం నియోజకవర్గానికి పరిశీలకుడిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ని పార్టీ నియమించింది. పెద్దాపురం శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ నిమ్మకాయల చినరాజప్పని వారి నివాసంలో కలుసుకొని నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల వ్యూహంపై చర్చించారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎన్డీయే అభ్యర్థి ఘన విజయం సాధించాలని, అధిక మెజారిటీతో గెలిపించేందుకు స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప నేతృత్వంలో కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గ కూటమి నేతలతో కలిసి సామర్లకోట పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్డీయే అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# పయనీర్ కంపెనీకి చుక్కలు చూపిన ప్రజలు

(7వ పేజీ నుంచి తరువాయి)

మాట్లాడుతూ కంపెనీకి వెళ్లే రోడ్డు కెపాసిటీ 30 టన్నులు కాగా 50 నుంచి 60 టన్నుల కెపాసిటీ తో లోడ్ లారీలు వెడుతున్న కారణంగా రోడ్లు ఛిద్రం అయిపోయాయని అన్నారు. అధిక లోడ్ లారీలతో తరచూ ప్రమాదాలు కూడా జరగడం, కొంతమంది మృతి చెంధడం కూడా జరిగిందని అన్నారు. రెండు గ్రామాల సర్పంచులు, ప్రజలు పలుమార్లు ఆందోళన చేపట్టినా కంపెనీ యాజమాన్యం పట్టించుకోలేదని అన్నారు. విధిలేని పరిస్థితుల్లో అధిక లోడులతో పయినీర్ పరిశ్రమకు ముడి ఖనిజం తీసు కొచ్చే 120 భారీ వాహనాలను ఆపి రహదారిపై నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ లారీల వల్ల నాలుగు నెలల్లో సుమారు 30 ప్రమాదాలు జరిగా యని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శెట్టిపాలెం, భీమబోయినపాలెం, రామన్నపాలెం, జెడ్.గంగవరం, వెంకన్నపాలెం గ్రామాలకు చెందిన వారు అధికంగా చనిపోయారని, పోలీసు, రోడ్డు రవాణా శాఖాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. రోజుకు 400 లారీలు వస్తుండటంతో తాళ్లపాలెం నుంచి కొత్తపాలెం వరకు రహదారి దారుణంగా పాడైపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇటీవల రూ.పది లక్షలతో పది కి.మీ. దూరం గోతులు పూడ్చి రోడ్డుకు మరమ్మతు చేసారని అన్నారు. ఈ లారీల రాకపోకల వల్ల నెల రోజులకే మళ్లీ గోతులు పడ్డాయని, పరిశ్రమ యాజమాన్యం ముడి ఖనిజం రవాణాకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులు డిమాండు చేసారు.

**ప్రజలే నాకు ముఖ్యం - స్పీకర్ అయ్యన్న**

తన నియోజకవర్గంలో జరిగిన సంక్షోభం పై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పందించారు. తనను రెండు గ్రామాల ప్రజలు కలిసి సమస్యలు తెలిపారని చెప్పారు. కంపెనీ ఏర్పాటు చేసిన సమయంలో యాజమాన్యం ఏవైతే ప్రజలకు హామీ ఇచ్చిందో అవి నెరవేరలేదని అన్నారు. కంపెనీలకు తమ ప్రభుత్వం అనేక మౌళిక సదుపాయాలు కల్పించి సహకరిస్తుందని, తాము కూడా పయనీర్ కంపెనీ ని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేయలేదని చెప్పారు. రోడ్డు కెపాసిటీ ప్రకారం 30 టన్నులు బరువుతో వాహనాలు వెళ్లాలని గ్రామస్తుల డిమాండ్ న్యాయ బద్ధంగానే ఉందని అన్నారు. కంపెనీ యాజమాన్యం వేబ్రిడ్జి ఏర్పాటు చేసి అధిక లోడ్ తో వాహనాలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని, కంపెనీ కారణంగా రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తనకు కంపెనీ ప్రయోజనాల కంటే ప్రజల క్షేమమే ముఖ్యమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఈ విషయాలపై స్పష్టమైన హామీ ఇస్తే గ్రామస్తులు వాహనాలను విడిచిపెడతారని అన్నారు.

# మేట్‌ల్యాబ్‌పై గీతంలో అవగాహన సదస్సు

(7వ పేజీ నుంచి తరువాయి)

కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్‌లలో ఏవిధంగా ఉపయోగించాలో అవగాహన కలిగించేందుకు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులకు స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం గురువారం విశ్వ విద్యాలయంలో ప్రారంభించారు. గీతం సిఎస్ఇ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ మేట్‌ల్యాబ్‌లోని వివిధ సాధనాలను ఉపయోగించి సమాచార విశ్లేషణ లోతుగా ఏవిధంగా పరిశీలంచవచ్చో వివరించారు. గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ హాజరై ప్రసంగిస్తూ సాంకేతిక ప్రగతిపై అధ్యాపకులు నూతన ఆవిష్కరణల పై దృష్టి ఉంచాలని, పరిశోధనల ద్వారా ప్రగతిలో పాలు పంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేథ్ వర్క్స్ సంస్థ శిక్షణాధికారి ఎల్జాజాన్ హాజరై అధ్యాపకులకు దిశానిర్ధేశం చేశారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు త్వరలో కమిటీలు సంబంధించిన అంశాలు వివరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు, సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కృషి చేయాలని కోరారు. కూటమి కార్యకలాపాలలో పాల్గొనాలని అన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ వెస్ట్ ఇంచార్జ్ ప్రశాంతి, పార్టీ ముఖ్య నేతలు రామకృష్ణ ,శ్యామ్ ,సురేష్, వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రన్వేలను తలపిస్తున్న నేషనల్ హైవేలు..

(7వ పేజీ నుంచి తరువాయి)

మారింది. గతంలో రోడ్డు రవాణా వ్యవస్థలో ప్రయాణం కాలాతీతం కావడంతో జల, వాయు మార్గాలను ఉపయోగించుకునే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కేవలం 6 గంటల వ్యవధిలోనే రాష్ట్రాలను దాటేసే అత్యాధునిక, సౌకర్యవంతమైన హైవేలు వచ్చేసాయి. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉత్తరాంధ్రకు అత్యాధునిక హైవేలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతం నుంచి ఒరిస్సా, రాయపూర్ తో సహా మరికొన్ని రాష్ట్రాలకు కేవలం కొద్ది గంటల్లోనే చేరుకునే అవకాశం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, బైపాస్‌లు, ఫ్లై ఓవర్లకు సంబంధించి పనులు వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణ పనుల్లో స్పీడ్ పెంచారు. మూడు రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మీదుగా ఆరు లైన్లుగా ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండల పరిధిలో రోడ్డు నిర్మాణం పూర్తి కాగా, నేమ్ బోర్డులు, సైన్ బోర్డులు, సిగ్నల్ లైట్లు, సోలార్ లైట్లు, సీసీ కెమెరాల వంటి పనులు పూర్తయ్యాయి. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో ఎక్కడా మనుషులు, పశువులు దాటకుండా ఉండేందుకు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. అలాగే సబ్బవరం సమీపంలో చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం నేషనల్ హైవేను కలుపుతూ సింగిల్ ట్రంపెట్ ఫ్లైఓవర్ నిర్మాణం మినహా మిగిలిన పనులు కూడా పూర్తయ్యాయి. కేంద్రం ఐదేళ్ల క్రితం భారతమాల ప్రాజెక్టు ఫేజ్-1 కింద ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లను కలుపుతూ ఆరు లైన్లుగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించాలని కేంద్రం ప్రతిపాదించింది. 2021లో ఈ ఎక్స్‌ప్రెస్ వేకు సంబంధించి డీపీఆర్, భూసేకరణ, టెండర్ ప్రక్రియలు పూర్తయ్యాయి. ఏడీబీ నిధులు దాదాపు రూ.20 వేల కోట్లతో నిర్మించే ఈ వే పనుల్ని మొత్తం 18 ప్యాకేజీలుగా విభజించారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవేతో (రాజాపులోవ- రాయ్‌పూర్) సంబంధం లేకుండా కొత్తగా ఈ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే మొత్తం పొడవు 464 కిలోమీటర్లు కాగా, దీనికి ఎన్‌హెచ్-130 సీడీ నంబరు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 100 కిలోమీటర్లు కాగా,నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఒడిశాలో 240 కిలోమీటర్లు 11 ప్యాకేజీలు.. ఛత్తీస్‌గఢ్‌లో 124 కిలోమీటర్లు మూడు ప్యాకేజీలుగా నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో సబ్బవరం నుంచి పార్వతీపురం మన్యం జిల్లా ఆలూరు వరకు నాలుగు ప్యాకేజీలుగా పనులు జరుగుతున్నాయి. ఈ నాలుగు ప్యాకేజీలలో 'ఆలూరు-జక్కువ 1వ ప్యాకేజీ, జక్కువ-కొర్లాం 2వ ప్యాకేజీ, కొర్లాం-కంటకాపల్లి 3వ ప్యాకేజీ, కంటకాపల్లి-సబ్బవరం 4వ ప్యాకేజీ'గా విభజించారు. ఈ ఎక్స్‌ప్రెస్ వేలో సబ్బవరం నుంచి కొత్తవలస మండలం కంటకాపల్లి వరకు సుమారు 20 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని చెబుతున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే 2024 చివరి నాటికి నిర్మాణం పూర్తికావాల్సి ఉండగా.. అయితే కొన్ నికారణాల వల్ల ఏడాది ఆలస్యంగా 2025 డిసెంబరునాటికి పూర్తి అవుతుందని ఎన్‌హెచ్ఏఐ చెబుతోంది. ఈ ఎక్స్‌ప్రెస్ వేలో సబ్బవరానికి ఏడు కిలోమీటర్లు దూరంలో గులివిందాడ- చీపురువలస దగ్గర టోల్ ప్లాజ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే అందుబాటులోకి వస్తే విశాఖపట్నం- రాయ్‌పూర్ మధ్య దూరం 130 కిలోమీటర్లు, ప్రయాణ సమయం ఆరు గంటలు తగ్గుతుందని చెబుతున్నారు. మరోవైపు సబ్బవరం నుంచి షీలానగర్ వరకు సాగరమాల (పోర్టు కనెక్టివిటీ రోడ్డు) రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. రూ.950 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే భూసేకరణ పూర్తికాగా.. నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఈ రోడ్డు పూర్తి చేస్తే విశాఖలో భారీ వాహనాల రద్దీ పూర్తిగా తగ్గనుంది.

# నిందితుడు తప్పించుకోవడానికి వీలు లేదు..

(7వ పేజీ నుంచి తరువాయి)

వచ్చిన ఆయన పలు కేసులు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ మేరకు 2019 సంవత్సరంలో మండలంలోని అమలాపురం శివారు కాగిత నుంచి పాటిమీదకి వెళ్లే రహదారి మార్గంలో సత్తిపండు అనే వ్యక్తి హత్య గావించబడిన సంఘటనపై అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించిన ఎస్పీ పలు సూచనలు చేశారు. గతంలో పనిచేసిన పోలీస్ సిబ్బంది ప్రస్తుతం పని చేస్తున్న సీఐకే. కుమార్ స్వామి తో పాటు ఆ కేసు విషయంలో ఏ విధంగా దర్యాప్తు చేస్తున్నారనేది ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సీఐ కుమారస్వామి, ఎస్సై సన్నీ బాబు లకు పలు సూచనలు చేశారు. ఆంధ్ర తెలంగాణలో మిస్సయిన వ్యక్తులు వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించాలని సత్తిపండు ఇంటి పేరుతో ఉన్న వివరాలు సేకరించి, సేకరించిన వివరాల మేరకు సంబంధిత బంధువులను ఆరా తీసేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో ఈ కేసు విషయమై ఆయా పోలీస్ స్టేషన్లో వివరాలు సేకరించినట్లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ ఈ కేసులో నిందితులు తప్పించుకోడానికి వీలు లేదని ఎస్పీ అన్నారు. సత్తిపండు కేసు కు సంబంధించి పూర్తిస్థాయి రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఆ కేసు విషయంపై జరుగుతున్న దర్యాప్తు వివరాలు పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింతగా ఈ కేసును పూర్తి చేసేటట్లు ప్రత్యేక దృష్టి సారించాలని సిఐ కుమారస్వామికి ఆదేశించారు. స్టేషన్లో గంజాయి కేసు విషయమై పూర్తిస్థాయిలో చర్చించారు. జాతీయ రహదారిపై ప్రత్యేక నిఘాతో పనిచేయాలని తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోవడానికి వీలు లేదని అన్నారు. చట్టాల పట్ల ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇదే కాకుండా విద్యార్థుల్లో పూర్తిస్థాయిలో చట్టాల పట్ల అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు ఎస్ రాయవరం సిఐ ఎల్ రామకృష్ణ ఉన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

(7వ పేజీ నుంచి తరువాయి)

డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులపై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని, వీలైనంత వేగంగా సేవలందించాలని సూచించారు.

# నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండలంలోని శొంత్యాం సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతుల పనులు జరగనున్న దృష్ట్యా బీమన్నదొరపాలెం,రామవరం జి.ఎస్.అగ్రహారం, కణమాం, మామిడిలోవ, ఎన్.జి.అర్.పురం గ్రామాలకు శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. ఆ గ్రామాలలో గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

గోపాలపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

స్థానిక లక్కీ షాపింగ్ మాల్ దరి ప్రదాన రహదారి వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు ద్విచక్ర వాహనదారున్ని ఢీ కొట్టడంతో వాహనదారుడు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడు కొత్తపాలెం ఆదర్శనగర్ కు చెందిన ఉమ్మి వెంకట బాలాజీ (26) గా గుర్తించబడ్డాడు. ఇంజనీరింగ్ పూర్తిచేసి షిప్ యార్డ్ లో అప్రెంటీస్ గా పనిచేస్తున్నాడు. కార్పెంటర్ ఉమ్మి ఆదినారాయణ తన ఇద్దరు కుమారులను ఉన్నతమైన చదువులు చదివించారు. పెద్ద కుమారుడు ఉమ్మి వేణుగోపాలరావు డబ్ల్యూఎన్ఎస్ కంపెనీలో సత్యం కంప్యూటర్స్ లో పనిచేస్తున్నాడు. తన సోదరుడును దింపటానికి ద్విచక్ర వాహనంపై వచ్చి మృత్యువాత పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలం వద్దకు వచ్చి బోరును విలపించారు. కుమారుడు చనిపోవడంతో తండ్రి ఆదినారాయణ గుండెలవిసేలా ఏడుస్తూ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఎంతో కష్టపడి కార్పెంటర్ పనులు చేస్తూ తన కుమారులని ఉన్నతమైన చదువులు చదివిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. తండ్రికి ఆసరాగా ఉండవలసిన కొడుకు రోడ్డుపై విగతజీవిగా మారడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయాడు. సంఘటన స్థలం వద్దకు ట్రాఫిక్ సి ఐ శ్రీనివాసరావు ఎస్ ఐ లా అండ్ ఆర్డర్ ఎస్సై అప్పలనాయుడు సంఘటన స్థలం వద్దకు వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ బస్సును అదుపులోకి తీసుకున్నారు ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో రోడ్డు ప్రమాదం గురైన వ్యక్తిని శవ పంచనామా కోసం కేజీహెచ్ కు తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు మృతి

ఆనందపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గంభీరం వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడని స్థానిక సీఐ చింతా వాసునాయుడు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొట్టిపల్లి గ్రామానికి చెందిన చింతాడ రవి ఒక అపార్ట్ మెంట్లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు రవి ఇంటి వద్ద బయలుదేరి గంభీరం చేరుకున్నాడు. అక్కడ రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి ఆనందపురం వైపు వస్తున్న మోటార్ బైక్ బలంగా ఢీకొనడంతో రోడ్డుపై పడిపోయాడు. ఈ సంఘటనలో రవి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుమార్తె భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం ఎస్ఐ గంట్యాడ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సి ఎస్ ఆర్ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధి

గాజువాక,ఫిబ్రవరి06, ప్రభాతవార్త :

సి ఎస్ ఆర్ నిధులను వెచ్చించించి సంస్థ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ హెచ్ ఆర్ -డీజీఎం రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. జీవీఎంసీ 58వ వార్డ్ శ్రీరాంనగర్ గ్రామం నందు గ్రామ ప్రజల మంచి నీటి అవసరాల కోసం అవసరాల కోసం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బోర్ వెల్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ హెచ్ ఆర్ -డీజీఎం రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు తో పాటు ప్రతినిధులు కె . నాగరాజు,కె . శ్రీకాంత్ , ఎస్ వెంకటరమణ, ధర్మాల వేణు గోపాల రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 8:29 AM Page 1





## మార్కెటింగ్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన

నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పీఎం శ్రీ పాఠశాలల్లో ఒకేషల్ పరీక్షలో భాగంగా రిటైల్ మార్కెటింగ్ ప్రాక్టికల్ పరీక్షను రూబియా సుల్తానా గురువారం నిర్వహించారు. రూబి యా సుల్తానా విద్యార్థుల పోర్ట్ పొలియోలు, చార్ట్స్, రికార్డ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూర్తిరాజు, రిటైల్ మార్కెటింగ్ ఇన్స్ట్రక్టర్ మహేశ్వరి, ఎలక్ట్రానిక్స్ ఇన్స్ట్రక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాల పరిశీలన!

నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక పెద్ద బోధిగలం చెత్త సంపద కేంద్రాలను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంకా పూర్తికాని చెత్త సంపద కేంద్రాలను పూర్తి చేయాలని సర్పంచులు దానిపై చొరవ చూపాలని సూచించారు. మరమ్మతులు చేయాల్సిన షెడ్లు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఆయనతో పాటు సహాయ ఈవోపీఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## రబీ పంటలలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి..



నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం దొంకాడ, ముకుందరాజుపేట, గొడిచర్ల గ్రామాలలో క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. మండలంలో సుమారు రబీ కాలంలో వరి 110 ఎకరాలు, అపరాలు 1050 ఎకరాల్లో సాగు అవుతుందన్నారు. రబీ పంట కాలంలో వరిలో ఎకరానికి 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వేయవలెను. 50 కిలోల యూరియాకి 10 కిలోల వేపపిండి లేక 250 కిలోల తేమ కలిగిన మట్టిగాని కలిపి, 2 రోజులు నిల్వ ఉంచి వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుంది చెప్పారు. మొత్తం భాస్వరం ఎరువును దమ్ములోనే వేయాలి. పొటాష్ ఎరువులను ఆఖరి దమ్ములో సగం, అంకురం ఏర్పడే దశలో మిగతా సగాన్ని వేయాలి సూచించారు. అలాగే అపరాల్లో బూడిద తెగులు లేదా తుప్పుతెగులు ఆశించినపుడు లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున మాంకోజెబ్ లేదా 2 మిల్లీలీటర్ల చొప్పున హెక్సాకోనజోల్ కలిపి పిచికారీ చేయడం ద్వారా నియంత్రించుకోవచ్చు అన్నారు. పంట చివరి దశలో నీటి ఎద్దడి గమనించినట్లయితే ఎకరాకి ఒక కిలో పొటాషియం నైట్రేట్ (13-0-45) పిందె దశలో పిచికారి చేయడం ద్వారా నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ధాన్యం నూర్చిన రైతులు ఆర్ ఏస్ కే ద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరనీ పొందాలన్నారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఈఓ సత్యన్నారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు సురేంద్ర, రజిత, రైతులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం రైల్వే జోన్‌కు తీవ్ర అన్యాయం..

### వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ..

చోడవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రావాలన్నది ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమని వైయస్సార్సీపి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ పేర్కొన్నారు. కేంద్రం నూతనంగా ప్రకటించిన విశాఖ రైల్వే డివిజన్ ఏర్పాటు పట్ల ఆయన గురువారం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశాఖ రైల్వే డివిజన్ విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు వాల్తేరు డివిజన్‌గా ఉన్న పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి. కాగా నూతనంగా ఏర్పాటు అయిన విశాఖ రైల్వే డివిజన్ పట్ల ధర్మశ్రీ తన అసహనం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఒడిస్సా రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే విధంగా ఉందని విమర్శిం చారు. విశాఖ రైల్వే డివిజన్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పట్ల ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నూతన విశాఖ రైల్వే డివిజన్ ఏర్పాటు తల లేని మొండెంలా ఉందని వ్యాఖ్యానించారు. ఈ డివిజన్ ఏర్పాటుపై కేంద్రం సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తోందని పేర్కొన్నారు. దశాబ్దాల కాలం నుంచి విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ రావాలని ఎన్నో పోరాటాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వైసిపి కూడా దీనిపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. వైయస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 ఎకరాల భూమిని కూడా దీనికోసం సేకరించారని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగా రైల్వే శాఖకు కూడా బదలాయించారని పేర్కొన్నారు. కాగా తాజాగా జోన్ పరిధిని నిర్ణయిస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం విస్మయానికి గురి చేసిందని చెప్పారు. కాగా రైల్వే జోన్ కేటాయింపులో తీవ్రమైన అన్యాయం విశాఖ రైల్వే జోన్ కు జరిగిందని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. వాల్తేరు డివిజన్ లో ఉన్నటువంటి అరకు లోయతో సహా డివిజన్లో అధిక లాభాలు సాధించే కొత్తవలస-కిరండోల్ లైన్ ను మినహాయించి రాయగడ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న కొత్త డివిజన్లో చేర్చటం అత్యంత శోచనీయం అన్నారు. దీంతో విశాఖ రైల్వే జోన్ కు భారీగా ఆదాయం గండిపడుతుందన్నారు. కేకే లైన్ విశాఖ రైల్వే జోన్ పరిధిలోనే ఉండాలన్నది ఉత్తరాంధ్ర వాసుల చిరకాల వాంఛ అన్నారు. దీన్ని కేంద్రం తుంగలో తొక్కిందని విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ ఖరారులో తీరని ద్రోహం జరిగిందని వ్యాఖ్యానించారు. పూర్తిగా జోన్ స్వరూపాన్నే మార్చేసి ఒడిస్సా కు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కాగా సౌత్ రైల్వే జోన్ కు ఇంతటి అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో ఉన్న ఇచ్చాపురం సహా ఆదాయం వచ్చే పలు రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ జోన్లో ఉంచేలా కేంద్రం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. భౌగోళిక స్వరూపం అంతా ఉత్తరాంధ్రలోనే ఉన్నా ఉత్తరాంధ్రకు మొండి చేయి చూపుతున్న కూటమి నాయకులు నోరెత్తక పోవడం వారి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖ ఎంపీ భరత్ ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టుల సాధనలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఎద్దేవా చేశారు.



## అన్నవరం కల్లాల దగ్గర ట్రాక్టర్ గడ్డి దగ్ధం

చోడవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణ అన్నవరం శివారు తమటపు వారి కల్లాలు వెళ్లే సిసి రోడ్‌లో గురువారం గోతిరెడ్డి దేముడు నాయుడు రైతు తారువ గ్రామం నుండి వరి గడ్డి తీసుకు వస్తుండగా విద్యుత్ తీగలు తగిలి ప్రమాదశాత్తు ట్రాక్టర్ పై గడ్డి దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది వచ్చే లోపల పూర్తిగా గడ్డి కాలి పోయింది. ట్రాక్టర్ డ్రైవర్ ఈ ప్రమాదం నుండి తప్పించు కున్నాడు. ఇందులో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## పాకలపాడులో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గొలుగొండ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



పాకలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిం చిన దుర్గమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పిల్లి చిన్నోడు. లక్ష్మీ, గండబోయిన రాము, గండిబోయిన నూకాలమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవ కార్య క్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు,వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మికత సంతరిం చుకుంటుందన్నారు. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నైదాన నవీన్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, నాతవరం మండల నాయకులు ప్రగడ కృష్ణబాబు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాలు



అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగిం పు ఉత్సవాలు భాగంగా గురువారం మూడవరోజు ఆలయ మండపంలో సామూహింగా దంపతులిచే శ్రీ నగరేశ్వర స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిళ్వ నామార్చనలు, 108 మంది మహిళలు సుహెూసినీల పూజలు నిర్వహించారు. నీరాజనం మంత్రపుష్పం ఘనంగా జరిగాయి. ప్రతిష్ఠ జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు ఉపాధ్యక్షులు వుప్పల రవిరామ్ జవహర్, సహయ కార్యదర్శి గ్రంధి వి.వి.యుఎస్ మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ!

నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఆయన పరిసరాలను పరిశీలించి స్టేషన్ సిబ్బందితో కొంతసేపు మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఎక్కడా ఎటువంటి పరిస్థితులకు లోను అవకుండా చూసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అందుకు అవసరమైన అవగాహనను ప్రతి ఒక్కరిలో కల్పించే విధంగా ప్రయత్నించాలని సిబ్బందికి తెలియజేశారు. హైవే మొబైల్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. నేరాలకు సంబంధించిన పలు రికార్డుల ను పరిశీలించి గతం కంటే ప్రస్తుతం నేరాలు తగ్గిన పరిస్థితిని పరిశీలించిన ఆయన సీఐ కుమా రస్వామితో పాటు ఎస్సై సన్నీబాబు, సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గంజాయి సంబంధించిన కేసులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక నిఘాతో జాతీయ రహదారిపై పని చేయాలని ఆదేశించారు ఎస్.రాయవరం సిఐ ఎల్.రామకృష్ణ ఉన్నారు.



## సమాజంలో విద్యార్థులే కీలకం: ఎస్సై సన్నీబాబు



నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

సమాజంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు వారి వారి బాధ్యతలను గుర్తుకు తెచ్చుకొని ఆ బాధ్యతలు మేరకు నేరాలకు పాల్పడకూడదు అనే విధంగా ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలంటే విద్యార్థులు చాలా కీలకమైన వారని ఎస్సై సన్నీ బాబు అన్నారు. జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు సీఐకే. కుమారస్వామి నేతృత్వంలో గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాల నందు దిశ చట్టం ర్యాగింగ్‌కు పాల్పడకూడదు పాల్పడితే ఎటువంటి చట్టపరమైన చర్యలు, సైబర్ నేరాల పైన రోడ్డు ప్రమాదాల నివారణ పైన, రోడ్డు భద్రత విషయంలో ఎటువంటి నియమాలు పాటించాలి అనే విషయాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని గౌరప్రధమైన పద్ధతిలో గౌరవించినప్పుడు ఎదుటి వ్యక్తి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరని, ఆ విధంగా ప్రతి ఒక్కరం నడుచుకునేటప్పుడు తప్పుడుగా వ్యవహరించడానికి ఇష్టపడరని అన్నారు. సమాజంలో సైబర్ నేరాలు పెరిగాయని, ఆ సైబర్ నేరాలు పెరగకుండా తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని, అదే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సీనియర్లు జూనియర్లనే భావన లేకుండా ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా చదువుకోవాలని ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందజేయాలని 94407 96105 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ప్రధానంగా చట్టం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సలీమాతోపాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## నామినేటెడ్ పదవులు టీడీపీకే కేటాయించాలి

### జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబును కలిసిన అనకాపల్లి నాయకులు



అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు తెలుగు దేశం పార్టీ శ్రేణులకే కేటాయించాలని పార్టీ నాయకులు ఈ మేరకు గురువారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట వంటిదని అన్నారు. పొత్తులో భాగంగా ఎమ్మెల్యే సీటు జనసేనకు, ఎంపీ సీటు బీజేపీకు కేటాయించారని, అయినప్పటికీ అధిష్టానం నిర్ణ యాన్ని గౌరవించి ఎన్నికల్లో వారి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేశారని అన్నారు. అధికా రంలోకి వచ్చిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చిందని అన్నారు. తాము నిర్లక్ష్యానికి గురి అవుతున్నామనే ఆవేదన నాయకులు, కార్యకర్తలలో కనిపిస్తుందని అన్నారు. కీలక పదవులు టీడీపీకి లేనందున కనీసం నామినే టెడ్ పదవులైన తమకు కేటాయించాలని, అర్హత లేనివారికి పదవులు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తల అసంతృప్తిని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లాలని వీరు కోరారు. పార్టీ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, కోట్ని రామకృష్ణ దొర, కె.నారాయణరావు, గణేష్, నాగేశ్వరరావు, నాయుడు, శివ, కాశీ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగానికి గుప్త, నియోజకవర్గ బూత్ కన్వీనర్‌గా నరసింహమూర్తి..

ఎలమంచిలి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎలమంచిలి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు నియమించారు. మున్సిపల్ విభాగానికి మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, నియోజవర్గ బూత్ కన్వీనర్‌గా దూది నరసింహమూర్తి, వాణిజ్య విభాగానికి మూర్తిని నియమిస్తున్నట్లు తెలిపారు. మీరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలోని వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ప్రజల సమస్యలపై పోరాడుదాం అని తెలిపారు. పార్టీ అధ్యక్షులు అప్పచెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు.



## మహిళా పోలీసులు గస్తీ

నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు సీఐ ఎల్. రామకృష్ణ నేతృత్వంలో ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో మండలంలోని కాలేజీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాల్లో మహిళా కానిస్టేబుళ్లు ప్రత్యేక గస్తీతో నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంలో గస్తీ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు మహిళల భద్రతకు సంబంధించి విద్యార్థినులకు పలు సూచనలు చేస్తున్నారు. ఎవరికైనా ఎటువంటి పరిస్థితులు ఎదురైనా మీకు అందుబాటులో ఉంటామని గస్తీగా ప్రత్యేక వాహనంపై వెళ్లిన మహిళ కానిస్టేబుళ్లు విద్యార్థులకు తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల..

### స్వయం ప్రతిపత్తి హెూదాలో పరీక్షా ఫలితాలు విడుదల..

ఎలమంచిలి,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ప్రభుత్వ పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాక్ అటానమస్ స్వయం ప్రతిపత్తి హెూదా పొందిన తర్వాత జరిగిన మొదటి సెమిస్టర్ ఫలితాలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ పి చంద్రశేఖర్ విడుదల చేశారు. గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 1987లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించింది ఇది ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలోని అగ్రశ్రేణి కళాశాలలో ఒకటి ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అనుబంధంగా ఉంది. స్వయం ప్రతిపత్తితో పరీక్షా పత్రాలను తయారుచేసి పరీక్షలను నిర్వహించి మొట్టమొదటిసారిగా ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## వాసుపల్లి శివాజీ తన పదవికి రాజీనామా.!

నక్కపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

జాతీయ మత్యకార సంఘం (నాఫ్) మండల శాఖ అధ్యక్ష పదవికి రాజయ్యపేట గ్రామానికి చెందిన వాసుపల్లి శివాజీ గురువారం రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాన్ని నాఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజుకి వాట్సప్ ద్వారా తెలియజేసినట్లు శివాజీ స్థానిక విలేకరులకు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేయడం జరిగిందని చెప్పారు.

## కార్మికులందరూ ఈ శ్రమ కార్డు చేయించుకోండి

చోడవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



వివిధ రంగాల్లో గల కార్మికులందరూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ శ్రమ కార్డు విధిగా చేయించుకోవాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి.సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం చోడవరం సాయిరాం టైల్స్‌లో పలువురు కార్మికులకు ఈ శ్రమ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ శ్రమ కార్డు కలిగిన వారు ప్రమాదవశాత్తు మరణిస్తే కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాదన్నారు. అలాగే 60సం.లు దాటిన వారికి నెలకు రూ.3వేలు చొప్పున పెన్షన్ కూడా అందజేస్తారని తెలిపారు.కాబట్టి కార్మికులందరూ ఈ శ్రమ కార్డు చేయించుకోవాలని సూచించారు.

## రెండవ రోజు కొనసాగిన పైనీర్ (అన్ రాక్) కంపెనీలో ఆందోళన

### ఖాళీ లారీలను వదిలిపెట్టడంతో కాస్త ఉపశయనం

మాకవరపాలెం, జనవరి 6, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం పయనీర్ అల్యూమినియం కంపెనీకి ముడిసరుకు తరలించే ఆహారాలను రెండు రోజులుగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రెండవ రోజు బుధవారం ఆంధ్ర కారులు కాస్త ఉపశయనం కల్పించారు. దీనిలో భాగంగా కాళీ లారీలను వదిలిపెట్టడం జరిగింది. ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహించుతున్న శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం ఉదయం ట్రాన్స్పోర్ట్ లారీల యాజమాన్యం ఆందోళనకారాలతో చేసిన చర్చలు ఫలితంగా ఖాళీగానే విడిచిపెట్టినట్లు రామునాయుడు తెలియజేశారు. సెట్టిపాలెం జడ్ గంగవరం భీమబోయినపాలెం ప్రజలకు మద్దతుగా మండలంలోని పలువురు నాయకులు సంఘీభావం తెలియ దేశాలు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై.పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు జోగుపాత్రుడు, యర్రంశెట్టి వెంకటరమణ, అడిగర్ల శ్రీనివాసరావు, దుంగలరమణ బిజెపి నాయకులు రాంబాబు, జనసేన పార్టీ నాయకులు కర్రీ సురేష్, తదితరులు సంఘీభావం తెలియజేశారు. కసింకోట మండలం తాళ్లపాలెం సమీపలో ఉన్న శిధిలమైన వంతెనను టిడిపి నాయకులు సందర్శించి, రాబోయే ప్రమాదాన్ని గుర్తించారు. పైనీర్ అల్యూమినియం కంపెనీకి బాక్సైట్ నిజాన్ని భారీ వాహనాలతో తరలించడం వలనే వంతెన ప్రమాదంలో పడింది అన్నారు. తాళ్లపాలెం మాకవరపాలెం ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో శిధిలమైపోయిందన్నారు. అంతేకాకుండా రాత్రి సమయాలలో భారీ వాహనాలు తిరగడం వలన తరచూ ప్రమాదాలకు గురై, 20 మంది ప్రాణాలు బలిగొన్నట్లు టిడిపి నాయకులు దుయ్యపట్టారు. ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న సర్పంచులు రామునాయుడు, నందకిషోర్ మాట్లాడుతూ ప్రధానమైన డిమాండ్లను పయనీర్ అల్యూమినియం కంపెనీ యాజమాన్యం తీర్చేవరకు, ఆందోళన విరమించే ప్రసక్తే చెబు తున్నారు. కాగా వాహనాలను అడ్డగించిన ఆందోళనకారులతో నర్సీపట్నం డీస్పీ రాత్రివరకు చర్చలు జరిపారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని విజయవాడలోని ఎమ్మెల్యే సందరపు విజయ్ కుమార్ కలిసారు. ఈ సందర్భంగా ఎలమంచిలి రోడ్లు విస్తీర్ణ నియోజకవర్గంలోని అన్ని రోడ్లను వెంటనే అవసరం మేరకు వెడల్పు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

## చెట్టుపల్లిలో ఐశ్వర్యంబికా సహిత అనంతేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం



నర్సీపట్నం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐశ్వర్యంబికా సహిత అనంతేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ మహెూత్సవానికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన యాగశాలలో ఆయన పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ, నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, నాయకులు భేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ నూట్రీషనల్ వర్క్ షాపుకు ఎంపికైన అబ్బు

నర్సీపట్నం,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త




పాటియాలా పంజాబ్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జరుగుతున్న ఆస్ఈసీ స్పోర్ట్స్ న్యూట్రిషనల్ వర్క్ షాపులో పాల్గనడానికి నర్సీపట్నంకు చెందిన శాప్ కోచ్ అబ్బు వెళ్లారు. ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు అక్కడే కోచింగ్ వర్కు షాపులో ఉంటారు. దీనికి ఆల్ డియా నుండి 26 మంది వరకు ఇతర రాష్ట్రాల నుండి నేషనల్ ఇంటర్నేషనల్ అర్జున అవార్డీస్ కూడా పాల్గొంటారు. స్పోర్ట్స్ క్రీడాకారులకు ఇచ్చే నూట్రిషనల్ ఫుడ్ విటమిన్స్ ఆహార పద్ధతులు ఒలింపిల్స్ స్థయి స్పోర్ట్స్ వారికి ఇచ్చే విధంగా వర్క్ షాపు నిర్వహించి ఎక్సమినేషన్స్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనికి అబ్బు సెలక్ట్ అయి వెళ్లారని నింజాస్ అకాడమీ సీనియర్ కోచ్ శేఖర్ తెలిపారు.

## పేట పార్కులో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..

పాయకరావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ఇక్కడి జాతీయ రహదారి సమీపంలో గల అంబేద్కర్ పార్క్‌లో గత మూడు రోజుల క్రితం సంభవించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం సంఘటనలో విధ్వం సానికి పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సారధ్యంలో మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు సహా ఆ పార్టీ నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి ఇక్కడి అంబేద్కర్ పార్కులో విధ్వంసానికి గురైన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి చలించిపోయిన ఆపార్టీ శ్రేణులు ఆందోళన చెందారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త కంబాల జోగులు, మండల వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావుల ఆధ్వర్యంలో భరత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు మద్దతుగా కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంబాల జోగులు సహా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసానికి పాల్పడిన నిందుతులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ మేరకు వైసిపి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలి వెళ్ళి ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంకా సూర్యనారాయణ,సీనియర్ నాయకులు దనిశెట్టి బాబూరావు,జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ మాజీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా,ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనువాస్, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు,పట్టణ శాఖ అధ్యక్షులు దనిశెట్టి మహేష్,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు రెండు రోజులు మంచినీటి సరఫరా బంద్

అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

శారదానదిలో నీరు కలుషితం అయిన కారణంగా ఈ నెల 7,8 తేదీల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ సూరిశెట్టి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మపాల హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నీరు రంగుమారడం గమనించడం జరిగిందని అన్నారు. గోవాడ చక్కెర కర్మాగారం యాజమాన్యం శుద్ధి చేయకుండా రసాయనాలను నదిలో వదలడం వలన ఈ సంక్షోభం ఏర్పడిందని తెలిపారు. కుళాయిలు రాని కారణంగా ప్రత్యామ్నాయంగా మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నీటిని శుద్ధి చేసిన తర్వాత తిరిగి ఆదివారం నుంచి యధావిధిగా ప్రజలకు మంచినీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. మంచినీటి ట్యాంకర్లు అవసరమైన వారు 8978486139, 8247066778, 7386957240, 9948078503 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

## కరకవలస రహదారికి నిధులు మంజూరు చేయండి

ముంచింగిపుట్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త



మండలంలో గల కొల్లాపుట్టు పంచాయితీ పరిధి కరకవలస గ్రామానికి రోడ్డు సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డు మంజూరు అయిందని చెప్పారు. కానీ నిధులు జాప్యం కావడంతో ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టలేదు. ఎన్నో మార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు రోడ్డు సమస్య కోసం వినపిస్తున్న స్పందించటం లేదని గ్రామస్తులు వాపోయారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే మట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామ ప్రజల అత్యవసర, నిత్యవసర పనులకు రోడ్డు సౌకర్యం కల్పిస్తారని వేడుకుంటున్నారు.

## డోకులూరు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పాడేరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ గురువారం పాడేరు మండలం డోకులూరు లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాలకు చేరేసరికి, కొంతమంది విద్యార్థులు ఆరు బయట తిరగడాన్ని చూసి విద్యార్థులను ప్రశ్నించగా సరైన సమాధానం లేదు. వెంటనే వార్డెన్ ను పిలిపించి సంజాయిషీ కోరారు. వార్డెన్ సంజాయిషీ పట్ల అసంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ వార్డెన్ పి.సింహాద్రిని సస్పెండ్ చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం 7, 8, 9 తరగతుల విద్యార్థుల విద్యను పరిశీలించారు.వారికి పలు రకాల ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా బేస్ లైన్ పరీక్షల్లో వారికి కేటాయించిన గ్రేడ్లపై ఆరా తీశారు. అందుకు ఆయా తరగతుల ఉపాధ్యాయులు సరైన సమాధానం చెప్పలేక నీళ్ల నమిలారు. బేస్ లైన్ గ్రేడ్ ఆధారంగా విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో విఫలమైన ఆయా క్లాస్ టీచర్లను మండలంలోని వారికి షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ మెడికల్ లీవ్ లో వెళ్తున్న ఇంగ్లిష్ టీచర్ వల్ల ఆంగ్ల విద్యా బోధన కుంటుపడుతున్న విషయాన్ని గమనించిన కలెక్టర్ సదరు ఇంగ్లిష్ టీచర్ రామ్‌సాగర్‌ను మెడికల్ బోర్డుకు రిఫర్ చేయాల్సిందిగా ఆదేశించారు.

## వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు మోసం: కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం..

పాడేరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం గొల్లేరు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను కోరారు. ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని దావోస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పేరబత్తుల రాజశేఖర్ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం గోటేరు గ్రామంలో ఇంటింటా తిరిగి రాష్ట్ర జిసిసి ఛైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓట్లను కోరారు. ఛైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షులు రాజశేఖర్ బిజెపి టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పాడేరు మెడికల్ కళాశాలలో పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ

పాడేరు,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ డా.హేమలత దేవి మాట్లాడుతూ ఎంబిబిఎస్ విద్య ఒత్తిడితో కూడి ఉంటుందని యోగా ధ్యానం ఆవశ్య కత ఎంతైనా అవసరమని చెప్పారు. ఏకాగ్రత క్రమ శిక్షణ ధైర్యం వంటి లక్షణాలు అలవాటు అవుతాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందని యోగ గురువు పతంజలి శ్రీనివాస్ తెలిపారు.

## గర్భిణీల ఆరోగ్య సంరక్షణకు కార్యకర్తల అవగాహన..

కొయ్యూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు ప్రీ డెలివరీ (ప్రసవం) ఆరోగ్యకరంగా అయ్యేందుకు ముందస్తు జాగ్రత్త లతో పాటు, ఆహార ఆరోగ్య విష యాలపై తగిన అవగాహన కల్పిం చాలని ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి అన్నారు. మండలంలోని మర్రిపాలెం, కంతారంల సెక్టార్ సమావేశం గదబపాలెంలో గురువారం పిఓ విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య కర్తలతో మాసంతర సమావేశంలో పిఓ మాట్లాడుతూ ప్రీ స్కూల్ షెడ్యూల్ వివరిస్తూ రైమ్స్నేర్పించటం, ఇతర ఆరోగ్య విషయాలపై అవగాహనపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో ఉన్న గర్భిణీలకు ఇంటింటికీ వెళ్లి వారి జీవన శైలిపై ఏ ఆహార పదార్థాలతో పోషకాలు అందుతాయనేది వారికి అవగాహన కల్పించాలని సూచించారు. డెలివరీకి ముందుగానే స్థానిక పి హెచ్‌సిలో బర్త్ హమ్‌లో చేరి సురక్షిత డెలివరీ పొందాలని తెలియజేయాలని ఆమె తెలిపారు. రైమ్స్ మరియు ఆరోగ్య విషయాలపై వారందరికీ ట్రైనింగ్ ఇవ్వటం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీతా, కనక మహాలక్ష్మి, కొండమ్మ, బాలమణి,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బిపిసి శేఖర్, హెల్త్ శాఖ నుంచి ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ చిట్టింపాడు ఎంఎస్ కె పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త

ఈ నెల 7 వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి ఎన్ ఏం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జి.మాడుగుల సబ్ స్టేషన్‌లో 11 కేవీ కొక్కిరాపల్లి ఫీడర్ మరమత్తులు నిమిత్తం కొక్కిరాపల్లి ,పాలమామిడి,గెమ్మెలి, వంజరి, లువసింగి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. పాడేరు సబ్టేషన్ లో 11కేవీ బొక్కెళ్ల ఫీడర్ మరమత్తులు నిమిత్తం బరిసింగి, ఇరడాపల్లి, కించూరు, డోకులూరు, వనజంగి గ్రామాలూకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా. పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి ఎన్ ఏం అప్పారావు తెలిపారు.

## విద్యలో నైపుణ్యత పెంపొందించుకోవాలి..

కొయ్యూరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త



పాఠశాలలో విద్యార్థులు తాము చదివే విద్యతో పాటు మానసిక, ఆరోగ్యం కలిగి విద్య పట్ల తగిన నైపుణ్యత కలిగి ఉన్ననాడే ఉన్నత చదువులు సాధించగలరని పాజిటివ్ హెల్త్ కేర్ సెంటర్ నుంచి ప్రముఖ సైకాలజిస్ట్ బి.ఉమామహేశ్వరి స్టీల్ సీటీ లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ పి కె ఎం లక్ష్మీ అన్నారు.మండల విద్యా శాఖ అధికారి రాంబాబు, కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివిన పూర్వపు విద్యార్థి పి. సత్యానందం, పి. సత్యనారాయణ లు ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యార్థులు మానసికత, విద్యా నైపుణ్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ సైకాలజిస్టు బి.ఉమా మహేశ్వరరావు,పి.కే లక్ష్మీ మరియు గౌతమ్ సుమ మాట్లాడుతూ -పిల్లలు మానసిక వికాసం, నడత పరీక్షలు సంసిద్ధత వంటి విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకు అవసరమైన పలు అంశాలపై, వివిధ రకాల సబ్జెక్టులపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతినిధి మరియు ఈ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి పాలపర్తి సత్యనందం, పాలపర్తి సత్యనారాయణ లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, లయిన్స్ క్లబ్ నుంచి ప్రసిడెంట్ పి కె ఎం లక్ష్మీ, గౌతమ్ సుమ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులే కీలకం : జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ



పాడేరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. పంచా యతీలను ఆదర్శ పంచాయతీలకుగా తీర్చిదిద్దాల న్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలా ల్లో ఆకాంక్ష పంచాయతీల సర్పంచులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి హుకుంపేట మండలం మఠం, తీగల వలస, తడిగిరి, ఘట్టుజోరు, మఠం, గడికించుమండ, పాడేరు మండలం కిండంగి, మినుములూరు, గుత్తులపుట్టు, డోకులూరు, కాడెలి, జి. మాడుగుల మండలం పెదలోచలి, పంతాల, గడుతూరు, సుర్మతి, కుంబిడిసింగి గ్రామాల సర్పంచులను ఈనెల 12న విజయవాడలో జరుగుతున్న ఆకాంక్ష పంచాయతీల సర్పంచుల సమావేశానికి పంపిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై చర్చించాలని సూచించారు. ఆకాంక్ష జిల్లాలో విద్య, వైద్యం, పోషకాహారం, వ్యవసాయం, రహదారి సదుపాయాలు కల్పనకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. వికసిత పంచాయతీలకు ప్రభుత్వ పథకాలు పొందడానికి అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, ఈఓపిఆర్‌డిలు, నీతి అయోగ్ కో-ఆర్డినేటర్లు జి. నారాయణ రెడ్డి, స్పీచ్ చైతన్య రెడ్డిసచివాలయం, కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధికి ప్రణాళికలు



పాడేరు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త

పర్యాటక గమ్యస్థానాలు అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చలి అరకు ఉత్సవం 2025లో పాల్గొన్న అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేసి సంబంధిత గ్రామాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీరాజ్, అటవీశాఖ, గిరిజన చట్టాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు.పర్యాటకులు గిరిజన ఆవాసాల్లో (హోమ్ స్టే) ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాడేరు, రంపచోడవరం, చింతూరు డివిజన్లలోని పర్యాటక ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పించాన్నారు. ఏజెన్సీలో అడ్వంచర్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాలకు రహదారులు, విద్యుత్తు సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో కళాకారులను గుర్తించాలని చెప్పారు. అనంతరం జనవరి 31,నుండి మూడు రోజుల పాటు అరకువ్యాలీలో నిర్వహించిన చలి అరకు ఉత్సవాలపై అధికారుల స్పందనను అడిగితెలుసుకున్నారు. వచ్చే సంవత్సరం ఎటు వంటి లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తామన్నారు. అనంతరం అధికారులకు జ్ఞాపికలను అందజేసారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.ఎఫ్.ఓ, పి.వి.సందీప్ రెడ్డి, డి. ఆర్.ఓ.కె.పద్మలత, డి.ఆర్.డి.ఏ. పిడి. వి.మురళి, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్ వివిద శాఖల అధికారులు, ఎంపిడిఓలు, తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## అడగకుండానే మహిళా సంఘాలు ఖాతాల్లో రూ.40 లక్షలు

### గగ్గోలు పెడుతున్న మహిళలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మహిళా సంఘ సభ్యులు అడగ కుండానే రెండు సంఘాల్లో రూ.40 లక్షలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ కావడంతో గగ్గోలు పెడుతున్నారు. రేపు వారి ప్ర మేయం లేకుండా అవే సొమ్ములు తిరిగి మళ్లిస్తే వడ్డీ, కొత్తగా అప్పు నష్టపోతామని గగ్గోలు పెడుతున్నారు. నిభందనలు ప్రకారం సంఘ సమావేశంలో అప్పు కోసం తీర్మానం చేసి వి.ఓ.ఏ ద్వారా సీసీ, ఏ.పి.యంలకు సభ్యులమంతా కనిపించి బ్యాంకు వెళ్తామన్నారు. అక్కడ బ్యాంక్ మేనేజర్ సభ్యులు అందరినీ ఫోటోలు, సంతకాలు, వేలిముద్రలను పరిశీలించి రుణాలను మంజూరు చేయాల్సి ఉందని దూసరపాము పంచాయితీ సుబ్బంపాడు వి.ఓలో గల అరుణ, స్రవంతి మహిళా సంఘ సభ్యులు గురువారం వెలుగు సీసీల విచారణలో వెల్లడించారు.. అరుణ, స్రవంతి గ్రూపులకు సంఘం అనుమతి లేకుండా ఒక్కో గ్రూపుకు రూ.20 లక్షలు వారి ఖాతాతో రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు వారు జనవరి 31 తెదీన వేయడం జరిగింది. ఫిబ్రవరి 4 తేదీన బ్యాంకులో అప్పు కట్టడానికి మహిళ వెళ్ళగా అసలు విషయం తెలియడంతో వెలుగు ఏ. పి. యం కు తెలిపారు. దీనిపై ఐదుగురు సీసీ లు విచారణ నిర్వహించారు. అరుణ సంఘంకు చెందిన 10 మంది సభ్యుల్లో ముగ్గురు మాత్రమే గ్రామాల్లో ఉన్నారు. ఏడుగురు జీవనోపాధి నిమిత్తం వలసలు వెళ్లినట్లు విచారణలో తెలిపారు. పెదపూడి బుజ్జమ్మ తాను 2022 సం.లో తీసుకొన్న అప్పు రూ.4.44 లక్షల ఋణంలో రూ.1.48,300లు రాజవొమ్మంగి బ్యాంకులో జమ చేయడానికి వెళ్ళగా, అప్పటికి నాలుగు రోజులు రూ. 20 లక్షలు రుణాన్ని ఇచ్చినట్లు ఉందని సీసీ లక్ష్మీ నారాయణ ముందు వెల్లడించింది. గతంలో అప్పు చెల్లించిన తరువాత అప్పు ఇచ్చేవారని మాకు తెలియకుండా ఎలా అప్పు ఇచ్చారని చిట్టుమూరి. పెంటమ్మ అన్నారు. వి. ఓ తీర్మాణం లేకుండా సీసీ, ఏ. పి. యం అనుమతి లేకుండా ఇచ్చిన అప్పు అధిక వడ్డీ భారమని జల్లు జ్యోతమ్మ అన్నారు. స్రవంతి గ్రూపు ప్రెసిడెంట్, సెక్రటరీ స్థానికంగా లేరని మహిళలు వెల్లడించారు. విచిత్రమేమిటంటే ఇందిర గ్రూపు రుణాలను పూర్తిగా చెల్లించగా నేటికీ వారికి ఋణం లేదు. 13 మంది మహిళలు వద్ద లిఖిత పూర్వకంగా సీసీ లు తీసుకొన్నారు. బ్యాంక్ లో పుస్తకాలకు ప్రింటింగ్ వేయడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్యాంకు పరిధిలో రుణాలపై సమగ్ర విచారణ జరుపాలని మహిళా సభ్యులు కోరుతున్నారు. ఏ. పి. యం వారికి విచారణ వివరాలను తెలుపుతామని సీసీ లక్ష్మీ నారాయణ అన్నారు. ఆన్ లైన్ అప్పులు, మోసాలకు గురి కావద్దని చెబుతూ ఒక వైపు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. అనుమతి లేని లక్షల ఋణం వలన ఎవరికి లబ్ది అనే విషయంపై సమగ్ర విచారణ చేయాలని మహిళలు ముక్తకంఠంతో సీసీలను కోరారు. తాను మేనేజర్ తో చెప్పి రుణాలను మంజూరు చేయించానని సభ్యురాలు నూకరత్నం అన్నారు. ఈకార్యక్రమంలో విఓ సూర్యాకాంతం,సీసీలు లక్ష్మినారాయణ, లింగమ్మ, రామకృష్ణ, కళ్యాణ చక్రవర్తి, పీసా కమిటీ వైస్ చైర్మన్ కనిగిరి రాజబాబు, సుబ్బారావు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు పాఠశాలలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తనిఖీలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలంలో గల లాగరాయి గ్రామ ఎంపిపి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, చెరుకుంపాలెం ఎంపిపి పాఠశాలలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ గురువారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. విద్యార్థులు హాజరు ప్రకారం పాఠశాలలో ఉన్నవారిని చూసారు. పదోతరగతిలో వెనుకబడిన విద్యార్థులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారంతా ఏ గ్రేడ్‌కు చేరేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూనవరం సిహెచ్సిలో గుండె నొప్పికి ఉచిత వైద్య సేవలు..!

### అందుబాటులో 50 వేల విలువైన టెనిస్ట్ ప్లేజ్ ఇంజక్షన్ -సూపరింటెండెంట్ డా.కే.మహేష్‌బాబు

కూనవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గుండె నొప్పికి సంబంధించి ఉచిత వైద్య సేవలు అందు బాటులోకి ఉన్నట్లు కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా.కె.మహేష్ బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లా డారు. గుండె నొప్పికి గురైన వారు వెంటనే కోతులగుట్ట ఆసుపత్రికి వచ్చినట్లయితే ఈసిజి పరీక్షలు వెంటనే నిర్వహిస్తామన్నారు. అవసరమైన వారికి రూ.50 వేల విలువైన టెనిస్ట్ ప్లేజ్ ఇంజక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఎటపాక మండ లంలోని ఓ వ్యక్తికి గుండె నొప్పి రావడంతో కోతుల గుట్ట సిహెచ్సి కి బంధువులు వెంటనే తీసుకు వచ్చారని అతనికి రూ.50 వేల విలువైన టెనిస్ట్ ప్లేజ్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశంతో అతని ప్రాణాలు కాపాడగలిగామని తెలిపారు. ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉండడంతోనే ఆ వ్యక్తి ప్రాణాన్ని కాపాడగలిగామని అన్నారు. గుండె నొప్పికి సంబంధించిన ఇంజక్షన్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. కూనవరం, వర రామచంద్రాపురం, ఎటపాక, మండలాలలోని గుండె సమస్యలతో బాధపడేవారు ఉన్నట్లయితే వెంటనే కూనవరం సిహెచ్సికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ కె.మహేష్ బాబు తెలిపారు.

## హవ్వ.....రోడ్డు తవ్వేసారు

### కోర్టు ఆదేశాలు కూడా ఖేఖాతర్ -రెచ్చిపోతున్న కూటమి నాయకులు



అనకాపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గ్రామాలలో కూటమి నాయకులు రెచ్చిపోతున్నారు. తమ స్వలాభం కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్న లెక్క చేయడం లేదు. ప్రజలకు, రైతులకు ఇబ్బంది కలుగుతున్నా లెక్క చేయకుండా రహదారిని తవ్వేసారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, ప్రజల రాకపోకలకు అడ్డంకులు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతోనో లేక రాజకీయ దురుద్దేశ్యంమో తెలియదు కానీ రామాపురం కూటమి నాయకులలో కొందరు రోడ్డును అడ్డంగా యంత్రాలతో గోతులు తీసివేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదే రహదారి విషయంలో గతంలో పలువురు కోర్టును ఆశ్రయించారు. పిసినికాడ గ్రామంలోని సర్వే నంబరు 43, 47/1ఎ, 1బి, 1సి, 1డిలలో ఉన్న రహదారిని పరిరక్షించాలని కోర్టు మధ్యంత ఉత్తర్వులు కూడా జారీచేసింది. సదరు రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు కలుగజేయకూడదని, ఎవరైనా కలుగజేస్తే చట్ట ప్రకారం సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికి కూటమి నాయకులు కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయక రోడ్డును అడ్డగించి గోతులు తవ్వి, మట్టి కుప్పలు వేసి రాకపోకలు నిలిపివేశారు. దీని వెనుక కూటమి పార్టీల నాయకుల హస్తం ఉందా ? కోర్టు ధిక్కారణ అవుతుందని తెలిసి మరీ బరి తెగించడం వెనుక కారణాలు తెలియాల్సి ఉంది ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు స్పందిస్తారా? పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఇందుకు కారకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత / హామీదారులు: 1) మెస్సర్స్ S P ఫుడ్స్, ఫ్లాట్ నెం 102, క్రింది అంతస్తు, శ్రీ మణికంఠ ఆర్కేడ్, నరసింహనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ కటిపోము పవన్ కళ్యాణ్, తండ్రి: కటిపోము అప్పలరాజు, డోర్ నెం. 29 17 14/2, గొల్లలపాలెం, రామాలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు. 3) శ్రీ కటిపోము అప్పలరాజు, తండ్రి: కె. అప్పారావు, డోర్ నెం. 29 17 14/2, గొల్లలపాలెం, రామాలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు, వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ.3,14,211.85/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 29-11-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 04.02.2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, స్టీల్‌ప్లాంట్ బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ.3,14,211.85/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, అల్లీపురం వార్డు, ఎస్‌బిఐ కాలనీ, ప్రకాశరావుపేట, టి.యస్. నెం. 1673/1P, డోర్ నెం. 29-44-12, మొత్తం 236.95 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 33.85 చ॥గ॥ (24.48 చ॥గ॥ మరియు ఉమ్మడి ఏరియా 9.37 చ॥గ॥) వాటా స్థలంతో అందులోని బిల్డింగ్‌లో 450 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తులోని మధ్య పోర్షన్. హద్దులు: తూర్పు: అచ్యుతరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. టైటిల్ హోల్డర్: కటిపోము అప్పలరాజు.

తేది: 04-02-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. బలిరెడ్డి వెంకట రమణ, తండ్రి: బలిరెడ్డి అప్పారావు, 12 134/ఎ, సత్య నగర్, సాయి గణేష్ అపార్ట్‌మెంట్, పెందుర్తి మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. జి. జనార్ధన రాజు, శ్రీ చైతన్య ట్రావెల్స్, 43 20 44, దొండపర్తి, టీయస్ఆర్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530060.

డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, చినవాల్తేర్ బ్రాంచ్ నుండి బలిరెడ్డి వెంకట రమణ మరియు జి. జనార్ధన రాజు గార్లు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| OSL - సిండ్ మార్టుగేజ్ - BR అకౌంట్ నెం. 35827830000278 | రూ. 26,00,000/- తేది: 04.03.2015 | రూ.9,41,539.58 | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29-01-2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 9,41,539.58/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

అసెట్ ఐడి: 400010820472, డాక్యుమెంట్ నెం. 4188/2013: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, పెందుర్తి యస్.ఆర్.ఒ. పరిధి, రాజయ్యపేట గ్రామం మరియు పంచాయితీ, యస్.నెం.68/2 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 0.54 సెంట్లులో 80 చ॥గ॥ లేదా 66.89 చ॥మీ॥ల స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: సక్కా అప్పలనాయుడు యొక్క భూమి, దక్షిణం: ఉగ్గిన అప్పలనాయుడు మరియు ఇతరుల యొక్క భూమి, పడమర: కొనుగోలుదారుని స్థలంతో ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: ఈతంశెట్టి జగ్గారావు మరియు ఇతరుల యొక్క భూమి.

డాక్యుమెంట్ నెం. 4191/2013: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, పెందుర్తి యస్.ఆర్.ఒ. పరిధి, రాజయ్యపేట గ్రామం మరియు పంచాయితీ, యస్.నెం.68/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ. 0.49 సెంట్లులో 533.6 చ॥గ॥ లేదా 446.158 చ॥మీ॥ స్థలంతో అందులోని ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు. హద్దులు: తూర్పు: కొనుగోలుదారుని యొక్క భూమి, దక్షిణం: ఉగ్గిన అప్పలనాయుడు మరియు ఇతరుల యొక్క భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఈతంశెట్టి జగ్గారావు మరియు ఇతరుల యొక్క భూమి. టైటిల్ హోల్డర్: శ్రీ బలి రెడ్డి వెంకట రమణ.

తేది: 03-02-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# రేపు చెట్లతాండ్రలో భీష్మ ఏకాదశి పండగ



## అయ్యవారికి చాలు అరటి గెలలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం పరిసర ప్రాంత ప్రజలకు భీష్మ ఏకాదశి అనగానే చెట్లతాండ్ర అరటి గెలల పండగ అందరికీ గుర్తొస్తోంది. భీష్మ ఏకాదశి పర్వదినాన శనివారం నుంచి చెట్లతాండ్ర గ్రామంలో పరవస్తు అయ్యవారు (లక్ష్మీ నరసింహస్వామి) ఆలయ ప్రాంగణంలో అరటి గెలలు పండగ వైభవంగా నిర్వహిస్తారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశారు. సుమారు 150 ఏళ్ల క్రితం పరవస్తు చిన్నయ్యసూరి వంశానికి చెందిన పరవస్తు అయ్యవారు చెట్లతాండ్ర గ్రామానికి చేరుకున్నారు. అందరితో కలివిడిగా ఉండి అందరి సమస్య తీర్చేవారు. ఆయన ఇక్కడ ఆశ్రమాన్ని స్థాపించి లక్ష్మీనరసింహస్వామిని పూజించేవారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన పానకానికి వినియోగించే అరటిపళ్ల గెలలను సమర్పించేవారు. గ్రామంలో అయ్యవారు సమాధి అయిన తర్వాత ఆ ప్రదేశంలో భారీ వృక్షం ఏర్పడింది. భీష్మ ఏకాదశి నాడు పరావస్తు అయ్యవారిని దర్శించుకుంటే అంతా శుభమే జరుగుతుందని ఇక్కడ భక్తుల విశ్వాసం. లక్ష్మీనరసింహస్వామికి అరటిగెలలను సమర్పిస్తుంటారు. వేలసంఖ్యలో అరటి గెలలను ఆలయ ప్రాంగణంలో కట్టి భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. ఈఆలయ ప్రాంగణం అరటి గెలలు పందిరాలా కనిపించి ఆకట్టుకుంటుంది. మొదటి రోజున శనివారం స్వామి వారి పతాకావిష్కరణ, అనంతరం నగర సంకీర్తన, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్నసమారాధన పెద్దఎత్తున జరగనుంది. రెండవ రోజు ఉదయం స్వామి వారిక కుడుమ పూజ,అభిషేకాలు, హోమం నిర్వహిస్తారు. అలాగే రెండు రోజులు భజన కాలక్షేపం, రాత్రి వేళల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

# సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దు

కొత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



మండలంలోని మారుమూల గ్రామం దిమిలిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో హిరమండలం ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్ల నేతృత్వంలో గురువారం గ్రామస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ హిరమండలం కౌన్సిలర్లు హేమలత, గోపాలరావు, వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ బ్యాంకుల పరిధిలో ఉన్న సామాజిక భద్రతా పథకాలను ఖాతాదారులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అలాగే దేశంలో రోజురోజుకు సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న సంగతులను ప్రజలకు విరవంచారు. సైబర్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వాలు, వివిధ శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా పూర్తిస్థాయిలో అదుపులోనికి రావడం లేదని అన్నారు. ఇందుకు గల ప్రధాన కారణాలు గురించి కౌన్సిలర్ హేమలత మాట్లాడుతూ ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలన్నారు. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రానంత కాలం ఆర్థిక నేరాలను నియంత్రించడం కొంత మేర కష్టతరంగా ఉంటుందన్నారు. కావున ప్రజలు అత్యాశలకు పోయి వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులకు బహిర్గతం చేయరాదని కౌన్సిలర్ హేమలత సూచించారు. సైబర్ నేరాలకు గురైనవారు వెంటనే సంబంధిత శాఖలకు సమాచారాన్ని అందజేయాలన్నారు. అటువంటి సమయాల్లో కొంత వరకు న్యాయం జరిగే అవకాశముంటుందని ఆమె గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంత కంటే ముందు హిరమండలం ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్లు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ నేపథ్యంతో పాటు ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల సేవలు గురించి గ్రామస్తులకు వివరించారు. ముఖ్యంగా కేవైసి, నామినీ సదుపాయం, ఏటిఎం కార్డు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు, పిఎంఎస్‌బివై, పిఎంజెజెవై, అటల్ పెన్షన్ యోజనా పథకం, సుకన్య సమృద్ధి యోజనా పథకం, ఉద్గం పోర్టల్, ఫార్మల్, ఇన్‌ఫార్మల్ రంగాలు, బిసి పాయింట్ సేవలు, డిజిటల్ సేవలతో పాటు అపరిచిత వ్యక్తులకు ఓటిపి నెంబర్లు, ఆధార్ సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పడం వలన కలిగే ప్రమాదాలు గురించి గ్రామస్తులకు కౌన్సిలర్లు అవగాహన కల్పించారు. వీటితో పాటు ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఉపాధి అవకాశాల నిమిత్తం ఏర్పాటు చేస్తున్న నైపుణ్య శిక్షణలు గురించి చైతన్య సదస్సులో తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను అందజేయాలని కౌన్సిలర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిరమండలం సిఎఫ్ఎల్ కేంద్రం కౌన్సిలర్లు, ఉపాధిహామీ వేతనదారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# లోళ్లపుట్టుగలో ప్రారంభం కానున్న వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవాలు

కవిటి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కవిటి మండలం లోళ్లపుట్టుగలో ఉన్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి 44వ తిరు మహోత్సవం, 55వ సుప్రభాత వార్షికోత్సవ వేడుకలు 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ప్రతి ఒక్కరు పాల్గొని వెంకటేశ్వరస్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవల్సిందిగా కోరారు.

# ఉద్యానశాఖ పథకాలపై రైతులకు అవగాహన

కంచిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి, కాకర్లపుట్టుగ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంకు ఉద్యానఅధికారి మాధవిలత హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఉద్యాన శాఖకు సంబంధించి వివిధ పథకాల గురించి వివరించడం జరిగింది. అలాగే కొబ్బరికి సంబంధించి బీమాను వివరించారు. కొబ్బరి బీమాకు సంబంధించి రైతులు తమ యొక్క తోటలో ఉన్నటువంటి 4 నుంచి 15 సంవత్సరాలు, 16 నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ఆరోగ్యకరమైనటువంటి కొబ్బరి చెట్లకు 1/2/3 సంవత్సరమునకు ఇన్సురెన్స్ చేసుకోవచ్చని వివరించడం జరిగింది. రైతుల నుంచి కావల్సిన డాక్యుమెంటు పత్రాలు, డీడీ వంటి వివరాలు ఒక్కొక్క చెట్టుకు వయసును బట్టి చెల్లించవల్సిన ప్రీమియం మరియు ఇన్సూరెన్స్ వివరాలు వివరించడం జరిగింది. ఉద్యాన శాఖ మరియు ఏపీఎంఐపి పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాడుపూడి, కాకర్లపుట్టుగ గ్రామస్తులు, రైతులు, ఉద్యానశాఖ అధికారి మాధవిలత, ఉద్యాన విస్తరణాధికారి బాలరాజు, ఎంపీఈఓ లలిత, గ్రామ ఉద్యాన సహాయకులు శాంతమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పడి ఉన్న టీటీడీ కళ్యాణ మండపం

సీతంపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

సీతంపేటలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయానికి సమీపంలో ప్రజల సౌకర్యార్థం కోటి రూపాయలు వెచ్చించి టీటీడీ కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు. 2023లో అప్పటి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దేవస్థానం సంప్రోక్షణం నిర్వహించి భక్తులకు అంకితం చేశారు. ఈ ప్రాంతంలో కళ్యాణ మండపం లేకపోవడంతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని విని యోగించుకుని ఈ ప్రాంతంలో హిందూ సాంప్రదాయ ప్రకారం పెళ్లిళ్లు చేసుకోవడానికి వీలు కలుగు తుందని ఉద్దేశంతో కళ్యాణ మండపాన్ని నిర్మించారు. గిరిజనుల వివాహాలకు ఉచితంగా ఇవ్వడానికి మిగతా కులాలకు రోజుకు రూ.4వేలు అద్దె రూపంలో చెల్లించే విధంగా టీటీడీ అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే గత ఏడాదిన్నరగా కళ్యాణ మండపం అద్దెకు ఇవ్వకుండా వృధాగా ఉం చడం పట్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కళ్యాణ మండపం లేకపోవడం మైదాన ప్రాంతాలకు వెళ్లి వివాహాలు చేసుకోవల్సిన పరిస్థితి నెలకొంది. ఎంతో మంది భక్తులు దేవస్థా నం సన్నిధిలో పెళ్లిళ్లు చేసుకోవాలని దృక్పధంతో వచ్చినప్పటికీ వారు నిరాశతో వెనుతిరుగుతున్నారు. పక్కనే ఉన్న ఒడిస్సా ప్రాంతం నుంచి భక్తులు ఈ కళ్యాణ మండపంలో వివాహాలు చేసుకోవడానికి ఆసక్తి చూపి స్తున్నప్పటికీ కళ్యాణ మండపం అద్దెకు ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఆలయ ఇన్‌స్పెక్టర్ రాంబాబు వద్ద ప్రస్తావించగా పై అధికారులు ఆదేశాలు మేరకు తాము నిర్ణయం తీసుకుం టామని ఆదేశాలు వచ్చిన వెంటనే కళ్యాణ మండపం వివాహాలకు అద్దె రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.

# 9న ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే

అరసవిల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న పాపులర్‌షో సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుందని మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుందని జీ తెలుగు ప్రతినిధి తెలిపారు. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్-16 దినెక్స్ట్ సింగింగ్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రాసరమవుతుందన్నారు. ఈ సీజన్‌కి యాంకర్ శ్రీముచ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, గాయని, ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని ఈ సీజన్‌లో ఎంపికైన గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారని, ఈ జట్లుకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారన్నారు.

# స్టెమితో గుండె పదిలం

## పాలకొండ ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన ఇంజక్షన్లు -ఆందోళన వద్దంటున్న వైద్యులు



పాలకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పాలకొండ ఏరియా ఆసుపత్రిలో గుండెపోటుకు ఎమర్జెన్సీగా ఇచ్చే ఇంజక్షన్లు అందుబాటులోకి వచ్చినట్లు పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగభూషణ్ గురువారం తెలిపారు. గుండెపోటుకు అత్యవసరంగా ఇచ్చే టేనెక్టివ్ ప్లస్ ఇంజక్షన్‌ను ఇకపై దీనిని ఉచితంగా ఏరియా ఆసుపత్రిలో తీసుకు వచ్చామన్నారు. ఇది వరకు గుండెపోటు వ్యాధిగ్రస్తులు హుటాహుటిన వైజాగ్ లేదా శ్రీకాకుళం వెళ్లవల్సి వచ్చేది. వెళ్లే లోపు ప్రాణాలు కూడా చాలా మందికి పోయి ఉండవచ్చునని, అయితే గుండెపోటు వచ్చిన వారికి ఎంత త్వరగా గుండెపోటు ఇంజక్షన్ ఇస్తే అంత మంచిది ఆలస్యం ఆయనచో ప్రాణాలు పోయే అవకాశం ఎక్కువ ఉంటుందని ఆయన అన్నారు. గుండెపోటుకు ఇచ్చే టెనెక్టివ్ ప్లస్ ఇంజక్షన్ సుమారు రూ.45వేలు ఖరీదైనది ఇది మన ఏరియా ఆసుపత్రి పాలకొండలో ఉచితంగా లభించును. ఈ ఇంజక్షన్ ఇచ్చి ఇంత వరకు మనం 12 మంది గుండెపోటు రోగులు ప్రాణాలను కాపాడగలిగామన్నారు. ఎవరైనా ఛాతినొప్పి, ఆయాసం, తదితర గుండెపోటు లక్షణాలు గల రోగులు నేరుగా గాని 108లో గాని త్వరగా ఏరియా ఆసుపత్రిలో ఈసీజీ తీసి కార్డియాలజిస్ట్‌ను సంప్రదించి గుండెపోటును నిర్ధారించి వెంటనే టేనెక్టివ్ ప్లేస్ ఇంజక్షన్‌తో ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెన్షనర్ల ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులుగా లిల్లీ

సీతంపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పెన్షనర్ల ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులుగా ఎద్దు లిల్లీ పుష్పనాదంను నియమిస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు లిల్లీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్లు ఎంప్లాయిస్ సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని పార్టీ తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన పార్టీ అధ్యక్షులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.

# కొత్తమ్మతల్లికి రూ.40వేలు విరాళం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానంకు కోటబొమ్మాళి గ్రామం కర్ణాలవీధికి చెందిన అంగూరు వెంకటేశ్వరరావు పట్నాయక్, లత దంపతులు గురువారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణకు ఆలయ ప్రాంగణంలో రూ.40వేలు విరాళంగా అందజేశారు. వీరి పెళ్లిరోజు పురస్కరించుకుని ఈ విరాళం అందజేశారని ఈఓ తెలిపారు. అనంతరం విరాళ దాతలు అమ్మతల్లికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న సుమారు 300 మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి పల్లకిసేవ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 100వ పుట్టినరోజు సందర్భంగా గురువారం సత్యసాయి పల్లకిసేవా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోటబొమ్మాళి సత్యసాయి ఆలయం నుంచి సాయి భక్తులు కొత్తపేట, జాతీయ రహదారి, పాకివలస వరకు సాయిపల్లకి మోస్తూ భజనలు చేస్తూ సాయినామం స్మరిస్తూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవలో జామి శ్రీధర్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

## రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాం -జిల్లాలో పరీక్షలు రాయనున్న 10,453 మంది విద్యార్థులు -జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతినాయుడు వెల్లడి

వీరఘట్టం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా గత రెండేళ్లుగా ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించగా అదే తరహాలో ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నల్ల తిరుపతినాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. టెన్త్ ఫలితాల్లో గత రెండేళ్ల చరిత్రను తిరగరాసే విధంగా కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది 67 పరీక్ష కేంద్రాల్లో 10,453 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన చెబుతూ ఇందులో 5,114 మంది బాలురు, 5,338 మంది బాలికలు ఉన్నారన్నారు. ఇందులో 22 'సి' సెంటర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్ ఉండడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ కూడా ప్రత్యేకంగా వెళతారన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు వందరోజుల ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకుని విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల అనునిత్య పర్యవేక్షణతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే సబ్జెక్టుల వారీగా ఆన్‌లైన్‌లో ఆయా ఉపాధ్యాయులతో చర్చించి పలు సలహాలు, సూచనలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు పరీక్షలు నిర్వహించి ఆయా ఫలితాలను ఏ, బి, సి, డి గ్రూపులుగా విభజించడంతో పాటు సి, డి గ్రూపుల విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇవ్వడంతో పాటు ఏ,బి గ్రూపుల విద్యార్థులకు వారి లోటుపాట్లుపై సందేహాలను నివృత్తి ఏయడం జరుగుతుందన్నారు. అలాగే సెలవు రోజుల్లో కూడా టెన్త్ క్లాస్ విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ఇళ్లకు వెళ్లి నైట్ విజిట్‌లు చేయమని ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు.

### జిల్లాలో కొత్తగా 9 హైస్కూళ్లు ఏర్పాటు..

జిల్లాలో వచ్చే విద్యాసంవత్సరం ముందు కొత్తగా 9 హైస్కూళ్లను ఏర్పాటు చేయనున్నట్లు డీఈఓ తిరుపతినాయుడు వెల్లడించారు. ఇందులో పాలకొండ మండలంలో 2, వీరఘట్టం, కొమరాడ మండలాల్లో ఒక్కొక్కటి, పాచిపెంట మండలంలో 3, భామిని మండలంలో 2 ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో 331 మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్పు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు 60 విద్యార్థులు దాటితే ఈ పాఠశాలల్లో ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క టీచర్ వంతున ఉంటారన్నారు. ముఖ్యంగా క్వాలిటీ విద్యను అందించాలనే ముఖ్య సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఇది విద్యార్థుల నైపుణ్యానికి ఎంతో చక్కగా ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు. డీఈఓతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు, హెచ్ఎం కేపీ నాగమణిలు ఉన్నారు.

# నేటి నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

ఆముదాలవలస, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



శుక్రవారం నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ప్రారంభిచనున్నట్లు రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగరరావు అన్నారు. గురువారం పాలపోలమ్మ ఆలయ ఆవరణలో జరుగు ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ 7న శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం వారిచే కొత్త పరిమళం నాటిక రెండో ప్రదర్శనగా సాయి ఆర్ట్స్ కొలకలూరి వారిచే జనరల్ బోగీలు నాటిక ప్రదర్శింపబడునని తెలిపారు. 8వ తేదీన విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే స్వేచ్ఛ నాటిక, అలాగే రెండో ప్రదర్శనగా పండు క్రియేషన్స్ కొప్పోలు వారిచే పక్కింటి మొగుడు నాటిక మూడో ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారిచే చిగురు మేఘం నాటిక ప్రదర్శించబడునని వివరించారు. 9వ తేదీన అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థం నాటిక రెండవ ప్రదర్శనగా అప్పలస్వామి స్మారక నాటక సేవా సమాజం విజయనగరం వారిచే 8వ అడుగు నాటిక మూడవ ప్రదర్శనగా తెలుగు కళా సమితి విశాఖపట్నం వారిచే నిశ్శబ్ధమా నీ ఖరీదు ఎంత నాటికలు ప్రదర్శించబడునని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహక కార్యవర్గ సభ్యులు ఎస్.అన్నాజీరావు పి.పాపారావు, కె.రాములనాయుడు, కె.సంజీవరావు, బి.జనార్ధనరావు, బి.వెంకటరమణ, కె.శ్యామలరావులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

# శీతల గిడ్డంగిని రైతులు సద్వినియోగం చేసుకోండి

వీరఘట్టం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



వీరఘట్టంలో ఎఫ్‌పిఓ ద్వారా నిర్మించిన శీతల గిడ్డంగి, కలెక్షన్ సెంటర్లను రైతులు ఉపయోగించుకుని లబ్ధి పొందాలని జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంస్థ జిల్లా ఉద్యాన అధికారిని బి.శ్యామల కోరారు. గురువారం ఆయా కేంద్రాలను సందర్శించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కలెక్షన్ సెంటర్, శీతల గిడ్డంగిలలో రైతులు వారు పండించే పంటలను నిల్వ చేసుకుని అధిక ధరలకు అమ్ముకుని లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ అధ్యక్షులు కరణం చిన్నంనాయుడు మండల సమాఖ్య ఏపీఎం కె.రాము,వీరఘట్టం మండల ఉద్యానవన అధికారిణి అమరేశ్వరి, సభ్యులు సిసి ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలలో సంతబొమ్మాళి విద్యార్థులు ప్రతిభ

సంతబొమ్మాళి, పిబ్రవరి 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇటీవల టెక్కలిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో (గ్రిక్స్) చక్కని ప్రతిభను చాటారు. 200, 400 మీటర్ల రన్నింగ్‌లో జ్యోత్స్న, శ్రావ్యలు మొదటి, రెండవ స్థానాల్లో నిలిచి బహుమతి సంపాదించారని హెచ్ఎం కామరాజు తెలిపారు. అలాగే ధర్మతేజ 200, 300 మీటర్లు పరుగు పందెంలో మూడవ బహుమతి గోల్డ్ మెడల్, 200 మీటర్లు పరుగు పందెంలో దివ్య రెండవ బహుమతి, హైజంప్‌లో యువరాజ్ మొదటి బహుమతి 400 మీటర్లులో దుర్గాప్రసాద్ నాలుగో స్థానంలో నిలిచాయన్నారు. అలాగే స్టేట్ మీట్స్‌లో మా విద్యార్థులు కబడ్డీలో జిల్లా ఫస్ట్ వచ్చి మెడల్స్ మెమోంటోలు, సర్టిఫికేట్లు తీసుకుని మా పాఠశాల ప్రతిష్టను చాటారని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పీడీ మేడమ్ ప్రమీల, ప్రభావతిలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరావు, జోగారావు, వెంకటరమణ, పాఠశాల కార్యదర్శి రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రణాళికలతో ముందుకెళ్లండి.. ఉత్తమ ఫలితాలను సాధించండి

## టెన్త్ విద్యార్థులతో మమేకమైన డీఈఓ తరుపతినాయుడు

వీరఘట్టం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



చక్కనైన ప్రణాళికలతో ముందుకెళ్లి, ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నల్ల తిరుపతినాయుడు విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బాలికోన్నత, బాలుర పాఠశాలలతో పాటు కత్తుల కవిటి, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి ఆయా పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులతో మమేకమై వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ పలు సబ్జెక్టులపై ఆరా తీశారు. సరైన సమయానికి పాఠశాలలకు రావాలని, సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేసుకోవాలని, పరీక్షలకు ఏ విధంగా తయారు కావాలో చెబుతూ, విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సహాయంతో నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా పరీక్ష అంటే భయపడే పరిస్థితి రాకూడదని,ముందుగా విద్యార్థులు భయాందోళనలు విడనాడి చక్కనైన వాతావరణంలో పరీక్షలు రాయాలని డీఈఓ అన్నారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు స్టడీ అవర్ జరుగుతున్న నేపథ్యంలో ఏ విధంగా జరుగుతుంది, లోటుపాట్లును గుర్తించేందుకు వీలుగా ఉదయం 8 గంటలకే జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు ఆకస్మాత్తుగా విచ్చేసి విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. అంతే కాకుండా వారిలో ఉన్న విద్యా నైపుణ్యాలు ఏ విధంగా ఉన్నాయో ఆయన స్వయంగా అడిగి తెలుసుకుని పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో కొన్ని కొన్ని ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలు ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థులకు వెలకువలతో కూడిన విద్యను అందించాలని చెబుతూ వారి వద్ద ఉన్న లెసన్‌ప్లాన్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సలమాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు కేపీ నాగమణితో పాటు వీరఘట్టం, కత్తులకవిటి ప్రధానోపాధ్యాయులు సుంబురు, పి.సుధారాణి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయండి

పాలకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుడిత అప్పలనాయుడు డిమాండ్ చేశారు. గురువారం నాడు పాలకొండలో విలేకర్లతో మాట్లాడారు. పాలకొండ మండలంలో రైతుల ధాన్యం ఇంకా పొలాల్లోనే ఉన్నాయన్నారు. పొలాల్లో అపరాలు అనగా పెసర, మినప సేలు ఉండడంతో ధాన్యం ఇంకా నూర్పులు కాకుండానే ఉన్నందున మిల్లర్లకు టార్గెట్‌లు పూర్తయ్యాయని చెబుతున్నారని అన్నారు. రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారని అన్నారు. పాలకొండ మండలంతో పాటు వీరఘట్టం, భామిని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు ఎక్వు టార్గెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంకా 70% ధాన్యం పొలాల్లోనే ఉన్నాయి కనుక వాటి కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌కి కార్యాలయంలో విజ్ఞాపన పత్రం ఇవ్వగా ఉన్నద ధాన్యానంతటిని సేకరించడం జరుగుతుందని ఎవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వి.సత్యనారాయణతో పాటు రైతులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# ఆశీలు పాట వాయిదా

పాలకొండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

పాలకొండ నగర పంచాయతీలో గురువారం నిర్వహించాల్సిన ఆశీల పాట వాయిదా పడినట్లు నగర పంచాయతీ కమిషనర్ సామంచి సర్వేశ్వర రావు తెలిపారు. పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని రోజువారీ మార్కెట్, వారపు సంత, పశువుల సంత, జంతువధశాల, కారుస్టాండ్, బస్సు స్టాండ్ మరియు చెట్లు ఫలసాయం మొదలగు వాటికి సంబంధించి 2025-26 సంవత్సరంలో ఆశీలు ఫీజు వసూలు చేసుకొనుటకు సంబంధించిన హక్కులను గుత్తకు ఇచ్చు విషయమై గురువారం నాడు నిర్వహించవల్సిన ఆశీల పాటను కొన్ని అనివార్య కారణాల వలన ఈ నెల 14వ తేదీ శుక్రవారం నాటికి వాయిదా వేయడమైందని కమిషనర్ తెలిపారు.

# ప్రజాభాగస్వామ్యంతో నూతన మందిరం నిర్మాణం ఎంతైనా అవసరం

హిరమండలం, పిబ్రవరి 6 ప్రభాతవార్త



స్థానిక దేవరశెట్టివీధిలో శ్రీసత్యసాయి మందిరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందిరం పూర్తిగా శిధిలావస్థలో ఉన్నందున కొత్త మందిరం నిర్మాణం భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల నాటికి పూర్తి చేయనున్నామని, భవిష్యత్తులో క్యారేజ్ల ద్వారా హిరమండలం పరిసర ప్రాంతాల్లో ఉన్న దీనజనులకు ఆహారాన్ని అందజేయనున్నామని, వృద్ధులకు, ఫిజియోథెరపీ సెంటర్, ఉచిత ఆరోగ్య సేవలు, నిరుద్యోగ యువతకు వ్యక్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ సమన్వయకర్త బి.నరసింహమూర్తి, హిరమండలం శ్రీసత్యసాయిసేవా సంఘం అధ్యక్షులు ఎ.అబ్బాయి, గౌరవ అధ్యక్షులు ఏవిసురేష్, సాంకేతిక సలహాదారులు ఎస్.సాయిబాబా, సెక్రటరీ ఏపీ బుచ్చిబ్బాయి, జోనల్ కన్వీనర్ చంటి మాస్టార్ భక్తులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకూడదు



చీపురుపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా దూరంగా ఉంచాలని చీపురుపల్లి ఎస్.ఐ ఎల్ దామోదరరావు అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ ఆదేశాల మేరకు గురువారం చీపురుపల్లి పట్టణంలో శ్రీనివాస జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సంకల్పం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎల్.దామోదరరావు పాల్గొని ప్రసంగించారు. సైబర్ నేరాలు పట్ల ఉక్త అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ చట్టాల పట్ల అవగాహన కలిగి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఏ ఒక్కరూ పాల్గొనకూడదన్నారు. మాదకద్రవ్యాలను సేవించిన, అమ్మిన, సరఫరా చేసిన చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.డి.ఎస్.ఎస్.వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేసి నేరాలు అరికట్టడంలో ముఖ్య పాత్ర వహించాలని కోరారు. ఈ సందర్భంగా సంకల్పం అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్ పిఐలు, స్టేషన్ సిబ్బంది కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాటు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరినాయుడుతో కలిసి స్థానిక విలేకర్లతో మాట్లాడారు. దాదాపు కోటి 64 లక్షల రూపాయలు వ్యయంతో 13 కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాగూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు లక్షల 60 వేల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రాథమికోన్నత పాఠశాల బీసీ బాలుర వసతి గృహం, అంగన్వాడీ కేంద్రానికి, టి.ఆర్.ఎస్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి పెదగుడబ గ్రామంలో పాఠశాలకు రావలి గ్రామంలోని పాఠశాలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు రూపాయలతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపిడివో ఉపాధి హామీ పథకం ఏపీవో గౌరినాయుడు వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులను ఈ నె 26వ తేదీలో పూర్తి చేయాల్సి ఉందన్నారు.

## మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం



మెరకముడిదాం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మండలంలో రాచపేట ఎంపియుపి స్కూల్లో నాణ్యమైన మధ్యాహ్నభోజనం అందించడం లేదని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు మండల విద్యాశాఖాధికారి టి. ధర్మశ్రీ విచారణ చేపట్టారు. తమ విచారణలో గ్రామస్తుల నుంచి గాని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యాకమిటీ చైర్మన్, సర్పంచ్ నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు విద్యాశాఖాధికారి తెలిపారు.

## ఆయుష్మాన్ కేంద్రానికి రండి.. ఆరోగ్యం పెంచుకోండి

రామభద్రపురం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



బసాయివలస గ్రామంలో ఆయుర్వేద వైద్యశాల ప్రారంభించారు. ఇక్కడ డాక్టర్ ఆత్రత జి.వైద్యారికారిణిగా నియమించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం దీర్ఘకాలం సమస్యలకు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు 35 కేసులు పరిశీలించి వారి మందులు కూడా అందజేస్తామని అనిఅర్చిత అన్నారు.

## అక్రమంగా నిల్వ ఉన్న మద్యం స్వాధీనం

కురుపాం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిల్స్‌ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల దుడ్డుకల్లు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఆరిక శ్రీకాంత్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఒడిశాకు చెందిన 48 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వాటి విలువ సుమారు తొమ్మిది వేల రూపాయలు ఉంటుందన్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వలు ఉంచిన అమ్మకాలు చేసిన నాటుసారా వంటలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆన తెలిపారు. ఈ దాడుల్లో ఆయనతో పాటు ఈఎస్‌టిఎఫ్ ఇన్స్పెక్టర్ శేఖర్‌బాబు, కురుపాం ఎక్సైజ్ ఎస్.ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

### మద్యం షాపుల దరఖాస్తులకు గడువు పెంపు

కల్లు గీత కార్మికులకు కోసం ఏర్పాటు చేసిన మద్యం షాపులకు ఈ నెల 8వ వరకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం పెంచినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కల్లుగీత కార్మికులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు కుల ధృవీకరణ సర్టిఫికేట్, నివాస ధృవీకరణ పత్రం, మద్యం షాపునకు రుసుము నిమిత్తం రెండు లక్షల రూపాయల చలానా, మూడు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు కూడిన వాటిని దరఖాస్తుతో జత చేసి అందజేయాలని ఆయన తెలిపారు.

## నామినేటెడ్ పదవుల్లో జనసేనకు అవకాశం కల్పించాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మూడో విడతలో నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీకి అవకాశం కల్పించాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ, దేవదాయశాఖ, కోఆపరేటివ్ బ్యాంకు సొసైటీల్లో చైర్మన్, డైరెక్టర్లు, మెంబర్లు తదితర పదవుల్లో అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. కూటమి ఎమ్మెల్యే గెలుపునకు జనసేనపార్టీ బాగా కృషి చేసిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడ్డారని తెలిపారు. ఈ నేపథ్యంలో మూడో విడతలో నామినేటెడ్ పదవుల్లో పార్టీకి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దృష్టికి తీసుకెళ్ళి విజ్ఞప్తి చేశామని నియోజకవర్గ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## వివాదంగా మారుతున్న కల్వర్టు నిర్మాణం



గజపతినగరం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మండలంలోని మధుపాడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఒక స్థలంలో ఇరిగేషన్ అధికారులు చేపడుతున్న కల్వర్టు నిర్మాణంలో సరికొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. దీంతో కల్వర్టు నిర్మాణ అంశం మరింత ముదిరి పాకాన పడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ కల్వర్టు నిర్మాణం కోసం తాను ఎటువంటి సంతకం చేయలేదని, ఎండార్స్‌మెంట్‌లో తమ పేరు ప్రస్తావించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం సాయంత్రం చిన్ని ఈపూరాని తహశీల్దార్ బి.రత్నకుమార్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 46లోని 11,12,13లో తనకి ఎటువంటి భూములు లేవని, అయినా తప్పుడు ధృవీకరణతో తన పేరు ఎండార్స్‌మెంట్ పొందుపరచడం అన్యాయమని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈపూరాని తాజా ఫిర్యాదుతో ఈ వివాదం రోడ్డెక్కింది. ఈ ఫిర్యాదు సమయంలోనే అక్కడికి వచ్చిన మధుపాడ సర్పంచ్ కె.పైడపునాయుడు కలుగజేసుకుని ఇది అక్రమ నిర్మాణం నిర్మాణాన్ని తన పంచాయతీలో తనకు తెలియకుండా నిర్మాణాలు ఎలా చేపడతారంటూ తహశీల్దార్ బి.రత్నకుమార్‌ను నిలదీశారు. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. తహశీల్దార్ రత్నకుమార్ ఒక అడుగు ముందుకేసి అందరూ నివ్వెరపోయేలా ఆవేశంతో మాట్లాడారు. సర్పంచ్ పైడపునాయుడును ఉద్దేశించి మర్యాదగా బయటికి వెళ్లు నీకు చేతనైతే ఫిర్యాదు చేసుకో అంటూ కోపోద్రిక్తులయ్యారు. సుమారు ఇలా పావుగంట పాటు ఇద్దరు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయమై తహశీల్దార్ బి.రత్నకుమారును వివరణ ప్రశ్నించగా, ఈపూరాని ఫిర్యాదుపై చర్యలు చేపడతామన్నారు. సర్పంచ్ పైడపునాయుడు తమ పరిధిలో లేని అంశాలపై ప్రశ్నించడం తీసుకొస్తున్నారన్నారు. కల్వర్టు నిర్మాణం మంజూరు ఇరిగేషన్ అధికారులు చేశారని, దానిని నిలుపుదల

## ఉపాధి పనుల పరిశీలన



గజపతినగరం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మండలంలోని కెంగువ పంచాయతీలో చేపడుతున్న ఉపాధి పనులను ఏపీవో రామారావు గురువారం పరిశీలించారు. కొలతలు ప్రకారం పనులు కేటాయింపులను పరిశీలించారు. వంద రోజులు అన్ని కుటుంబాలకు పని పూర్తి చేయడం, పని చేసే ప్రదేశంలో నీరు, నీడ ప్రథమ చికిత్స పెట్టె ఉంచడం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్లకు దిశా నిర్దేశం చేశారు.

## భార్యను కొడవలితో చంపిన భర్త



దత్తిరాజేరు, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మండల పరిధిలోగల చుక్కపేట గ్రామానికి చెందిన ఏకల గౌరమ్మ (45) భర్త సత్యం కొడవలితో పీక కోసి చంపిన ఘటన గురువారం ఉదయం చోటు చేసు కుంది. భార్యభర్తలిద్దరూ గుచ్చిమి గ్రామ సమీపంలో ఉన్న పామాయిల్ తోటలోకి పనికి వెళుతుండగా భార్యభర్తలిద్దరూ గొడవ నేపథ్యంలో భార్యపై భర్త వెనుక నుంచి కొడవలితో అతి దారుణంగా చంపి నడిచిన గోర్జులో వదిలేసి పారిపోయి ఉంటాడని పోలీసులు తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భార్యభర్తలిద్దరూ ఎప్పుడు గొడవలు పడుతునే వారని భర్త వ్యసనానికి బానిసై ఎప్పుడు డబ్బులు కావాలని భార్యను ఇబ్బందులు పెట్టి తరచూ గొడవలు ఆడుకునే వారిని తప్పుడు పనులు చేయవద్దని భర్తను భార్య మందలించేదని నువ్వ ఎవరువని నాకు చెప్పడానికి అని గొడవలు ఆడుకుని ఈ క్రమంలో భార్యభర్తల మధ్య గొడవ ఆడుతూ ఆవేశానికి లోనే భార్య గౌరమ్మపై కొడవలితో దాడి చేశాడు. మృతురాలికి కొడుకు గణేష్, కూతురు భవాని ఉన్నారు. కొడుకు సిఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లి మృతదేహం వద్ద కూర్చొని కన్నీరు మున్నీరుగా బోరున ఏడ్చి ఆయన ఆపడం ఎవరి తరం కాలేదు. సంఘటన స్థలానికి గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ, మానాపురం ఎస్.ఐ జయంతి చేరుకుని జరిగిన సంఘట క్లూస్‌టీం ద్వారా సేకరించి నిందితుడ్ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా విజయనగరం పోస్టుమార్టం తరలించారు. చుక్కపేటలో కుటుంబ సభ్యులు విషాద చాయలు అలుముకున్నాయి.

## దళితుల భూముల అక్రమణపై విచారణ జరిపించాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



తమ భూముల అక్రమణపై సమగ్ర విచారణ జరిపించాలని మండలంలోని పెదబొండపల్లి, ఎం.ఆర్.నగర్ ప్రాంతంలో దళితులు కలెక్టరేట్ వద్ద తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ భూములను చుక్కా శ్రీదేవి అనే మహిళ కబ్జా చేసి అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తుందన్నారు. మా తాతదండ్రులకు చెందిన హక్కుల గల భూమిని ఈమె ఆక్రమించడమే కాకుండా ఇదేమిటని అడిగిన వారిపై దళితులమనే చిన్న చూపుతో తప్పుడు కేసులు బనాయించి, దాడులకు పాల్పడుతుందన్నారు. రెండు గ్రామాల దళితులు, రజకులను సైతం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో శ్రీదేవి ఆదీనంలో ఉన్న భూములు దళితుల పట్ల లెక్కలేని విధంగా దుర్భాషలాడుతుందన్నారు. అంతేకాకుండా తప్పుడు కేసులను పెట్టి మానసిక శోభకు గురి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఆమె చేసిన భూ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే విజయ్‌చంద్రను ఆశ్రయించామన్నారు. ఆయన తమకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ బాధితులకు మద్దతు తెలిపినందుకు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేసిన హిళపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, బోను చంద్రమౌళి, పట్టణ ప్రెసిడెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో బాదితుల రైతులకు అండగా కలెక్టరేట్ వద్ద నిరసనలో పాల్గొన్నారు. ఎమ్మార్ నగర్, పెదబోండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువులలో చేప పిల్లలు విడుదల

బలిజిపేట, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



చేప పిల్లల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని ఎస్డిఒ శ్రీదేవి అన్నారు. బలిజిపేట మండలంలో ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా సబ్సిడీపై చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున అధికారులు కమిటీ సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బలిజిపేట మండలంలో 11 డిపార్ట్‌మెంట్ చెరువులలో మొత్తం 147044 చేప పిల్లలను గురువారం విడుదల చేశారు. మండలంలోని బర్లి గ్రామంలో తామర చెరువులో ఇరవై వేలు గంగాడ గ్రామంలో వల్లభనాయుడు చెరువు సిమ్మినాయుడు చెరువు హుస్సేన్‌ఖాన్ చెరువులో 9,544 పెదపెంకి గ్రామంలో కృష్ణ సాగరంలో 34 వేలు అసిరిపోలు చెరువులోని 2,500 నూకల వాడ గ్రామంలో గుప్త చెరువులో 12 వేలు పలగర గ్రామంలో తమర చెరువులో పది వేలు, నారాయణపురం గ్రామంలో మల్లమ్మ చెరువులో 22,500, గొల్లంపి వాని చెరువులో 22,500 రావివలస గ్రామంలో దన్నాన చెరువులో 14 వేలు చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహకార సంఘ ప్రెసిడెంట్లు, గ్రామ మత్స్య సహాయకులు ఎ.కీర్తి ప్రియ, కె.శంకరరావు, ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బంగారయ్య మాస్టారుకు ఇంటర్నేషనల్ ఎఛీవర్స్ అవార్డు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్యకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన సిలంపోలి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఎచీవర్స్ అవార్డు 2024 పురస్కారం అందజేసింది. ఇందుకు సంబంధించి శాశ్వత షీల్డ్, మెమెంటోను, ప్రశంసా పత్రాన్ని బంగారయ్య మాస్టారుకు పంపించారు. ఉపాధ్యాయుడుగా బంగారయ్య అందిస్తున్న సేవలతో పాటు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. బంగారయ్య మాస్టారును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రొంగలి సత్యం, సీనియర్ ఉపాధ్యాయిని కోల వెంకటలక్ష్మి, సహోపాధ్యాయులు, సర్పంచ్ పిన్నింటి చినఅప్పలనాయుడు, ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు అభినందించారు

## ఆకట్టుకున్న గుర్రాలు, సంగిడి రాళ్ల పోటీలు



వేపాడ, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

మండలంలో జాకేరు గ్రామంలో ఉత్తరాంధ్ర లోని వస్తాదులతో జరిగిన సంగడి రాళ్ల పోటీలు, గుర్రాలు పోటీలు ప్రజలను బాగా ఆకట్టుకోవడమే కాకుండా ఉగ్రూతలూగించింది. సంక్రాంతి పండుగ నుంచి మూడు నెలల పాటు మండలంలో ఏదో ఒక గ్రామంలో తీర్థ మహోత్సవాలు జరుగుతున్నాయి. అయితే జాకేరు గ్రామంలో తీర్థ మహోత్సఆన్ని ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. పరిసర గ్రామాల ప్రజలను ఆకట్టుకునే సంగిడి రాళ్ల పోటీలు, గుర్రాలు పోటీలు సంయుక్తంగా నిర్వహించడంతో ఈ ప్రాంతీయులంతా ఎంతో ఆసక్తిగా తిలకించారు. స్థానిక సర్పంచ్ దంపతులు బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు ఆధ్వర్యంలో రెండు రోజులు శ్రీపైడమ్మ, చిన్నమ్మ పేరంటాలు, శ్రీ సీతారామాజంనేయస్వామి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.అప్పలనాయుడు, వెంకటరమణ, వారాది అప్పలనాయుడు, రాంబాబు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో తీర్థ మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

## నిర్ణీత కాల వ్యవధిలో మ్యూటేషన్లు పరిష్కరించాలి




పార్వతీపురం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

రీ సర్వే, రెవెన్యూ సదస్సులు, మీ సేవా పోర్టల్ ద్వారా వచ్చే మ్యూటేషన్లను నిర్ణీత కాల వ్యవధిలోగా (30 రోజులు) పరిష్కరించాని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తహశీల్దార్లకు తేల్చి చెప్పారు. 30 రోజులు దాటి ఒక్క రోజు ఆలస్యమైన సంబందిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సమస్యలపై సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా రెవెన్యూ సమస్యలను పరష్కరించాలన్నారు. దీనిపై సంబందిత సబ్ కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. రీ సర్వే, రెవెన్యూ గ్రామ సభల్లో అనేక ఫిర్యాదులు వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం వచ్చేందుకు కొంత సమయం పటే అవకాశం ఉన్నందున ఈలోగా 1బిని భూయజమానులకు అందించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం రైతులకు అందించే ఆర్థిక సాయంతో పాటు రుణాలు తీసుకునేందకు, ఇతరత్రా వాటికి ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయిట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, పార్వతీపురం, పాలకొండ సబ్‌కలెక్టర్లు ఆశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, భూసర్వే, ల్యాండ్ రికార్డుల అధికారి, మండల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలి



సాలూరు, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

పట్టణంలో మెప్మా కార్యాలయంలో మెప్మా పథక సంచాలకులు పిడి జి.వి చిట్టిరాజు సమావేశం ఏర్పాటు చేసి ఆర్పీలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళ సంఘ సభ్యులు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందే విధంగా మెప్మా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అలాగే వారు ఆర్థికంగా ఎదిగేటట్లు సూచనలు చేయాలన్నారు. పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి, వ్యాపారం చేసే మహిళా బ్యాంకు అకౌంట్ తప్పనిసరిగా ఉండాలని అంతేకాకుండా పల్నరబుల్ గ్రూప్స్ ఏర్పాటు చేయాలని దిశా, నిర్దేశం చేశారు. అలాగే మహిళా సంఘాల ఉత్పత్తులు మై స్టోర్ యాప్‌లో ఆన్‌లైన్‌లో అందరూ కొనుగోలు చేసేలా అందరికీ అవగాహన కల్పించాలని పలు సూచనలు చేశారు. ఆర్‌పిలు, టిఎల్ఎఫ్ఆర్పీ, సిఒలు, డిఈఒ సిఎంఎం పాల్గొన్నారు.

## రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యలు జారీ చేయాలి

పాచిపెంట, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మండలంలోని కోటికిపెంట రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తింపు సంఖ్యల జారీ వేగవంతం చేయాలని విత్తనాలు ఎరువులు పంపిణీ పంట రుణాలు పంటల బీమా అన్నదాత సుఖీభవ సిఎం కిసాన్ వంటి అన్ని పథకాలకు ఈ సంఖ్య అవసరమని తెలిపారు. అవసరమైతే క్రమ సంఖ్యలో జారీ చేసే విషయంలో దండోరాలు కూడా వేయించాలని తెలిపారు. పొలం ఆన్‌లైన్‌లో ఉండాలని ఫోన్ నెంబర్ ఆదార్‌తో అనుసంధానం జరగాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఎంటి శ్రీరాములునాయుడు, ఎస్.ఎన్ కర్రి శ్రీను, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## రెండు బంగారు ఉంగరాలు, నగదు తస్కరించిన చోరులు



గరివిడి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త

గరివిడి జగన్నాథకాలనీ బాసిన సతీష్ ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లోకి ప్రవేశించి అనంతరం ఇంటి బీరువా లాకర్ తాళాలు అతి చాకచక్యంగా బద్దలు కొట్టి లాకర్‌లో గల యాభై వేలు విలువ చేసే రెండు బంగారు ఉంగరాలు నగదు తస్కరించారు. బాదితుడు ఈ నె 2న క్యాంప్ వెల్లి 5వ తేదీ రాత్రి ఇంటికి చేరుకున్నాడు. ఇంటి తలుపులు తెరచి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి హుటాహుటీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 2 నుంచి 4వ తేదీ మద్యన చోరీ జరిగినట్లు తెలుస్తోంది. ఇంటికి తాళాలు వేయడంఓ చోరులు గమనించి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. కాగా గురువారం బాదితుడు బాసిన సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గరివిడి ఎస్.ఐ లోకేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగే తీరుని పరిశీలించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో సంఘటన ప్రదేశాలు క్షుణ్ణంగా గాలించాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

దత్తిరాజేరు, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కార్యదర్శిలు సంఘం అధ్యక్షుడు వి.జగన్నాథం తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.వి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కార్యదర్శులు అందరూ ఏకగ్రీవానికి ఆమోదం తెలిపారు. అధ్యక్షుడిగా వి.జగన్నాథం, ఉపాధ్యక్షునిగా ఆర్.అప్పారావు, ప్రదాన కార్యదర్శిగా పి.శివ రామకృష్ణ, కోశాధికారిగా కె.ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు సూరినాయుడు, రామారావు, హారీష్, పద్మ, ఎన్నికైనట్లు వెల్లడించారు. ఏవో శివాజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెదపెంకిలో ప్రతిష్టా మహోత్సవాలు

బలిజిపేట, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త



మండలంలోని పెదపెంకి గ్రామంలో బస్టాండ్ సమీపంలో గల గీతా మందిరం ప్రాంగణంలో శ్రీ గణపతి దుర్గాంబ సమేత శ్రీకృష్ణ మందిర విగ్రహ, యంత్ర ప్రతిష్ట మహోత్సవాలు గ్రామ పురోహితులు పొందూరు రామచంద్ర శేఖర్‌వర్మ కుమారులు, మనమలు వేద పండితులు ఆధ్వర్యంలో ధర్మకర్తలు గ్రామ పెద్దలు గ్రామ పురజనులు పర్యవేక్షణలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ఆలయ దర్మకర్తలు మాట్లాడుతూ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, ప్రాయశ్చిత్తం, మండప అవాహన, అఖండ దీపారాధన, రక్షాబంధన్‌తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో గణపతి దుర్గాంబ సమేత శ్రీకృష్ణ మందిర యంత్ర ప్రతిష్ట మహోత్సవాలు గురవారం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పాల్గొని ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 11 మంది రుత్వక్‌లు, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఫూల్‌భాగ్ బ్రాంచ్ (8480)
ఫూల్‌భాగ్, విజయనగరం జిల్లా.
ఎపి-535002. ఫోన్: 8331015676

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. కడగల ఆనంద్ (ఋణగ్రహీత), తండ్రి: లేటు కడగల సత్యం, డి.నెం. 8-32-68, గాంధీ నగర్, వి.టి అగ్రహారం, విజయనగరం-535005. ఆస్తి చిరునామా: కడగల ఆనంద్, తండ్రి: లేటు కడగల సత్యం, ఫ్లాట్ నెం. ఎఫ్-4, మొదటి అంతస్తు, A-బ్లాక్, స్వాతి ఆర్కేడ్, శ్రీ లక్ష్మి మేఘా టౌన్‌షిప్, పాత బొబ్బిలి, రాయదప్పరంగరాయపురం, దిబ్బగుడ్డివలస గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం-535573.
2. కోడి బాబుజీ (హామీదారు), తండ్రి: కోడి రామునాయుడు, పెద్దవీధి, లింగాలవలస, విజయనగరం-535578. ప్రస్తుత చిరునామా: కోడి బాబుజీ, తండ్రి: కోడి రామునాయుడు, ఫ్లాట్ నెం.302, కోసల అపార్ట్‌మెంట్, కంటోన్మెంట్, విజయనగరం-535003.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ శ్రీ కడగల ఆనంద్ (ఋణగ్రహీత) & శ్రీ. కోడి బాబుజీ (హామీదారు) వారిని బకాయి రూ. 13,51,128.79 (అక్షరాల పదమూడు లక్షల యాభై ఒక వేయి నూట ఇరవై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, ఫూల్‌భాగ్, విజయనగరం బ్రాంచ్ అధీకృత అధికారి 04.04.2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్‌యొక్క అధీకృత అధికారి తేది. 11.06.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & దెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 15.06.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 04.04.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 13,51,128.79 (అక్షరాల పదమూడు లక్షల యాభై ఒక వేయి నూట ఇరవై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 03.02.2025, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

7-2-25 TERA PAGE 8.qxdo:p:7-2-25 TERA PAGE 8.qxd 1/1/02 8:22 AM Page 1



తెర

# ఇండస్ట్రీలో శియా గౌతమ్ సంచలనం

మాస్ మహారాజా రవితేజ సరసన ఒకే ఒక్క సినిమాలో కనిపించింది. కట్ చేస్తే టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. అతి తక్కువ సమయంలోనే పాపులర్ అయిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాత్రం అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఈ బ్యూటీని చూసి షాకవుతున్నారు ఫ్యాన్స్. తెలుగు సినీరంగంలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే పాపులర్ అయ్యింది. కానీ ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది. చాలాకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆ హీరోయిన్.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయ్యింది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. ఆమె మరెవరో కాదు.. శియా గౌతమ్. ఈ పేరు చెబితే అసలు గుర్తుపట్టలేరు.. కానీ మాస్ మహారాజా రవితేజ నటించిన నేనింతే సినిమా హీరోయిన్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2008లో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. కానీ కమర్షియల్ హిట్ కాలేకపోయింది. కానీ ఇప్పటికీ ఈ సినిమాకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇందులో రవితేజ యాక్టింగ్, పూరీ డైలాగ్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ సినిమాలో రవితేజ సరసన నటించిన శియా గౌతమ్. ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.



ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో మెప్పించింది. ఈ సినిమాతో శియాకు మంచి ఫాలోయింగ్ పెరిగింది. ఆమె అసలు పేరు అదితి గౌతమ్. కానీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన పేరును మార్చుకుంది. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. నేనింతే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఫస్ట్ మూవీతో ఒక్కసారిగా ఫేమస్ అయినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు.

# ప్రతీ యేటా తెలుగు సినిమా పుట్టిన రోజు

తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరఫు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరఫున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరఫు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్‌గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్‌గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు. కానీ బర్త్ ఆఫ్ సినిమా అనేది ముఖ్యం. రాబోయే తరాలు కూడా ఇది గుర్తుంచుకోవాలి. ఇక ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్‌ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్‌కి థ్యాంక్స్ చెబుతున్నాను అన్నారు.



ఛాంబర్ సెక్రెటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఇవాళ సినిమా పుట్టిన రోజు. ఫస్ట్ టాకీ ఫిల్మ్ భక్త ప్రహ్లాద. ఈచిత్రానికి హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి ముందు వేరే వేరే డేట్ అనుకునేవాళ్లం. రెంటాల జయదేవ్ గారు పరిశీలించి ఈ రోజు అని చెప్పడంతో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భక్త ప్రహ్లాద కంటే ముందే కాళిదాసు అనే సినిమా 1931లో వచ్చింది. కాళిదాసు చిత్రంలో నాలుగు రీళ్లు తెలుగులోనే పాటలు, డైలాగులు ఉండి.. తెలుగు దర్శకుడు హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు.. తెలుగువాడైన గంగాధర్ హీరోగా నటించారు.

# వరుస ప్రాజెక్టులతో తిరువీర్



జార్జ్ రెడ్డి, పలాస 1978 వంటి చిత్రాలలో తనదైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు తిరువీర్. ఆ తరువాత మసూద, పరేషన్ వంటి చిత్రాలలో ప్రధాన పాత్రలో ప్రేక్షకులను మరింతగా మెప్పించారు. ఇక తిరువీర్ కెరీర్‌లో మసూద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తిరువీర్ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తిరువీర్ ది గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో అనే చిత్రంలో ఫోటోగ్రాఫర్ పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. తిరువీర్ తన కొత్త చిత్రం గురించి మాట్లాడుతూ, వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పాత్రను పోషించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మొబైల్‌తో చాలాసార్లు ఫోటోలు తీశాను. కానీ ఇలా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌గా నటించడం చాలా కొత్తగా, ఛాలెంజింగ్‌గా అనిపిస్తోంది. స్టిల్స్ ఎలా పెట్టించాలి, కెమెరాను ఎలా పట్టుకోవాలి ఇలా చాలా విషయాల్ని నేర్చుకున్నాను. అందరినీ ఎంటర్టైన్ చేసేలా ఈ చిత్రం ఉంటుంద'ని అన్నారు. రీసెంట్‌గా ఈ మూవీ షూటింగ్ అరకులో జరిగింది. అక్కడి చలి తీవ్రతను తట్టుకుని మరి టీం అంతా ఎంతో కష్టపడి సినిమాను షూట్ చేశారు. ఈ సినిమాతో పాటుగా తిరువీర్ 'భగవంతుడు' అనే మరో ప్రాజెక్ట్‌ని కూడా చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌తో తిరువీర్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు.




# 'పోతుగడ్డ'లో వెంకట్ పాత్రకు మంచి రెస్పాన్స్

పృథ్వీ దండమూడి, విస్మయ శ్రీ, ప్రశాంత్ కార్తి, శత్రు, ఆడుకాలం నరేన్ ప్రముఖ పాత్రల్లో 24 సినిమా స్ట్రీట్ బ్యానర్ మీద అనుపమ చంద్ర కోడూరి, డా.జి. శరత్ చంద్రా రెడ్డి నిర్మించిన చిత్రం 'పోతుగడ్డ'. ఈ సినిమాకు రక్ష వీరమ్ దర్శకత్వం వహించారు. రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేసిన ఈ చిత్రం ఇటీవలే ఈటీవీ విన్‌లోకి వచ్చింది. ఈ చిత్రానికి ప్రస్తుతం మంచి స్పందన వస్తోంది. వెంకట్ అనే డిఫరెంట్ షేడ్స్ ఉన్న కారెక్టర్‌లో కనిపించిన ప్రశాంత్ కార్తి తన పాత్రకు వస్తోన్న స్పందన పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. కెమెరా మెన్ రాహుల్ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. అయితే ఈ చిత్రం కోసం గుబురు గడ్డం, పొడవాటి జుట్టు కావాలని అన్నారు. ఆ లుక్ కోసం ట్రై చేశాం. అయితే మధ్యలో కొన్ని కారణాల వల్ల నేను జుట్టు తీసేయాల్సి వచ్చింది. ఇక ఈ సినిమా ఆఫర్ పోయినట్టే అనుకున్న టైంలో డైరెక్టర్ రక్ష నుంచి కాల్ వచ్చింది. నా ఒరిజినల్ లుక్‌ని చూసి బాగుంది.. ఇదే ఫైనల్ చేద్దామని అన్నారు. అలా నా లుక్ ఇందులో చాలా నేచురల్‌గా కనిపిస్తుంది. పోతుగడ్డ సినిమాలో నా పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమా ఆరంభం, ముగింపులో తన పాత్రలోని షేడ్స్ కనిపిస్తాయి. ఆ వేరియేషన్ నాకు చాలా నచ్చింది. అందుకే ఈ చిత్రానికి వెంటనే ఓకే చెప్పాను. ఇక ఇందులో నా పాత్రకి మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇక ప్రత్యేకంగా నా పాత్రలోని వేరియేషన్, యాక్టింగ్ గురించి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



చంద్ర సిద్దార్థ, చంద్రశేఖర్ యేలేటి వంటి వారు ప్రశంసించడం ఆనందంగా ఉంది. పోతుగడ్డ షూటింగ్ మొత్తం కూడా నైట్ టైంలోనే జరిగింది. అది కూడా పూర్తి చలికాలంలోనే షూటింగ్ చేశాం. అంతటి చలిలోనూ మా టీంకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మా నిర్మాత అనుపమ, మాదర్శకులు రక్ష ఎంతో చక్కగా చూసుకున్నారు. టీంఅంతా ఓ ఫ్యామిలీ లా కలిసి ఎంజాయ్ చేస్తూ షూటింగ్‌చేశాం. ఆర్టిసుల్ని, టెక్నీషియన్లి మానిర్మాత ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నారు. టీంను ఆమె సపోర్ట్ చేయడం వల్లే సినిమా ఇంత బాగావచ్చింది. శ్రవణ్ భరద్వాజ్ పాటలు,మార్కస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందరి నీ ఆకట్టుకుంటోంది. పోతుగడ్డ సినిమాలో ఓ మంచి ప్రేమ కథ ఉంటుంది. యాక్షన్, ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాలు ఉంటాయి. రాజకీయం చుట్టూ కథ తిరిగినా కూడా ఓ అందమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఎక్కడా బోర్ కొట్టించుకుండా అందరినీ ఎంటర్టైన్ చేసేలా మాసినిమా ఉంటుంది. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో ఓ యాక్షన్ ప్యాక్డ్ మూవీని చేస్తున్నాను.

# 'తల' ట్రైలర్ రిలీజ్

రణం మూవీతో దర్శకుడుగా సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ మరోసారి అద్భుతమైన చిత్రంతో వస్తున్నాడు. తల అనే టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్ర ట్రైలర్‌కు తెలుగులో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఈ మధ్య కాలంలో ఇంత మంచి ట్రైలర్ రాలేదు అనే మాట ఇండస్ట్రీ నుంచి కూడా వినిపించింది. ఇక తాజాగా ఈ మూవీ తమిళ్ ట్రైలర్‌ను వెర్సటైల్ ప్యాన్ ఇండియా యాక్టర్ విజయ్ సేతుపతి చేతల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను చూసిన విజయ్ సేతుపతి సైతం చాలా చాలా ఇంప్రెస్ అయ్యారు. ఓ స్టార్ హీరో రేంజ్‌లో కనిపిస్తోంది మూవీ అని ప్రశంసించారు. ఇలాంటి మూవీతో డెబ్యూ ఇవ్వడం అనేది ఖచ్చితంగా రాగిన్ రాజ్‌కు చాలా పెద్ద కెరీర్‌ను ఇస్తుందని కితాబునిచ్చాడు. తమిళ్‌లో ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి వంటి వారి నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం తో బిజినెస్ పరంగానూ తలా ఊహించిన దానికంటే చాలా ఫ్యాన్సీగా వెళుతోంది. అందుకు కార ణం ఈ మూవీ కంటెంట్‌లో సూపర్ హిట్ గ్యారెంటీ అనే దమ్ము కనిపిస్తోందనే మాటలు బలంగా వినిపిస్తుండటమే. ఈ నెల 14న వాలెం టైన్స్ డే సందర్భంగా తలను విడుదల చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 'వయొలెంట్ వాలెంటైన్' అనే పేరుతో ప్రమోషన్స్ చేస్తూ విడు దల చేయబోతుండటం విశేషం.



దర్శకుడు: అమ్మ రాజశేఖర్, నిర్మాత: శ్రీనివాస గౌడ్ బ్యానర్: దీపా ఆర్ట్స్.

# సినిమా హిట్‌కు ఫార్ములా అదే: ఖుషి కపూర్

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఖుషి కపూర్ ఇప్పటికే సినీ రంగ ప్రవేశం చేసింది. ది ఆర్చీస్ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన ఖుషి కపూర్ ఆ సినిమాతో ఫ్లాప్‌ను అందుకుంది. ప్రస్తుతం ఖుషి నటించిన లవ్ యాపా సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఖుషి చాలా యాక్టివ్‌గా పాల్గొంటుంది. లవ్ యాపా ప్రమోషన్స్‌లో భాగంగా ఖుషి ఏ సినిమాకైనా పబ్లిసిటీ చాలా ముఖ్యమని, మనం దేన్నైనా ఆడియన్స్ వరకు తీసుకెళ్తేనే వారు ఆదరిస్తారని, అలా కాకుండా సినిమా తీశాం చూస్తారులే అనుకుంటే కుదరదని ఈ సందర్భంగా ఖుషి తెలిపింది. లవ్ యాపా సినిమా అందరి కంటే యూత్ ను ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని, కచ్చితంగా ఈ సినిమాను యూత్ మొత్తం ఆదరిస్తారని ఖుషి భావిస్తోంది. 16 ఏళ్ల లోపు వయసున్న ప్రతీ ఒక్కరికీ లవ్ యాపా నచ్చుతుందని ఖుషి ఈ సందర్భంగా తెలిపింది.



అయినా మనం చేసిన సినిమా ప్రతీ ఒక్కరికీ నచ్చేలా తీయలేమని, తన మొదటి సినిమా ది ఆర్చీస్ సినిమాకీ, ఇప్పటికీ తాను చాలా డెవలప్ అవడంతో పాటూ చాలా నేర్చుకున్నానని, స్టోరీ సెలెక్షన్ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఖుషి వెల్లడించింది. లవ్ యాపా సినిమా ఓటీటీలో కాకుండా థియేటర్లలో రిలీజవుతుండటం వల్ల కాస్త టెన్షన్ పడుతున్నట్టు ఖుషి తెలిపింది. ట్రైలర్ రిలీజ్ టైమ్‌లో బిగ్ స్క్రీన్ పై తనను తాను చూసుకున్నప్పుడు ఒణికి పోయానని, కానీ అలా చూసుకుని ఎంతో ఆనందపడ్డానని ఖుషి ఈ సందర్భంగా వెల్లడించింది. సినిమా సక్సెస్ అనేది కలెక్షన్స్ పై ఉంటుంది కాబట్టి ఆ కలెక్షన్స్ రావడానికి తన వంతు కృషి చేస్తానని ఖుషి ఈ సందర్భంగా చెప్పింది. ఆమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా నటించిన లవ్ యాపా సినిమాకు అద్వైత్ చందన్ దర్శకత్వం వహించగా ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించాడు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన మలయాళ సూపర్ హిట్ సినిమా లవ్ టుడే సినిమాకు రీమేక్‌గా లవ్ యాపా రూపొందింది. ఖుషి కపూర్ ఈ సినిమా విజయం పై ఎన్నో ఆశలు పెట్టుకుంది.

# ఏడు భాషల్లో విడుదలైన 'కోబలి'

ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్‌కు ఇంత మంచి రెస్పాన్స్ రావడం పట్ల నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు టిఎస్ఆర్ అనే బ్యానర్ ను స్థాపించి ఇంతకు ముందు 'తికమకతాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది. మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్‌లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు. 'కోబలి' సిరీస్‌లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్ లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్‌లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్ లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ రివెంజ్ డ్రామా లోని ఇంటెన్స్‌కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు. రేవంత్ లెవక డైరెక్ట్ చేసిన ఈ సిరీస్‌తో ఇన్నాళ్లూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కనిపించిన రవి ప్రకాష్ మెయిన్ లీడ్‌కు వచ్చి అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సీన్స్‌లో అతని నటన కట్టిపడేస్తుంది. ఫ్యాక్షన్ నేపథ్యంలో సినిమాల్లో రివెంజ్ అనేది కామన్ గానే ఉన్నా.. ఈ సిరీస్‌లోని రివెంజ్‌కు సంబంధించిన ప్లాట్ సరికొత్తగా ఉండటంతో ప్రేక్షకులు మరింత థ్రిల్ అవుతున్నారు.



నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు

# అన్ని జానర్లతో నెట్ ఫ్లిక్స్

నెట్ ఫ్లిక్స్ నుంచి ఈఏడాది అద్భుతమైన వెబ్ సిరీస్, అందరినీ అలరించే కంటెంట్ రాబోతోంది. ఈ ఏడాదిలో తమ నుంచి వచ్చే ప్రాజెక్టుల వివరాల్ని నెట్ ఫ్లిక్స్ ప్రకటించింది. కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్, రొమాన్స్, స్పోర్ట్స్ డ్రామా ఇలా అన్ని జానర్లను టచ్ చేస్తూ నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది ఊహించని స్థాయిలో వినోదాన్ని పంచేందుకు రెడీగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 700 మిలి యన్లకు పైగా వీక్షకులను సంపాదించుకున్న నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది సరికొత్త కంటెంట్‌ను పంచేందుకు రెడీ అయింది. మాధవన్, సిద్దార్థ్, నయనతార, మీరా జాస్మిన్ వంటి అద్భుతమైన తారాగణంతో ఎస్. శశికాంత్ 'టెస్ట్' అనే సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. ఏ వైనాట్ స్టూడియో బ్యానర్ మీద చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. జీవితమే ఓ ఆట అనే కాన్సెప్ట్‌తో ఈ 'టెస్ట్' రాబోతోంది. భిన్న మనస్తత్వాలు, భిన్న దారుల్ని ఎంచుకున్న ముగ్గురు వ్యక్తుల జీవితాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. లవ్, అంతులేని కలలు, లక్ష్యాలు, కోరికలు, క్రికెట్ వంటి ఎమోషన్స్ చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. నెట్ ఫ్లిక్స్‌తో కలిసి ఈ సిరీస్‌ను అందరికీ అందిస్తుండటం ఆనందంగా ఉందని నెట్ ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనిక షెర్గిల్ అన్నారు. దర్శకత్వం: ఎస్. శశికాంత్, కథ: ఎస్. శశికాంత్, నిర్మాణం: చక్రవర్తి రామచంద్ర అండ్ ఎస్. శశికాంత్, తారాగణం: ఆర్.మాధవన్, నయనతార, సిద్ధార్థ్, మీరా జాస్మిన్, రానా నాయుడు సీజన్2 కూడా రెడీ అయింది. రానా నాయుడు ఫస్ట్ సీజన్‌కు వచ్చిన ఆదరణ అందరికీ తెలిసిందే. ఇక ఈ రెండో సీజన్‌లో రానా నాయుడికి ఎదురైన కొత్త సమస్య ఏంటి? తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు రానా నాయుడు ఏం చేశారు? గతంలో చేసిన పనుల వల్ల ఏర్పడిన ఈ కొత్త సమస్యలు ఏంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో రెండో సీజన్ ఉంటుంది. లోగో మోటివ్ గ్లోబల్ మీడియా నిర్మాత సుందర్ అరోన్ మాట్లాడుతూ.. 'రానా నాయుడు రెండో సీజన్‌ను అందరి ముందుకు తీసుకు వస్తున్నందుకు నాకు ఆనందంగాఉంది. ఫస్ట్ సీజన్ కంప్లీట్ అయిన వెంటనే ఈ రెండో సీజన్ పనులు ప్రారంభించాం. ఈ రెండో సీజన్ స్టోరీ, స్క్రీన్ ప్లే, పెట్టిన బడ్జెట్ చూసి ఆడియెన్స్ ఫిదా అవుతారు. నెట్ ఫ్లిక్స్ సహ కారంతో ఈ రెండో సీజన్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ఈ రెండో సీజన్ చూసిన తరువాత ఆడియెన్స్ అంతా ఆశ్చర్యపోతారు. ఎదురు చూపులకు తగ్గ ప్రతిఫలం దక్కిందని చెబుతారు' అని అన్నారు. కథ: కరణ్ అన్షుమాన్, దర్శకత్వం: కరణ్ అన్షుమాన్, సుబర్న్ వర్మ, అభయ్ చోప్రా, రచన: కరణ్ అన్షుమాన్, ర్యాన్ సోరస్, కర్మణ్య అహుజ్జా, అనన్య మోడీ, కరణ్ గౌర్, వైభవ్ విశాల్, ప్రొడక్షన్: సుందర్ ఆరోన్, నిర్మాణసంస్థ: లోగో మోటివ్ గ్లోబల్ మీడియా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: విశాల్‌బజాజ్, నిశాంత్ పాండే, ఆరిఫ్ మీర్, తారాగణం: రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా.



7-2pg10.qxd:7-2pg10.qxd 1/1/02 7:25 AM Page 1





# సౌతాఫ్రికా టి20 లీగ్ టైటిల్ రేసులో సన్‌రైజర్స్

## సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ మరోసారి టైటిల్ రేసులో నిలిచింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో జొబర్గ్ సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది. సెంచూరియన్ వేదికగా సాగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూపర్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. ఓపెనర్లు బెడింగ్‌హాం (14 బంతుల్లో 27), టోనీ డి జోర్జి (9 బంతుల్లో 14) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించగా, జోర్డాన్ హెర్మాన్ (16 బంతుల్లో 12), అబెల్ (10 బంతుల్లో 10) నిరాశపరిచారు. ఈ క్రమంలో ఐడెన్ మార్క్రమ్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 40 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 62 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ 21 బంతుల్లో 26 పరుగులు చేయగా, ఆఖర్లో మార్కో జాన్సెన్ మెరుపు ఇన్నింగ్స్ (12 బంతుల్లో 23) ఆడాడు. ఫలితంగా సన్‌రైజర్స్ 6 వికెట్లు నష్టానికి 184 పరుగులు నమోదు చేయగలిగింది. జొబర్గ్ సూపర్ కింగ్స్ బౌలర్లలో ఇమ్రాన్ తాహిర్, విల్‌జోయెన్ చెరో 2 వికెట్లు దక్కించుకోగా, మహీశ్ తీక్షణ, మొయిన్ అలీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో జొబర్గ్ శుభారంభమే అందుకున్నా దానిని కొనసాగించలేకపోయింది. ఓపెనర్లలో డెవాన్ కాన్వే (20 బంతుల్లో 30) రాణించగా, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (18 బంతుల్లో 19) మాత్రం విఫలమయ్యాడు. మిగిలిన ఆటగాళ్లలో జేపీకింగ్ (9), విహాన్ ల్యూబే (13), మొయిన్ అలీ (0),




హార్డస్ విల్‌జోయెన్ (14) పూర్తిగా నిరాశపరచగా, వికెట్ కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ధనాధన్ దంచికొట్టాడు. కేవలం 17 బంతుల్లోనే 37 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా ఇవాన్ జోన్స్ (17 బంతుల్లో 22 నాటౌట్) రాణించాడు. కానీ అప్పటికేపరిస్థితి చేజారిపోయింది. 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్లు నష్టపోయిన జొబర్గ్ సూపర్ కింగ్స్ 152 పరుగులకేపరిమితమైంది. దీంతో 32 పరుగుల తేడాతో గెలుపొందిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జొబర్గ్‌ను ఎలిమినేట్ చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది.

# ఐపిఎల్ ఆరెంజ్ క్యాప్ హీరోస్

## బ్యాటింగ్ నైపుణ్యాలతో చెరగని ముద్ర

### ఈ యేడాది ఎవరిని వరించేనో?



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిష్టాత్మక టి20 టోర్నమెంట్ కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌కు ప్రదానం చేసే ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకోవడానికి ప్రతీ ఆటగాడు పోటీపడతాడు. త్వరలో జరగబోచూ ఐపీఎల్‌లో ఈ ఏడాది ఆరెంజ్ క్యాప్ ఎవరికి దక్కుతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. ఆరెంజ్ క్యాప్ విజేతలు తమ సుప్రీం బ్యాటింగ్ నైపుణ్యాలతో ఐపీఎల్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఐపీఎల్ ప్రారంభమైన 2008-2025 ఇప్పటి వరకూ ఆరెంజ్ క్యాప్ విజేతల జాబితాలో తొలిసారి ఆస్ట్రేలియా ప్లేయర్ షాస్ మార్స్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడి 616 పరుగులు చేశాడు. తదుపరి వరుసగా మాథ్యూస్ హెడెస్ (2009), సచిన్ టెండూల్కర్ (2010), క్రిస్ గేల్ (2011, 2012), మైఖేల్ హస్సీ (2013), రాబిన్ ఊతప్ప (2014), డేవిడ్ వర్నర్ (2015, 2017, 2019), విరాట్ కోహ్లీ (2016, 2024), వేస్ విలియంసన్ (2018), కేఎల్ రాహుల్ (2020), రుతురాజ్ గైక్వాడ్ (2021), జోస్ బట్లర్ (2022), శుభ్‌మన్ గిల్ (2023)లు ఆరెంజ్ క్యాప్‌లు గెలుచుకున్నారు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఈ స్టార్లు, క్రికెట్ చరిత్రలోనే రికార్డు సృష్టించారు. వీరిలో పలువుర

ు ఆటగాళ్లు రిటైర్మెంట్ అనంతరం కోచ్‌లు, కామెంటేటర్లు, టీం మెంటర్లు వంటి విభిన్న పాత్రల్లో కొనసాగుతున్నారు. తొలిసారి ఆరెంజ్ క్యాప్ గెలిచిన భరత్ ఆటగాళ్లలో 2010లో 618 పరుగులు చేసి ముంబై ఇండియన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన సచిన్ టెండూల్కర్, రిటైర్మెంట్ తర్వాత కూడా క్రికెట్‌కు దగ్గరగానే ఉన్నాడు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ మెంటర్‌గా సేవలు అందిస్తున్నాడు. విరాట్ కోహ్లీ 2016, 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడి 973, 741 పరుగులు చేశాడు, 2016లో విరాట్ కోహ్లీ సాధించిన 973 పరుగుల రికార్డ్ ఇప్పటికీ ఎవ్వరూ చేరుకోలేని ఘనతగా నిలిచింది. కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ, కోహ్లీ ఇప్పటికీ బెంగళూరు జట్టుకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున 670 పరుగులు చేసి 2020లో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. రాహుల్ ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భారత జట్టులో కూడా ప్రధాన బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కీలకంగా వ్యవహరించడమే కాకుండా, 635 పరుగులు చేసి తన సంచలనాత్మక ప్రదర్శనతో 2021లో చెన్నై జట్టును టైటిల్ గెలిపించాడు. ఇప్పటికీ సీఎస్‌కే తరఫున నంబర్ 1 ఓపెనర్‌గా కొనసాగుతున్నాడు. భవిష్యత్తులో భారత జట్టుకు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టులో 2023లో ఆడి 890 పరుగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన గిల్, తన అద్భుతమైన ఫామ్‌తో భారత జట్టులో కీలక బ్యాట్స్‌మన్‌గా ఎదిగాడు. అన్ని ఫార్మాట్‌లలో అతను భారత క్రికెట్ భవిష్యత్తుగా నిలుస్తున్నాడు.

ఆట





# గాయత్రికి పసిడి

## జాతీయ క్రీడల్లో టిజి టీమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదే ఖాతాలో మూడో స్వర్ణ పతకం చేరగా, మహిళల ఆర్చరీలో తెలంగాణ టీమ్‌కు కాంస్యం దక్కంది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల కనోయ్ స్లాలోమ్ కే-1 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాగిడి గాయత్రి పసిడి పతకం సాధించింది. అలాగే ఆర్చరీలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక రజతం, ఒక కాంస్యం లభించాయి. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తిరుమూరు గణేశ్ మణిరత్నం-మాదాల సూర్య హంసిని జోడీ రజత పతకం గెలిచింది. ఫైనల్లో గణేశ్-సూర్య హంసిని ద్వయం 148-154 పాయింట్ల తేడాతో రిషభ్ యాదవ్-దీప్షిక (హరియాణా) జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తిరుమూరు గణేశ్ మణిరత్నం కాంస్య పతకం సంపాదించాడు. మరోవైపు తెలంగాణ ఖాతాలో ఒక కాంస్య పతకం చేరింది. మహిళల ఆర్చరీ కాంపౌండ్ టీమ్ విభాగంలో చికిత, మానస నయన, శ్రేష్ఠరెడ్డి, మన్నూరా హాసీబాలతో కూడిన తెలంగాణ జట్టు కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఇందులో తెలంగాణ జట్టు 232 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. తదుపరి పోటీలు ముగిసే సమయానికి ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, 1 రజతం, 4 కాంస్యాలతో కలిపి 8 పతకాలతో 18వ స్థానంలోనూ, తెలంగాణ 1 స్వర్ణం, 3 కాంస్యాలతో కలిపి 4 పతకాలతో 25వ స్థానంలో ఉన్నాయ.

# గుజరాత్ జెయింట్స్ మహిళా జట్టుకు కొత్త కెప్టెన్

**న్యూఢిల్లీ:** మహిళల ఐపీఎల్-2025 సీజన్ ప్రారంభానికి ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంఛైజీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంత వరకూ పనిచేసిన కెప్టెన్‌ను మార్చి కొత్త కెప్టెన్‌ను గుజరాత్ యాజమాన్యం నియమించింది. ఇంత వరకూ పనిచేసిన బెత్ మూనీ (ఆస్ట్రేలియా) స్థానంలో ఆష్లే గార్డనర్‌ను (ఆస్ట్రేలియా) నూతన సారథిగా నియమిస్తున్నట్లు జెయింట్స్ యాజమాన్యం ప్రకటించింది. గత రెండు సీజన్లలో పేలవ ప్రదర్శనల నేపథ్యంలో కెప్టెన్‌ను మారుస్తున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. జెయింట్స్ గత రెండు సీజన్లలో (2023, 2024) చిట్ట చివరిస్థానంలో నిలిచింది. 2023 సీజన్లో 8 మ్యాచ్‌లు ఆడగా, అందులో 2 మ్యాచ్‌లను గెలిచిన జెయింట్స్, 2024 సీజన్లోనూ అదే ప్రదర్శనను పునరావృతం చేసింది.




గత రెండు సీజన్లలో జెయింట్స్ ప్రదర్శన బాగా లేనప్పటిక గార్డనర్ మాత్రం వ్యక్తిగతంగా రాణించింది. గార్డనర్ డబ్ల్యూ పీఎల్ మొత్తంలో 324 పరుగులు చేసి 17 వికెట్లు పడగొట్టింది. కాగా తనను కెప్టెన్‌గా నియమించడం పట్ల గార్డనర్ హర్షం వ్యక్తం చేసింది. జట్టును ముందుండి నడిపించడానికి ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. తమ జట్టులో భారతీయ ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొంది. జెయింట్స్ కెప్టెన్‌గా ఎంపిక కావడం తనకు దక్కిన గౌరవమని తెలిపింది. తదుపరి సీజన్లో జెయింట్స్‌కు నాయకత్వం వహించడానికిసిద్దం గా ఉన్నానని ప్రకటించింది.

# ‘ఇవి’ రంగానికి బడ్జెట్ బూస్ట్..


**ముంబై, ఫిబ్రవరి 6:** ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని తొలగించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించడంతో ఎలక్ట్రిక్ వాహనాలు మరింత సరసమైన ధరకు అందుబాటులోకి రానున్నాయి. లిథియం అయాన్ బ్యాటరీలు, సంబంధిత రంగాల స్థానిక తయారీని పెంచ అంతేకాకుం డా అవసరమైన బ్యాటరీ ఉత్పత్తి పరికరా లపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటిం చారు. కేంద్రం తాజా నిర్ణయంతో బ్యాటరీ తయారీ ఖర్చులు తగ్గి ఎలక్ట్రిక్ వాహనాలు మరింత తక్కువ ధరకే వినియోగదారులకు అందుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో బ్యాటరీలు, బ్యాటరీ సెల్లను ఉత్పత్తి చేయడంలో చురుకుగా పనిచేస్తున్న టాటామోటార్స్, ఓలా ఎలక్ట్రిక్, లాగ్9 మెటీరి యల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి వాటితో స్థానిక ఉత్పత్తిదారులకు కేంద్రం చర్యలు మరింత ప్రోత్సాహకంగా మారనున్నాయి. భారతదేశంలో



బ్యాటరీలకు ప్రధాన సరఫరాదారులుగా కొనసాగుతున్న చైనా, దక్షి ణ కొరియాతో సహా ఇతరమార్కెట్లపై ఆధార పడడాన్ని తగ్గించడానికి స్థానిక తయారీ ఊతం ఇవ్వడా నికి కేంద్రం ఈచర్యలు తీసుకుందని నిపుణులు చెబుతు న్నారు. భారతదేశానికి సంబంధించిన బ్యాటరీ రీసైక్లిం గ్, తయారీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయ డానికి బడ్జెట్ 2025 కీలకంగా మారుతుందని దానికే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కీలకమైన చర్యలను తీసుకుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో కోబాల్ట్ పౌడర్, లిథియంఅయాన్ బ్యాటరీవ్యర్థాలు, స్క్రాప్, సీసం, జింక్, ఇతర పన్నెండు కీలకమైన ఖనిజాల పై బీసీడీ నుంచి పూర్తి మినహాయింపును ప్రకటించారు. వివరిస్తున్నారు. బ్యాటరీరీసైక్లింగ్, ‘ఇవి’ సరఫరా విషయాల్లో పెట్టుబడిని పెంపొందించడంతో పాటు ‘ఇవి’ మొబైల్ బ్యాటరీల తయారీ పెరుగుతుందని తద్వారా స్థానికులకు ఉద్యో గాలు కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈవీ బ్యాటరీ రంగం ప్రధానంగా పన్ను మినహాయింపు నుంచి ప్రయోజనం పొందుతుంది. ముఖ్యంగా కేంద్రం చర్యల కారణంగా ఎలక్ట్రిక్ వాహానాలను మరింత సరసమైనవిగా మారతాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ, దేశీయ మార్కెట్లు నష్టాల్లో ముగియడం విశేషం. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు వెలువడనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద క్రితం ముగింపు 78,271.28 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ, రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి సెన్సెక్స్ 213.12 పాయింట్లు నష్టపోయి 78,058.16 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.60గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి, స్టేట్



బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడయింది. భారతదేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజాగా ఉద్యోగులకు మార్చి నెలాఖరులోగా అన్యువల్ కాంపెన్సేషన్ రివిజన్ లెటర్స్ విడుదల చేస్తామని తెలిపింది. అయితే డెలివరీ యూనిట్ల నుంచి వచ్చిన సిఫార్సుల ఆధారంగా పెంపుపై పని చేస్తున్నట్లు చెప్పారు. జాబ్ లెవెల్ 5 అండ్ అంతకంటే తక్కువ ఉన్నవారికి జనవరి 1 నుంచి పెంపుదల అమల్లోకి వస్తుంది. అలాగే జాబ్ లెవెల్ 6 ఇంకా అంతకంటే పై ఉన్నవారికి ఏప్రిల్ 1 నుంచి వేతన పెంపు లభిస్తుంది అని బెంగళూరులోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ షాజీ మాథ్యూ ఉద్యోగులకు టౌన్‌హాల్‌లో తెలిపిన విషయం విదితమే.

# వాణిజ్యం

## బ్లాక్‌రాక్‌లో కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రపంచంలోనే ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ ఇంక్. భారత్‌లో దాదాపు 1,200 మంది కొత్త ఉద్యోగులను నియమించుకోనుంది. దీని ద్వారా దేశంలో తన ఉద్యోగుల సంఖ్యను విస్తరించే ప్రణాళికలను ప్రకటించారు. కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) సామర్థ్యాలను పెంచడం, ముంబై, గుర్గావలో బహట్స్‌గా పిలువబడే దాని సపోర్ట్ హబ్లను పెంచేందుకు ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ తోడ్పడుతుందని కంపెనీ ప్రకటించింది. మెరుగైన అసెట్ మేనేజ్మెంట్ సేవల కోసం ఏఐను ఉపయోగించుకోవాలంటే బ్లాక్ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ ఉద్యోగాలు కల్పించనున్నారు. ఇంజినీర్లు, డేటా నిపుణులతో సహా కృత్రిమ మేధ సాంకేతికతల అభివృద్ధి, వాటిని అమలు చేసే విభాగాల్లో రిక్రూట్‌మెంట్ ఉంటుందని కంపెనీ అధికారులు తెలిపారు. ముంద్రి, గుర్గావ్ బ్లాక్‌లోని రాక్ బహట్లు




ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్, రిస్క్ మేనేజ్‌మెంట్ మెంట్, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్, బిజినెస్ ఆపరేషన్స్, డేటా అనలిటిక్స్ వంటి విలువ ఆధారిత సేవలకు సంబంధించి కొత్త ఆవిష్కరణలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఉద్యోగులతో మొత్తం భారత్‌లో వీరి సంఖ్య 3,500 కు చేరుతుంది. బ్లాక్ సంస్థ ప్రికిన్ అనే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీని కూడా కొనుగోలు చేయనుంది. దానితో బెంగళూరులో 1,500 మంది ఉద్యోగులతో గ్లోబల్ సామర్థ్యాల కేంద్రాన్ని బ్లాక్‌రాక్ సొంతం చేసుకో నుంది. ఈ కొనుగోలు సంస్థ ఇంటెలిజెన్స్, అనలిటిక్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థకు కీలకమైన కార్యకలాపాలు స్థావరంగా ఈ బెంగళూరు కార్యాలయంలో ఉన్నట్లు కంపెనీ ప్రదర్శిస్తోంది. పెరుగుతున్న శ్రామిక శక్తికి అనుగుణంగా ముంబైలోని శివారులోని గోరేగావ్‌లో అదనపు కార్యాలయ ఒదిరాయ్ రియాల్టీ లిమిటెడ్ నుంచి బ్లాక్‌టెక్ లీజుకు తీసుకువెళ్లింది. దీనికి సంబంధించి ఇరు సంస్థల మధ్య దాదాపు రూ.400 కోట్లు విలువైన డీల్ కుదిరింది.

# ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త: ఎల్ఐసి

**ముంబై, ఫిబ్రవరి 6:** ఫేక్ యాప్స్ అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్‌లు సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. ఎల్ఈసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్‌లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్‌లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఈసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఈసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి అని సూచి ంచింది. ఇతర మార్గాల ద్వారా చెల్లింపులకు ఎస్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎస్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించ దంలో ఇబ్బందులు ఎదురైతే. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సి న (ఆండ్రాయిడ్/ఐఓఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




# రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 6:** ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దాదాపు దశాబ్దానికి పైగా పతనం వల్ల మార్కెట్లో కనుమరుగయ్యాయి. విడిపోయినప్పుడు అన్నతో సమానంగా ఆస్తులు పొందిన అనిల్ తర్వాతి కాలంలో భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన సంగతి తెలిసిందే. అయితే దాదాపు ఏడాది కాలం నుంచి అనిల్ అంబానీ తన రెండవ ప్రయాణంలో అనేక విజయాలను నమోదు చేస్తున్నారు. కంపెనీలను అప్పులనుంచి విముక్తి చేస్తున్నారు. అయితే కుమారుల సహకారంతో వ్యాపారంలో తిరిగి పుంజుకుంటున్న అనిల్ అంబానీ నిరంతరం కొత్త విజయాలను సాధిస్తూ తన కంపెనీలను పునః నిర్మిస్తున్నారు. వివరాల్లోకి వెళితే అనిల్ అంబానీకి చెంది రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లలో భారీ పెరుగుదలను నమోదు చేశాయి. గురువారం ఇంట్రాడేలో స్టాక్ ధర 7శాతం మేర లాభపడి రూ.43.69కి చేరింది. దీనికి కారణం డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ పవర్ రూ.41.95 కోట్ల లాభాన్ని నమోదు చేయటమే. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ భారీ నష్టాన్ని చూసిన సంగతి తెలిసిందే. రిలయన్స్ పవర్ క్రమంగా తన అప్పుల భారాన్ని తగ్గించుకుంటూ, కొత్త ప్రాజెక్టులపై దృష్టిని కేంద్రీకరించటం కొనసాగించటంతో 5




ఏళ్ల కాలంలో స్టాక్ ధర 3700 శాతానికి పైగా పెరుగుదలను చూసింది. గత ఏడాది కంపెనీ పనితీరును పరిశీలిస్తే.. అంబానీ పవర్‌కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో రూ.1,136.75 కోట్ల నష్టాన్ని చూసింది. డిసెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ వ్యాపార ఆదాయం రూ.2159.44 కోట్లుగా ఉండగా.. ఖర్చులు రూ.2109.56 కోట్లుగా నమోదు చేసింది. ప్రస్తుతం కంపెనీ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ప్రాజెక్టులను దక్కించుకునేందుకు అడుగులు వేస్తోంది. ఇతర దేశాల్లో సైతం ప్రాజెక్టులను చేపడుతోంది. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్న ప్రధాన అంశం కంపెనీ పూర్తిగా రుణాలను చెల్లించి జీరో బ్యాంక్ లోన్స్ స్థాయికి చేరుకోవటమే. దీనికి తోడు ప్రస్తుతం కంపెనీ పనితీరు మెరుగుపడి త్రైమాసికంలో చాలా కాలం తర్వాత లాభదాయకమైన రిపోర్ట్ కార్డ్ రావటం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది. మార్చి 27, 2020లో పవర్ కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.1.13 రేటు వద్ద ఉన్నాయి. అయితే కంపెనీపై నమ్మకంతో ముందుకు సాగిన పెట్టుబడిదారులు ప్రస్తుతం స్టాక్ దూకుడు పెరుగుదల నుంచి మంచి లాభాలను ఆర్జిస్తున్నారు.

# ఎస్‌బిఐ నికర లాభం 84% వృద్ధి

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడవ త్రైమాసిక ఫలితాలను అదరగొట్టింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో స్టాండెలోన్ ప్రాతిపదికన రూ.16,891 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.9.163 కోట్ల నికర లాభంతో పోలిస్తే నికర లాభం 84శాతం పెరిగింది. మార్కెట్ అంచనాలు మించి నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే మాత్రం నికర లాభంలో 8శాతం క్షీణత నమోదైంది. రెండవ త్రైమాసికంలో నికర లాభం రూ.18,331 కోట్లుగా ఉంది. ఇక సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి 10శాతం వృద్ధితో రూ.1.17 లక్షల కోట్లకు పెరిగిం ది.




గత త్రైమాసికంలో 2.13 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తు లు 2.07 శాతానికి తగ్గాయి. అలాగే 0.53 శాతంగా ఉన్న నికర ఎన్‌పిఎలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఫలితాల నేపథ్యంలో బ్యాంకు షేర్లు 0.39శాతం నష్టంతో 763.05 వద్ద కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.